భారత శక్తి®
తెలుగు దినపత్రిక

సంపుటి: 20 సంచిక:47 హైదరాబాద్, శుక్రవారం, 1 ఆగస్టు 2025 పేజీలు: 12 వెల: 1.00

## అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. న్యాయవాదుల కోటా నుంచి నియమితులైన గౌస్ మీరా మొహినుద్దీన్, సుద్దాల చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గాడి ప్రవీణ్‌కుమార్‌లతో హైకోర్టు మొదటి కోర్టు హాలులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి న్యాయమూర్తులు, అదనపు న్యాయమూర్తుల బంధువులు, సన్నిహితులు, అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి, అదనపు సొలిసిటర్ జనరల్ బి.నరసింహశర్మ, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ.నరసింహారెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు, అదనపు అడ్వొకేట్ జనరళ్లు మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్, తేరా రజనీకాంత్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ తదితరులు పాల్గొన్నారు

## నేటి భారతం...

మాటకు మాట సమాధానం చెప్పడం ఎవరైనా చేస్తారు..
కానీ చాలా మంది మౌనంగా ఉంటారు..
ఎందుకో తెలుసా..? బంధాల విలువ ఏమిటో
వారికి తెలుసు కనుక..
నిజానికి ఎదుటివారికి బంధాల విలువ తెలియనప్పుడు
ఇక మాటల విలువలు ఏమి తెలుస్తాయి..?
అందుకే మౌనంగా ఉండటం అలవాటు చేసుకుంటారు..
కానీ కొందరు ఎదుటివారి మౌనాన్ని చేతకాని తనంగా
అనుకుంటూ ఉంటారు.. వారికి తెలియనిది ఏమిటంటే
ఒక్కసారి మౌనం బద్దలైందంటే.. లక్ష అణుబాంబులు
పేలినంత కంటే ఎక్కువగా ప్రభావాన్ని చూపుతుందని..
సో ఎప్పటికీ మౌనాన్ని తక్కువగా అంచనా వేయకండి..

– ఇంద్రపల్లి గోవర్ధన్..

# యువతను నిర్వీర్యం చేస్తున్న నిరుద్యోగ సమస్య..

### ( ఈ సమస్యకు పరిష్కారం లేకపోవడం దురదృష్టం.. )

- ఎలాంటి పని దొరకని వారు కోట్ల సంఖ్యలో ఉంటారు..
- నిరాశా, నిస్పృహలతో జీవచ్ఛవాల్లా బ్రతుకునీడుస్తూ..
- కన్నవారికి భారమై.. జీవితం అగమ్యగోచరమై..
- చదివిన చదువుకు విలువలేక.. నిలువ నీడ లేక..
- ప్రభుత్వాల వంచనకు గురై.. సమాజ పోకడలకు బలై..
- ఏమి చెయ్యాలో తెలియక.. ఎవరికీ ముఖం చూపించలేక..
- తాను సమీధై చావుకు దగ్గరై జీవితాలను చెల్లిస్తున్న యువత..
- నిరుద్యోగ సమస్యపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న కన్నీటి కథనం.








యువతలో నిరుద్యోగం ఒక తీవ్రమైన సమస్య. చేయడానికి పని లేక, తమకు తాముగా పని దొరకని లక్షలాదిమంది జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్నారు.. ప్రభుత్వాలెన్ని మారుతున్నా నిరుద్యోగి లైఫ్ మారడం లేదు.. చదువుకోవడానికి ఎంతో కష్టపడి.. తీరా డిగ్రీలు చేతికి వచ్చాక ఏమి చేసుకోవాలో తెలియక సందిగ్ధావస్థలో కొట్టుమిట్టాడు తున్నారు.. కనీసం ఏదైనా చేయడానికి పని దొరుకుతుంది అనుకుంటే అదికూడా లేదు.. ఎక్కడ చూసినా శ్రమ దోపిడీ.. పనికి తగిన ఫలితం ఉండటం లేదు.. ఎటూ పాలుపోని జీవిత చట్రంలో ఇరుక్కుని భయంకరమైన జీవనాన్ని సాగిస్తున్న యువతకు చేయూతనిచ్చే నాథుడు కనుచూపు మేరలో కనిపించడం లేదు.. 12లో

## మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలి

హైదరాబాద్ , ఢిల్లీ:31 జులై పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడు నెలల్లోపు విచారణ పూర్తి చేయాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను



సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందుకు గతంలో కేశమ్ మేఘచంద్రసింగ్ కేసులో సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునే ఉదాహరణగా చూపింది. అనర్హత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఆయా పిటిషన్లపై విచారణను సాగదీయడానికి చేసే ప్రయత్నాలకు స్పీకర్ అనుమతించరాదని స్పష్టం చేసింది. అలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు సంబంధిత ఎమ్మెల్యేలపై స్పీకర్ ప్రతికూల అభిప్రాయానికి రావొచ్చని పేర్కొంది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు పైవిధంగా ఉత్తర్వులిచ్చింది. వీరి అనర్హత పిటిషన్‌పై విచారణ షెడ్యూల్‌ను నాలుగు వారాల్లోపు ఖరారు చేయాలని స్పీకర్‌కు సూచిస్తూ 2024 సెప్టెంబరు 9న హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును పక్కనపెడుతూ.. అదే ఏడాది నవంబరు 22న హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టేస్తున్నట్లు సుప్రీంకోర్టు ఈ సందర్భంగా ప్రకటించింది. రాజేంద్రసింగ్ రాణా కేసు తరహాలోనే ఈ కోర్టే పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. ఇప్పటివరకు వివిధ రాజ్యాంగ ధర్మాసనాలు ఇచ్చిన తీర్పుల



## బీసీ రిజర్వేషన్లకు కేంద్రమే అడ్డు

పరిగి, పరిగి గ్రామీణ, పూడూరు, మొయినాబాద్, 31 జులై : అభివృద్ధిలో దేశానికి తెలంగాణ రోల్‌మోడల్ కావాలన్నది రాహుల్‌గాంధీ ఆకాంక్ష అని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్‌లో పార్టీ జెండాను ఎగురవేసి జనహిత పాదయాత్రను ప్రారంభించారు. పరిగి చేరుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ.. పాదయాత్రలు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని చెప్పారు. పవిత్ర ప్రదేశాలకు నడుచుకుంటూ ఎలా వెళ్తామో ప్రజల వద్దకూ అలాగే వెళ్తున్నామని తెలిపారు. కష్టకాలంలో ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో అధికారంలోకి వచ్చామని.. రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పోరాడుతున్నారని.. కేంద్ర ప్రభుత్వం ఇందుకు 12లో

## ఫిరాయింపు ఎమ్మెల్సీలపైనా సుప్రీంకోర్టుకు: కేసీఆర్




హైదరాబాద్: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్సీలపై కూడా సుప్రీంకోర్టులో కేసు వేయాలని భారత రాష్ట్ర సమితి నిర్ణయించినట్లు తెలిసింది. ఎర్రవల్లి నివాసంలో భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌తో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి తదితరులు గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, అనంతర పర్యవసానాలపై కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. తీర్పు ప్రతి వెలువడిన అనంతరం... న్యాయవాదులతో క్షుణ్నంగా అధ్యయనం చేయించాలని కేసీఆర్ సూచించినట్లు తెలిసింది. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలివ్వడంతో.. స్పీకర్ నిర్ణయం తీసుకోక తప్పదని, ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి గట్టిగా పోరాడిందని కేసీఆర్ పేర్కొన్నట్లు సమాచారం.

### ఒక్క నెలలోనే రూ.31 వేల కోట్లు..

## అమెరికా సంస్థలు పెట్టుబడులు

రాయదుర్గం,31 జులై అమెరికా, తెలంగాణ మధ్య బలమైన సంబంధాలున్నాయని.. ఈ ఏడాది జనవరిలో రాష్ట్రంలో అమెరికా సంస్థలు రూ.31.50 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ పెట్టుబడుల ద్వారా 30 వేల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని అమెరికా కాన్సులేట్ ప్రాంగణంలో టీజీఐఐసీ రూ.1.5 కోట్లతో నిర్మించిన 'తెలంగాణ స్టేట్ కాన్సులర్ వెయిటింగ్ ఏరియా'ను గురువారం కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "మా ప్రభుత్వం తెలంగాణ–అమెరికాల మధ్య సంబంధాల బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఔషధ, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఈవీ వంటి కీలక రంగాల్లో అమెరికా మన రాష్ట్రానికి ముఖ్య వ్యాపార భాగస్వామిగా ఉంటోంది. రాష్ట్ర ఐటీ ఎగుమతుల్లో 38 శాతం ఉత్తర అమెరికాకే వెళ్తున్నాయి. గూగుల్, అమెజాన్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ అగ్రగామి సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా నిలుస్తోంది. నగరంలోని యూఎస్ జెన్నిఫర్ లార్సన్‌కు ఘనంగా వీడ్కోలు..





## ట్రంప్ సుంకాలు.. ప్రతీకార చర్యలు ఉండవు.

### స్పష్టం చేసిన భారత్ అధికార వర్గాలు

భారత్ మిత్ర దేశమంటూనే.. 25శాతం సుంకంతో పాటు పెనాల్టీలు కూడా విధించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ టారిఫ్‌ల మోతకు భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందనే ఊహాగానాలను అధికార వర్గాలు కొట్టిపడేశాయి. ఇరుదేశాల ప్రయోజనాలకు అనుగుణంగా జరిగే చర్చల్లో నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది.

ట్రంప్ సుంకాలపై భారత్ ఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకోదని అధికార వర్గాలు స్పష్టంచేశాయి. మౌనమే సరైన సమాధానమని.. ఏదైనా చర్చల ద్వారానే పరిష్కరిస్తామని తెలిపాయి. ట్రంప్ టారిఫ్‌లు భారత ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అయితే, అధికార వర్గాలు దీన్ని కొట్టిపారేశాయి. తొలిగా అణు పరీక్షలు చేసినప్పుడు కూడా మనపై ఇలాంటి ఆంక్షలే విధించారని.. ఆ సమయంలో మనది చాలా చిన్న ఆర్థికవ్యవస్థ అని అన్నారు. ప్రస్తుతం భారత ఆర్థికవ్యవస్థ చాలా అభివృద్ధి చెందిందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చర్చలు కొనసాగుతున్నాయని.. ఇరుదేశాల ప్రయోజనాలకు ఉపయోగపడే పరిష్కారానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని, భారత్ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తుందని అటు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ కూడా పార్లమెంటులో పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలు, చిన్న పరిశ్రమలు, రైతులు, వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా ఇరుదేశాలపై ఆయన విరుచుకుపడ్డారు. రష్యాతో భారత్ ఏం చేస్తుందన్న విషయాన్ని అసలు పట్టించుకోబోమన్నారు. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చుకోనీయండని, కలిసి మ–ునగనీయండని వ్యాఖ్యానించారు. ఇక, ఈ వ్యాఖ్యలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా సమర్థించారు. భారత ఆర్థికవ్యవస్థ పతనమైందని, అది ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు తప్ప ప్రతిఒక్కరికీ తెలుసని ఎద్దేవా చేశారు.

భారతశక్తి

# ట్రంప్ అన్నంతా పనిచేసేశాడు

ఫ్రెండూ ఫ్రెండూ అంటూనే భారత్‌పై 25 శాతం సుంకం బాంబ్‌ను భారత్‌పై వేసిన డోనాల్డ్ ట్రంప్ గట్టి షాక్ ఇచ్చారు. ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఆగస్టు 1 నుంచి భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై అమెరికా 25 శాతం టారిఫ్‌ను విధిస్తుందని తెలిపారు. డోనల్ట్ ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, చర్చల కోసం ఈ టారిఫ్‌లను ప్రస్తుతం నిలిపివేశారు. ట్రేడ్ డీల్‌పై చర్చల కోసం ఆగస్టు 1ని తుది గడువుగా నిర్ణయించారు."భారత్‌లో ఏ దేశంలో లేని విధంగా అత్యంత కఠినమైన, అన్యాయమైన వాణిజ్య ఆంక్షలు ఉన్నాయి. అంతేకాక, భారత్ పెద్ద మొత్తంలో సైనిక ఆయుధాలను రష్యా నుంచి కొంటోంది. యుక్రెయిన్‌లో రష్యా చేస్తోన్న దాడులను ఆపాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటుంటే, చైనాతో పాటు భారత్ కూడా రష్యాకు అతిపెద్ద చమురు కొనుగోలుదారుగా ఉంది" అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ రాశారు."ఇవన్నీ అంత మంచివి కావు. వీటన్నింటికీ భారత్‌పై ఆగస్టు 1 నుంచి జరిమానాతో సహా 25 శాతం సుంకాలను విధిస్తున్నాం. ఈ అంశంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.ట్రేడ్ డీల్‌పై భారత్, అమెరికా మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. కానీ, ఇంకా ఎటువంటి ఒప్పందం కుదరలేదు. ఇక ఇప్పుడు పాక్ తో చేతులు కలిపి భారత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 25% సుంకాలు భారత్ పై విధించిన అమెరికా మరోవైపు దాయాది దేశం పాకిస్తాన్‌తో దోస్తీ చేసి చమురు నిల్వలను అభివృద్ధి చేసే దిశగా డీల్ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. పైగా ఎవో ?ఎవరికి తెలుసు ఏదో ఒక రోజు పాకిస్తాన్ కూడా భారత్‌కు ఇంధనం విక్రయించవచ్చు అని అన్నారు. ఇండియా తమ మిత్ర దేశం అంటూ బిల్డప్ ఇచ్చే ట్రంప్ దాయాదితో చేతులు కలపడం పై రాజకీయం, వాణిజ్య వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే ఆ కొద్దిసేపటి తర్వాత మోదీ నా ఫ్రెండ్ ట్రేడ్ డీల్ పై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఇండియా యుఎస్ ప్రకటించిన 25% ట్యారిఫ్ పెనాల్టీ పై ఇంకా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇండియా అధికంగా ట్యారిఫ్స్ విధించడం, బ్రిక్స్ మెంబర్‌గా ఉండటాన్ని సమస్యగా భావిస్తున్నాం. బ్రిక్స్ డాలర్‌కు ముప్పుగా మారింది. ఇది సహించం ట్యారిఫ్ పెనాల్టీ డీల్ పై ఈ వారంతంలో క్లారిటీ వస్తుందని వ్యాఖ్యలు చేశారు .ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఇరుదేశాల పరస్పర ప్రయోజనాల కోసం కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఎలా ఉండబోతుందో అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొంది. దేశ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామంది. 25% భారత్ పై సుంకం విధించిన డోనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. దక్షిణ కొరియా నుంచి అమెరికాకు వచ్చే వస్తువులపై 15% సుంకం విధిస్తామన్నారు. ట్యారిఫ్‌పై వైట్ హౌస్ బిజీగా ఉందన్నారు. అయితే పాకిస్తాన్ తో భారీ చమురు నిల్వలు అభివృద్ధిపై రెండు దేశాలు కలిపి పని చేస్తాయని అమెరికా కొత్త ఒప్పందం పై సంతకం చేసిందన్నారు. ఇక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఒక చమురు కంపెనీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీనివల్ల మన దేశానికి, ఎకానమీకి తీవ్ర నష్టం. యుఎస్ బెదిరింపులకు పీఎం భయపడకూడదు. పాక్ చైనాతో పాటు యూఎస్ సైతం మనకు పెద్ద సమస్యగా మారిందన్నారు. మరో వైపుఇతర దేశాల నుంచి కొనుగోలు చేసే ఉత్పత్తులపై విధించే పన్నునే టారిఫ్ అంటారు. విదేశీ కంపెనీల పోటీ నుంచి నిర్దేశిత రంగాలను రక్షించేందుకు వివిధ దేశాలు సాధారణంగా ఈ టారిఫ్‌ను వేస్తుంటాయి. 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ అంటే.. ఒక వస్తువు ధర 10 డాలర్లు ఉంటే, దానిపై 1 డాలర్ పన్ను పడుతుంది. అంటే దిగుమతి చేసుకున్నందుకు మొత్తంగా అయ్యే ఖర్చు 11 డాలర్లు. అమెరికాకు విదేశీ వస్తువులను తీసుకొచ్చే కంపెనీలు ప్రభుత్వానికి ఈ పన్నులు చెల్లించాలి. కంపెనీలు ఈ మొత్తంలో కొంత భాగాన్ని లేదా అదనపు ఖర్చు మొత్తాన్ని వినియోగదారులకు బదలాయిస్తుంటాయి. అమెరికా వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలు భారీగా పన్నులు విధిస్తే, అమెరికా దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై కూడా భారీగా పన్నుల వడ్డింపు ఉంటుందని అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు. ట్రంప్ దీన్ని 'రెసిప్రోకల్ టారిఫ్' అంటున్నారు. భారత్‌పై ట్రంప్ 25 శాతం సుంకాలను విధించారు. పెనాల్టీ కూడా వేశారు. ట్రంప్ కోసం నరేంద్ర మోదీ ప్రచారం చేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' (ఈసారి ట్రంప్ ప్రభుత్వం) అంటూ నినాదాలు కూడా చేశారు. ఆయన్ను ఒక సోదరుడిలా ఆలింగనం చేసుకున్నారు. అందుకు బదులుగా, ఇలాంటి కఠినమైన సుంకాలను ట్రంప్ భారత్‌పై వేశారు. ఇది ప్రభుత్వ విదేశాంగ విధానపు వైఫల్యం. ఒక వ్యక్తి స్నేహం వల్ల దేశమంతా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది" అని విమర్శించారు. 'పరస్పర చర్చల తర్వాత ప్రెసిడెంట్ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని నేను అనుకోను. అమెరికా పరిపాలనా యంత్రాంగంతో మన వాణిజ్య మంత్రి నిత్యం చర్చలు జరుపుతున్నారు. ఈ అంశంపై చర్చల విషయంలో ఏదైనా అభ్యర్థన, డిమాండ్ ఉంటే పరిగణనలోకి తీసుకోవాలి. అప్పుడే భారత్ ఎలాంటి నష్టాన్ని ఎదుర్కోదు" అని బీజేపీ ఎంపీ అశోక్ చవాన్ అన్నారు. టారిఫ్‌లపై ప్రకటనకు ముందు అమెరికా ప్రతినిధుల బృందం ఆగస్టు 25న న్యూఢిల్లీలో వాణిజ్య ఒప్పందంపై ఆరో విడత చర్చలకు రానున్నట్టు అధికారికంగా ప్రకటించడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యను ఒత్తిడికి ఒక వ్యూహాత్మక ఎత్తుగడగా విశ్లేషకులు పరిగణిస్తున్నారు. ఇక, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా నుంచి భారత్ చమురు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోంది.

# లిక్కర్ కేసు... నెక్స్ట్ అరెస్టులేనా

విజయవాడ, జూలై 31,

లిక్కర్ కేసు దర్యాప్తు స్పీడప్ అయింది. మూడు నెలలుగా వరుస పెట్టి అరెస్టులు నడుస్తున్నాయ్. లాస్ట్‌కు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని కూడా సిట్ అరెస్ట్ చేసి జైలుకు పంపింది. ఆ తర్వాత మూమెంటమ్ ఇంకా స్పీడప్ అయినట్లు కనిపిస్తోంది. సాధ్యమైనంత త్వరగా ఈ కేసును పూర్తిగా కోర్టు మెట్లెక్కించే ప్రయత్నం జరుగుతోంది. అంతిమ లబ్ధిదారుడని చెప్తున్న వ్యక్తి టార్గెట్‌గా..పకడ్బందీగా ఆధారాలు, నగదు సీజ్‌తో లిక్కర్ కేసును సిట్ మరింత స్ట్రాంగ్ చేస్తుదంటున్నారు. ఇప్పటివరకు స్కామ్ లేదు..లావాదేవీలు లేవు..అంతా ట్రాన్సపరెంట్‌గా జరిగిందని..తమను ఇబ్బంది పెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ వస్తున్నారు వైసీపీ అగ్రనేతలు. లిక్కర్ కేసు నిందితుల అకౌంట్లు, వారి కంపెనీలకు సంబంధించి సిట్ ఇప్పటికే 62.85 కోట్లు విలువ చేసే నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో 11 కోట్ల రూపాయలు పట్టుకుంది. సేమ్‌టైమ్‌లో ఏ4గా ఉన్న వరుణ్‌ను అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసులో ఏ1గా ఉన్న రాజ్‌కసిరెడ్డి ఇచ్చిన ఇన్ఫోతోనే..వరుణ్ అరెస్ట్‌తో నగదు సీజ్ జరిగిందని అంటున్నారు. హైదరాబాద్ శివార్లలోని ఓ గెస్ట్ హౌస్ లో అట్టపెట్టెల్లో దాచిన నోట్ల కట్టలను ఏపీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర శివార్లలోని కాచారం గ్రామంలో సులోచన ఫార్మ్ హౌస్ లో భారీగా నగదు దాచినట్లు అందిన పక్కా సమాచారంతో దాడులు చేసి నగదు సీజ్ చేశారు. ఈ డబ్బు లిక్కర్ స్కాంలో వచ్చిన కమీషన్ డబ్బుగా పోలీసులు చెబుతున్నారు. ఏ40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో సిట్ పోలీసులు సులోచన ఫార్మ్ హౌస్‌లో తనిఖీ చేయగా 12 అట్ట పెట్టెల్లో రూ.11 కోట్లు నగదు బయటపడింది. భారీగా నగదు లభించడంతో లిక్కర్ స్కామ్‌లో సిట్‌కు పెద్ద ఆధారం దొరికినట్లు అయింది. అంతేకాకుండా సిట్ మొదటి నుంచి చెబుతున్నట్లు హైదరాబాద్ కేంద్రంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారిందని ఈ ఘటన రుజువు చేసిందని అంటున్నారు. లిక్కర్ స్కాం కేసులో ఏ1గా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఏ40 వరుణ్ ప్రధాన అనుచరుడుగా చెబుతున్నారు. వరుణ్‌తో పాటు ఇదే కేసులో మరో ఏ12 చాణక్య లిక్కర్ స్కాంలో కమిషన్ డబ్బు వసూలు చేసేవారని సిట్ పోలీసులు చెబుతున్నారు. ఈ ఇద్దరిని గతంలోనే అరెస్టు చేయగా, కమిషన్ కోసం వసూలు చేసిన డబ్బుపై ప్రశ్నించడంతో ఈ డంప్ బయటపడినట్లు తెలుస్తోంది. అయితే దొరికిన డబ్బు తమదని నిందితులు ఒప్పుకోకపోవచ్చు. తాము ఎలాంటి సమాచారం ఇవ్వకున్నా భయపెట్టి సంతకాలు చేయించారని కూడా రివర్స్ అలిగేషన్స్ చేయొచ్చు. ఈ నగదు సీజ్‌తోనే అంతా జరిగిపోతుందని అనుకోవడానికి అవకాశం ఏం లేదు. కానీ సిట్‌కు ఇదొక అస్త్రంగా మారొచ్చంటున్నారు. లిక్కర్ కేసులో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందన్న ఊహాగానాలకు ఈ డెవలప్‌మెంట్స్ బలం చేకూరుస్తున్నాయి. పెద్దఎత్తున నగదు దొరకడంతో కీలక మలుపు తిరిగినట్లు అయింది. ఇప్పటివరకు అకౌంట్లలో ఉన్న బ్యాలెన్స్, ఆస్తులను, వస్తువులను జప్తు చేశారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏకంగా 11 కోట్ల రూపాయల నగదు దొరికింది. ఇది కీలక ఆధారంగా..స్కామ్ జరిగిందని ప్రూవ్ చేయడానికి సిట్‌కు ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ పరిణామాలను బట్టి చూస్తే లిక్కర్ కేసులో త్వరలో పెద్ద తిమింగలం అరెస్ట్ పక్కా అంటూ టీడీపీ ఇస్తున్న లీకులు నిజం కాబోతున్నాయన్న టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేసింది సిట్. లిక్కర్ వ్యవహారంలో ఆయనే కీలక సూత్రధారుడని మొదటి నుంచి ఆరోపిస్తూ వస్తోన్న సిట్..9 నెలల తర్వాత ఆయన్ను అరెస్ట్ చేసింది. ఇక నెక్స్ట్ అరెస్ట్‌కు పెద్ద గ్యాప్ ఉండకపోవచ్చని అంటున్నారు. త్వరలోనే అరెస్ట్ అవుతారని ప్రచారంలో ఉన్న వారిలో ఇద్దరు వైసీపీ అగ్రనేతల వంతు కూడా రావొచ్చంటున్నారు. వైసీపీ అధినేత, ఆయనకు అత్యంత సన్నిహితుడిగా ఉండే వ్యక్తి..ఆ ఇద్దరికి ఉచ్చు బిగించే కార్యక్రమం వేగంగా జరుగుతోందన్న ప్రచారం బయలుదేరింది. అయితే అన్ని ప్రూఫ్స్ ఉన్నాయని..ఇంకా ఆధారాలు రాబట్టాల్సి ఉందని అంటున్నారు కూటమి పెద్దలు. త్వరలో మిథున్‌రెడ్డిని కస్టడీకి తీసుకుని విచారించి..ఆ తర్వాత కింగ్‌పిన్‌గా ఆరోపిస్తున్న నేతలకు నోటీసులు ఇస్తారన్న టాక్ నడుస్తోంది. ఏదైనా హైదరాబాద్ శివారులో దొరికిన నగదుతో లిక్కర్ కేసు మరో టర్న్ తీసుకోవడం పక్కా. నెక్స్ట్ సిట్ అడుగులు ఎటువైపు పడతాయో చూడాలి.

# అమరావతిలో గోపిచంద్ అకాడమి

విజయవాడ, జూలై 31,

ఏపీ రాజధాని అమరావతిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని భావిస్తోన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతోంది. అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్ సిటీ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు తన సింగపూర్ పర్యటనలో సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. అక్కడ అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు, చదువుతో పాటుగా క్రీడలలో ఎలా శిక్షణ ఇస్తున్నారనేదీ అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నారు. అమరావతి స్పోర్ట్స్ సిటీలో గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అలాగే అమరావతిలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీలను ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం ఇటీవల భూములు కూడా కేటాయించింది. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం అమరావతిలో 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఏపీ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఏపీలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం స్థలం కేటాయిస్తామని 2016లో అప్పుడు సీఎంగా ఉన్న సమయంలో చంద్రబాబు మాట ఇచ్చారు. అయితే ఆ తర్వాతి ఎన్నికలలో టీడీపీ ఓడిపోవటంతో ఇది వీలు కాలేదు. తాజాగా పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ కోసం 12 ఎకరాలు కేటాయించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీలోనే పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీని



కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అయితే అమరావతిలో గోపీచంద్ అకాడమీ ఏర్పాటు కోసం ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయనే చెప్పాలి. సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారు. అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో పుల్లెల గోపీచంద్ కూడా కనిపించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో పాటుగా గోపీచంద్ కూడా సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్‌ను అడిగి స్పోర్ట్స్ స్కూల్‌లో అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చదువుతో పాటుగా ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణను ఎలా విద్యార్థులకు అందించవచ్చునే దానిపై సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోనూ సింగపూర్ స్పోర్ట్స్ మోడల్ ఎలా అనుసరించవచ్చునే దానిపై చర్చించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ద్వారా ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అండ్ అథ్లెట్ డెవలప్‌మెంట్ గురించి విలువైన సమాచారం అందిందంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్ కనిపించడం.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన నేపథ్యంలో అమరావతిలో త్వరలోనే గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాట్లు మొదలవుతాయనే వార్తలు వస్తున్నాయి

# మంత్రి శ్రీధర్ బాబు చొరవ ఏఐతో సర్కారీ స్కూళ్లలో పాఠాలు

కరీంనగర్, జూలై 31

తెలంగాణా రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా ఆందోల్, నారాయణపేట, మద్దూర్ గ్రామాలతో పాటు.. పెద్దపెల్లి జిల్లాలోని ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ వంటి గ్రామాలు ఇప్పుడు ఇంటర్నెట్ విప్లవానికి కేరాఫ్ గా నిలుస్తున్నాయి. అయితే ఇంకొన్ని అడుగులు ముందుకేసి.. పట్టణాలు, నగరాల్లోని ప్రైవేట్, కార్పోరేట్ విద్యార్థులు కూడా ఇంకా అందుకోలేని ఆర్టిఫిషియల్ పాఠాలను వింటున్నాయి. ఈ ప్రాజెక్టును ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో.. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా అటు సంగారెడ్డి, ఇటు పెద్దపెల్లి జిల్లాల్లో తొలుత ప్రారంభించింది. హైదరాబాద్ నుంచి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవి శ్రీరాంపూర్ లో 1200 కుటుంబాలుండగా.. ఇప్పటికే 900 ఇళ్లకు టీ ఫైబర్ సేవలందుతున్నాయి. గత ఏడాది 2024, డిసెంబర్ 8వ తేదీనే మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. గత ఏడాది నుంచే ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ టీ ఫైబర్ ద్వారా నిరంతరం శరవేగంతో కూడిన ఇంటర్నెట్ సేవలు ప్రారంభమయ్యాయి. దీంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 నుంచి 10 తరగతి



విద్యార్థులకు టీ ఫైబర్ ద్వారా పాఠాలు బోధిస్తున్నారు. ఇందుకోసం మూడు డిజిటల్ బోర్డ్స్ తో పాటు, రెండు కంప్యూటర్ మానిటర్స్ ను ఏర్పాటు చేశారు. ఇప్పుడిక్కడ విద్య వీటి ద్వారానే డిజిటల్ మాధ్యమంలో కొనసాగుతోంది. ఇప్పుడు గూగుల్ వంటి సెర్చ్ ఇంజిన్స్ తో పాటు, పక్సిటీ ఏఐ టూల్ ను కూడా వాడుతున్నారు ఇక్కడి విద్యార్థులు. వాయిస్ మోడ్ లో తమకున్న సందేహాలు, ప్రశ్నలడిగి నివృత్తి చేసుకుంటున్నారు. వీటికి తోడు తెలంగాణా స్కూల్ యాప్ లోకి ఎంటరై పాఠాలకు సంబంధించిన ఇంటరాక్ట్ వీడియోలు చూస్తూ మూస పద్ధతులకు భిన్నంగా విప్లవాత్మక శైలిలో సాగుతోంది అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాల విద్య. గతంలో ఇంటర్నెట్ సిగ్నల్సే దొరకని కాలం నుంచి ఇప్పుడు శరవేగంగా బ్రౌజింగ్ కు ఆస్కారమేర్పడ్డ ఇంటర్నెట్ ను ఒక సానుకూల దృక్పథంతో ఇక్కడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వినియోగిస్తూ మిగిలిన ప్రపంచానికి భిన్నంగా నిలుస్తున్నారు. టీ ఫైబర్ సాయంతో హై స్పీడ్ ఇంటర్నెట్ రావడంతో ఇప్పుడీ గ్రామంలో కేబుల్ కనెక్షన్స్ కూడా తగ్గిపోయి. టీవీలు కూడా ఓటీటీలపైనే నడుస్తున్నాయి. ఇక ఇక్కడి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా ఎదిగినవారెవరైనా ఇంటికి వచ్చినప్పుడు వర్క్ ఫ్రమ్ హోం చేసుకోవడానికీ ఇక్కడ ఏర్పాటు చేసిన హై స్పీడ్ టీ ఫైబర్ ఇంటర్నెట్ ఎంతో ఉపయోగపడుతోంది. మంత్రి శ్రీధర్ బాబు చొరవతోనే తమ గ్రామం ఇంటర్నెట్ విప్లవాన్ని చూసిందంటున్నారు స్థానికులు. ప్రస్తుతం ఆర్నెల్ల వరకూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఉచితంగానే టీ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ అందిస్తారు. ఆ తర్వాత బిల్లు చెల్లించే విధానాన్ని తీసుకురానున్నారు. మొత్తంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రాజ్యమేలుతున్న కాలాన.. గ్రామాలు, పట్టణాల్లో ఇంకా రావాల్సిన మార్పులకు ఓ నిలువెత్తు సాక్ష్యంలా ఇప్పుడు అడవి శ్రీరాంపూర్ నిలుస్తోంది.

# కియాతో ఎమ్మెల్యే కయ్యం...

అనంతపురం, జూలై 31,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని సార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మంత్రుల్లో మార్పు రావడం లేదు. అందులో తొలిసారి మంత్రులుగా అయిన వారు మరీ పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. మొదటి సారి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కించుకుని లక్కుతో కేబినెట్ లో సామాజికవర్గం కోణంలో చోటు దక్కించుకున్న వారి అనుచరులు రెచ్చిపోతున్నారు. చివరకు చంద్రబాబు 2014 నుంచి 2019 వరకూ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెనకబడిన ప్రాంతమైన రాయలసీమకు తెచ్చిన కియా పరిశ్రమపై కూడా బెదిరింపులకు దిగుతున్నారు. చంద్రబాబుకు ఈ విషయం తెలిస్తే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని తెలిసినా లెక్కచేయడం లేదు. కనీసం మంత్రి తన అనుచరులను కూడాకట్టడి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారా? అన్నది ఇప్పుడు టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది. మొదటి సారి గెలిచినా... పెనుకొండ నియోజకవర్గం నుంచి సవిత మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు. అయిన వెంటనే లక్కు కలసి వచ్చి చంద్రబాబు కేబినెట్ లో మంత్రి అయ్యారు. ఇటీవల మంత్రి సవితకు అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఫస్ట్ టైమ్ గా ఎన్నికై అదేదో తమ వల్లనే గెలిచామన్న భావనలో భావనతోనే వీరితో పాటు మంత్రి అనుచరులు కూడా రెచ్చిపోతున్నారని విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అనచరులు చంద్రబాబు సర్కార్ కు తలనొప్పులు తెచ్చేలా వ్యవహస్తున్నారు. అణిగి మణిగి ఉండాల్సిన అమాత్యురాలు తన అధికారంతో అధికారుల చేత పనులు చేయించుకోవాల్సిన మంత్రి సవిత దురుసు ప్రవర్తన పార్టీకి ఇబ్బంది కరంగా మారింది. పెనుకొండ తహశీల్దార్ శ్రీధర్ ఇచ్చిన బోకేను మంత్రి సవిత విసిరేసిన వీడియో వైరల్ గా మారింది. గతంలో జరిగిన ఈ ఘటనపై చంద్రబాబు హెచ్చరించినా మార్పు రాలేదు కియా అనుబంధ పరిశ్రమలో... తాజాగా అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో ఉన్న కియా అనుబంధ పరిశ్రమల దగ్గర మంత్రి సవిత అనుచరుల దౌర్జన్యానికి దిగడం కూడా చర్చనీయాంశమైంది. కియాలో చేపట్టే అన్ని కాంట్రాక్టు పనులు తమకే ఇవ్వాలని మంత్రి సవిత అనుచరులు బెదిరింపులకు దిగడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండ నియోజకవర్గం అమ్మవారిపల్లి దగ్గర ఘటన జరిగింది. కియా అనుబంధ పరిశ్రమల సెక్యూరిటీ సిబ్బందిపై దాడికి దిగిన మంత్రి సవిత అనుచరులు చివరకు దానిని కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధుల సెల్ ఫోన్లు లాక్కున్నారు. ఈ దృశ్యాలన్నీ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో టీడీపీ నేతలే పార్టీ కేంద్ర కార్యాలయానికి వీడియోలు పంపినట్లు తెలిసింది. కేబినెట్ లో మార్పులుంటాయని, జాగ్రత్తగా ఉండాలని ఇటీవలమంత్రి వర్గం సమావేశంలో చంద్రబాబు చేసిన హెచ్చరికలు కూడా సీమ తమ్ముళ్లలో పనిచేయడం లేదన్నకామెంట్స్ వినపడుతున్నాయి.

# పెరుగుతున్న మున్సిపాల్టీలు

మెదక్ జూలై 31

రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాలో పటాన్ చెరువు నియోజకవర్గంలోని పటాన్ చెరువు, జిన్నారం మండలాల్లోని 18 గ్రామాలు మున్సిపాల్టీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్?విడుదల చేసింది. 2018 పంచాయతీ రాజ్?చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్?కు గవర్నర్?జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో ఆ పంచాయతీలు ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు ఆ గ్రామాలు దూరం అయ్యాయి. పటాన్?చెరువులో 8 గ్రామాలు, జిన్నారంలో 10 గ్రామాలు మున్సిపాల్టీలో విలీనం చేశారు. దీంతో ఎంపీటీసీ (మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు) స్థానాలు, ఒక ఎంపీపీ( స్థానం తగ్గుతుంది. తగ్గిన గ్రామ పంచాయతీల సంఖ్య రాష్ట్రంలో ప్రస్తుతం 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉండగా స్వల్పంగా తగ్గనున్నాయి.

# అప్పుడు రెచ్చిపోయారు.. ఇప్పుడు అనుభవిస్తున్నారు

గుంటూరు, జూలై 31,

అధికారం ఉన్నప్పుడు ఎవరూ విర్రవీగ కూడదు. పదవుల కోసమో.. పైవాళ్ల ప్రాపకం కోసమో వీధుల్లో రౌడీల్లాగా వ్యవహరిస్తే ప్రభుత్వం మారిన తర్వాత ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదు. ఇందుకు మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ ఒక ఉదాహరణ. వైసీపీ అధికారంలో ఉండగా తురకా కిషోర్ చెలరేగిపోయాడు. పల్నాడు పర్యటనకు వచ్చిన నాటి టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమామహేశ్వరరావు వచ్చినప్పుడు తురకా కిషోర్ వాళ్ల వాహనంపై దాడికి దిగారు. దీంతో మాచర్ల మున్సిపల్ చైర్మన్ గా పదవి లభించింది. నాలుగేళ్లు హ్యాపీనే. తర్వాతే తురకా కిషోర్ కు కష్టాలు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని నెలలుగా జైలులోనే ఉన్నారు. తురకా కిషోర్ మాజీ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ముఖ్య అనుచరుడు. అయితే పిన్నెల్లికి ఓటమి లేదని భావించి తురకా కిషోర్ రెచ్చిపోయాడు. అందులోనూ వైసీపీ అధికారంలో ఉండటంతో తానే ఎమ్మెల్యేకు రైట్ హ్యాండ్ లాగా వ్యవహరించాడు. అంతటితో ఆగలేదు. నియోజకవర్గంలోని అనేక మంది టీడీపీ నేతలను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. అప్పుడు హ్యాపీగానే ఉంది. అధికారం ఉన్నప్పుడు ఆల్ ఈజ్ వెల్. కానీ ప్రభుత్వం మారిన వెంటనే ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓటమి పాలు కావడంతో పాటు పార్టీ కూడా అధికారం కోల్పోవడంతో తురకా కిషోర్ పై వరస కేసులు నమోదవుతున్నాయి. ఎక్కడెక్కడి వారో వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. ఇప్పటికే తురకా కిషోర్ పై పదికి పైగా కేసులు నమోదయ్యాయి. పల్నాడు జిల్లాలోని మాచర్ల నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్ లో నమోదయిన కేసుల్లో తురకా కిషోర్ నిందితుడిగా ఉన్నాడు. దీంతో గత కొద్ది నెలలుగా జైలు జీవితమే గడుపుతున్నాడు. తాజాగా తురకా కిశోర్ పై నమోదయిన అన్ని కేసుల్లో బెయిల్ లభించింది. అయితే పోలీసులు వదులుతారా? మరో కేసు రెడీ గా ఉంది. గుంటూరు జిల్లా జైలు నుండి విడుదలైన కిషోర్ ను రెంటచింతల పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఇంకా ఎన్ని కేసులు పెడతారంటూ కుటుంబ సభ్యులు పోలీసులను అడ్డగించినా చట్టం తన పనితాను చేసుకుపోతుందంటూ తురకా కిషోర్ ను రెంటచింతల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇంకా ఎన్ని కేసులు సిద్ధంగా ఉన్నాయో... చేసుకున్నోడికి.. చేసుకున్నంత.

## వడివడిగా నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు

ఒంగోలు, జూలై 31,

ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో కనిగిరి వరకు ట్రాక్ నిర్మాణం దాదాపు పూర్తయింది. దర్శి రైల్వే స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఏడాదిలోనే ఈ స్టేషన్ మీదుగా రైలు పరుగులు తీయనుంది. ఈ రైలు మార్గం అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుండి తిరుపతి, చెన్నై వెళ్లడం సులువు అవుతుంది. పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల స్వప్నం నెరవేరనుంది.ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన రైల్వే లైన్ నిర్మాణ పనులు మరింత వేగవంతం అయ్యాయి. హైదరాబాద్ వైపు నుంచి ఏపీకి కీలకమైన నడికుడి–శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు ప్రకాశం జిల్లాలో కొనసాగుతున్నాయి. కనిగిరి వరకు ట్రాక్ నిర్మాణ పనులు ప్రస్తుతం ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. అలాగే రైల్వే స్టేషన్‌ల పనులు చేపట్టారు. ఈ మార్గంలో దర్శి రైల్వే స్టేషన్ పనులు దాదాపుగా పూర్తికాగా.. మెయిన్ రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేశారు. లూప్‌లైన్ మూడు ట్రాక్ పనులు కూడా ముగింపులో ఉన్నాయి. ప్రస్తుతం దర్శి రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్‌తో పాటుగా ప్రయాణికులు కూర్చోవడానికి సౌకర్యంగా బల్లలు, తాగునీరు కోసం ఏర్పాట్లు చేసి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు. అధికారులకు సంబంధించి గెస్ట్ హౌస్, సిగ్నల్ ఆఫీస్ పనులు ముగించారు.దర్శి రైల్వే స్టేషన్ బయట, లోపల లైట్లు ఏర్పాటు చేస్తున్నారు.. స్టేషన్ బయట గ్రీనరీ ఉండేలా చక్కగా మొక్కలు నాటారు. 90శాతం వరకు పనులు పూర్తయ్యాయని.. మిగిలిన పనుల్ని త్వరలోనే పూర్తి చేస్తామంటున్నారు అధికారులు. ఇప్పటికే ప్యాసింజర్ రైలుతో ట్రయల్ రన్ నిర్వహించామని.. ఈ ఏడాదిలో దర్శి రైల్వే స్టేషన్ మీదుగా రైలు పరుగులు తీయడం ఖాయం అంటున్నారు. అయితే ప్రస్తుతం హైదరాబాద్ నుంచి తిరుపతి, చెన్నై వెళ్లాలంటే మూడు రైలు మార్గాలు ఉన్నాయి. ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే కనుక.. హైదరాబాద్ వైపు నుంచి తిరుపతి, చెన్నై వైపు చాలా త్వరగా వెళ్లొచ్చు అంటున్నారు.నడికుడి నుంచి శ్రీకాళహస్తి వరకు 309 కిలోమీటర్లు ఉన్న ఈ రైల్వే లైన్ పనుల్ని ఐదు దశలుగా చేపట్టేందుకు ప్లాన్ చేశారు. ప్రకాశం జిల్లాలో మూడు, నాలుగు దశల్లో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఈ ట్రాక్ నిర్మాణం ప్రకాశం జిల్లాలోని పొదిలి సమీపంలో గార్లపేట వరకు (145 కిలోమీటర్లు) వరకు దాదాపుగా పూర్తయ్యింది.. కేవలం 200 మీటర్లు మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుతం కనిగిరి వైపుగా ట్రాక్ నిర్మాణ పనులు వేగవంతం చేశారు. అలాగే పొదిలి, గార్లపేట, కనిగిరి, గౌతువారిపల్లి రైల్వే స్టేషన్ పనులు కూడా ముగింపు దశకు వచ్చాయి.పేరంగుడిపల్లి దగ్గర ఈ రైల్వే లైన్‌కు సంబంధించిన బ్రిడ్జి నిర్మాణం మాత్రం.. నేషనల్ హైవే పనులు పూర్తయ్యాకే చేపడతాము అంటున్నారు. ఇక కనిగిరి నుంచి పామూరు మధ్యలో రైల్వే లైన్ పనుల కోసం టెండర్ల పూర్తి చేశారు.. త్వరలోనే పనులు ప్రారంభించే అవకాశం ఉందంటున్నారు.నడికుడి నుంచి శ్రీకాళహస్తి రైల్వే లైన్ కోసం పశ్చిమ ప్రకాశం జిల్లావాసులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా దర్శి, పొదిలి, కనిగిరి ప్రాంతానికి చెందినవారు ఈ రైల్వే లైన్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత ఏడాదిన్నరగా ఈ రైల్వే లైన్ పనులు వేగవంతం చేశారు.. అలాగే పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తిచేసి పనుల్ని మరింత వేగవంతం చేశారు. అన్ని కుదిరితే ఈ ఏడాది దర్శి,

# సింగపూర్ పైనే ఆశలన్నీ

విజయవాడ, జూలై 31,

అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతిని ఒక కొలిక్కి తేవాలని చంద్రబాబు భావిస్తున్నారు. దాదాపు ఏడాది పాటు నిధుల కోసం శ్రమించారు. ఆపై కేంద్ర ప్రభుత్వం కూడా సాయం ప్రకటించింది. దీంతో అమరావతికి నిధులు పోగయ్యాయి. ఈ క్రమంలోనే అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోడీతో ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ప్రైవేటు సంస్థలు సైతం సన్నాహాలు ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం నిర్మాణాలు జరిపించేందుకు ముందుకు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వపరంగా రైల్వే, రోడ్డు ప్రాజెక్ట్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి పనులు ఇక వేగవంతం అయినట్టే.రాష్ట్ర ప్రభుత్వ పరంగా తీసుకుంటే అమరావతి రాజధాని అనేది ప్రాధాన్యత అంశంగా మారింది. సాధారణ పరిపాలన కొనసాగిస్తూనే అమరావతిని పూర్తి చేయాలన్నది చంద్రబాబుప్లాన్. అదే సమయంలో సంక్షేమ పథకాలను సైతం పారదర్శకంగా అమలు చేసి ప్రజల అభిమానాన్ని పొందాలన్నది ప్రణాళిక. ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలి. అమరావతి రాజధాని ఒక రూపం రావాలి. ప్రజలు దానిని గుర్తించాలి. 2029లో కూటమికి మరోసారి అవకాశం ఇవ్వాలి. చంద్రబాబు దూరంగా ఆలోచన చేస్తోంది అదే. అయితే ప్రతిపక్షాలు మాత్రం వచ్చిన ఏడాదిలోనే అప్పులు పెరిగిపోయాయని ఆరోపిస్తున్నాయి. అభివృద్ధి లేదని చెబుతున్నాయి. కానీ ప్రజల్లో మాత్రం ఆ అభిప్రాయం లేదు. ఎక్కడ వ్యతిరేకత కనిపించడం లేదు. కానీ అసంతృప్తి మాత్రం వ్యక్తమవుతోంది.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అమరావతి ఇక ఆగదు. తాజాగా సింగపూర్ వెళ్లారు చంద్రబాబు. తనతో పాటు ప్రత్యేక బృందాన్ని తీసుకెళ్లారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలన్న ఆలోచనతోనే ఆయన సింగపూర్ పర్యటనకు వెళ్లారు. అయితే పనిలో పనిగా అమరావతి రాజధానికి కూడా సింగపూర్ బృందం సాయం అడగనున్నారు. గతంలో కూడా అమరావతి రాజధాని లో సింగపూర్ ప్రభుత్వం భాగస్వామ్యం అయింది. ఇప్పుడు కూడా అమరావతి రాజధాని నిర్మాణంలో సింగపూర్ ను పాలుపంచుకోవాలని ఆయన కోరే అవకాశం ఉంది. మరోవైపు చంద్రబాబు ఆలోచనలను ఇష్టపడే పారిశ్రామికవేత్తలు ఉన్నారు. ఉన్నత రంగాల్లో ఉన్నవారు ఉన్నారు. వారందరిని గతం మాదిరిగా అమరావతి నిర్మాణం కోసం సాయం చేయాలని అడిగితే మాత్రం తప్పకుండా ముందుకు వస్తారు. అయితే అమరావతి రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని.. పి4 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేదల జీవన ప్రమాణాన్ని పెంచాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. వారికి సాయం చేసేందుకు మాత్రమే బంగారు కుటుంబాలు మార్గదర్శకులు పేరిట ఒక ప్రాజెక్టును రూపొందించారు. పేదలకు సాయం చేసే వీలుగా మార్గదర్శకులు కావాలని మాత్రమే విదేశాల్లో ఉన్న ప్రవాస ఆంధ్రులకు చంద్రబాబు కోరుతున్నారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని కేవలం ప్రభుత్వమే చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. అంటే సమాంతరంగా పాలనలో అభివృద్ధితోపాటు సంక్షేమం కొనసాగించనున్నారు అన్నమాట.

వైరల్ గా మారిన 143 కథ

వైసీపీ పాలన గురించి కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయా? సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు టీమ్‌కి తెలిసిన ఆ విషమేంటి? సింగపూర్ ప్రభుత్వాన్ని మనీ డిమాండ్ చేసిందా? అవుననే అంటున్నాయి టీడీపీ వర్గాలు. ఇంతకీ ఏ విషయంలో తెలుసా? అక్కడికే వచ్చేద్దాం. 2014–19 మధ్యకాలంలో ఏపీ రాజధాని అమరావతికి ఉచితంగా మాస్టర్ ప్లాన్ ఇచ్చింది సింగపూర్ ప్రభుత్వం. అంతేకాదు పెట్టుబడులు పెట్టి పనులు మొదలుపెట్టడానికి ముందుకొచ్చింది. అయితే 2019లో టీడీపీ సర్కార్ పడిపోగానే పావులు కదిపింది అప్పటి వైసీపీ సర్కార్. ఆనాడు వైసీపీ ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వానికి ఓ లెటర్ పంపించింది. అడ్వాన్స్‌గా రూ. 143 కోట్లు ఇస్తే అమరావతి పనులు సాగుతాయన్నది అందులో ప్రధాన పాయింట్. అమరావతి–సింగపూర్ ప్రాజెక్ట్‌లో వైసీపీ డిమాండ్ చేసిన అడ్వాన్స్ ఇవ్వలేకపోవడంతో ఆ ప్రాజెక్టు నిలిపివేసింది. దానికి రకరకాలుగా కారణాలు చెప్పి అమరావతి నిర్మాణాన్ని గడిచిన ఐదేళ్లు ఆపేసింది వైసీపీ ప్రభుత్వం. ప్రస్తుతం సీఎం చంద్రబాబు టీమ్ సింగపూర్‌లో పర్యటిస్తోంది. అమరావతి విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో చంద్రబాబు టీమ్ సమావేశమైంది. ఈ నేపథ్యంలో ఆనాటి విషయాలు తెలిసి ఒక్కసారిగా నేతలు షాకయ్యారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ప్రస్తావించింది టీడీపీ.యూత్ భాషలో 143 అంటే ఐ లవ్ యూ అని.. అదే జగన్ సీక్రెట్ భాషలో అయితే 143



అంటే ఐ లూట్ యూ అంటూ పేర్కొంది. దీని వెనుక ఇంకెన్ని విషయాలు చంద్రబాబు టీమ్‌కి తెలిసిందో తెలీదు. కేవలం ఈ ఒక్క విషయాన్ని బయటపెట్టింది. వైసీపీ ప్రభుత్వం గురించి చెప్పనక్కర్లేదు. వైసీపీ ప్రవేశపెట్టిన స్కీమ్‌లు ఏమోగానీ స్కాములుగా మార్చేశారంటూ పదేపదే టీడీపీ నేతలు చెబుతున్నారు. దాని ప్రకారమే లిక్కర్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇసుక వ్యవహారంలో అలాగే సాగిందని అంటున్నారు. తాజాగా సింగపూర్ ప్రాజెక్టు వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రాబోయే రోజుల్లో జగన్ పాలన గురించి ఇంకెన్ని కొత్త విషయాలు బయటకు వస్తాయో చూడాలి

## ప్రకాశం బ్యారేజ్ వద్ద పెరుగుతున్న వరద

విజయవాడ జూలై 31,

ప్రకాశం బ్యారేజ్ దగ్గర వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 2.54 లక్షల క్యూసెక్కులు. కృష్ణానదీ పరీవాహక ప్రాంత ప్రజలు,లంకగ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పంట్లు,నాటుపడవలతో నదిలో ప్రయాణించవద్దు. వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం లాంటివి చేయరాదని అధికారులు హెచ్చరించారు.

## దేశ సరిహద్దులు తలపించిన నెల్లూరు

నెల్లూరు జూలై 31,

మాజీ ముఖ్యమంత్రి జగన్ నెల్లూరు పర్యటన సందర్భంగా అడుగడుగునా పోలీసు నిఘా, ముళ్లకంచెలు,బారికేడ్లు, ప్రత్యేక పోలీసు బృందాలతో చెక్ పోస్టులు ఏర్పాటు చేసారు. రెండు నెలలుగా జిల్లా కేంద్ర కారాగారం లో ఉన్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో జగ్ ములాఖాత్, కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటికి వెళ్ళనున్నారు ఈ నేపథ్యంలో జగన్ చూసేందుకు భారీ ఎత్తున అభిమానులు పార్టీ శ్రేణులు హాజరయ్యే అవకాశం ఉండడంతో పోలీసులు వారిని అడ్డుకునేందుకు భారీ ఎత్తున పోలీసు బలగాలను మొహరించారు జిల్లాలో ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో జన సమీకరణ చేయొద్దు జగన్ పర్యటనకు ప్రజలకు ఎటువంటి అనుమతి లేదని అలా కాదుని ఎవరైనా జగన్ ను చూడాలని వచ్చినా బైక్ ర్యాలీలు చేసినా పోస్టర్లు బ్యానర్లు లాంటివి ప్రదర్శించినా కఠినంగా వ్యవహరిస్తామని కేసులు నమోదు చేస్తామని నోటీసులు జారీచేశారు, ఇప్పటికే నెల్లూరు నగరం లో ప్రవేశించే అన్ని మార్గాల వద్ద పోలీస్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి బయట వ్యక్తుల వాళ్ళు నగరంలోకి ప్రవేశించకుండా అడ్డుకుంటున్నారు, నగరంలో కూడా పలు కూడళ్ళు వద్ద బారికేడ్లు పెట్టి ముళ్ళ కంచ ఏర్పాట్లు చేశారు...

## మినీవ్యాన్, లారీ ఢీ? ఒకరు మృతి

ఏలూరు జూలై 31,

మొక్కజొన్న లోడుతో వెళ్తున్న మినీ వ్యాన్ ముందు వెళున్న లారీని ఓవర్టేక్ చేయబోయి అదుపుతప్పి అదే లారీని ఢీకొంది. ఈ ఘటనలో మినీ వ్యాన్ లో ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన ఏలూరు జాతీయ రహదారిలోని గుండుగొలను సమీపంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మృతుడు జగ్గంపేట మండలానికి చెందిన వినయ్ కుమార్ (21) గా గుర్తించారు. వ్యాన్ డ్రైవర్ సురేష్ కు స్వల్ప గాయాలు అయ్యాయి.

## కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు వదంతలను నమ్మవద్దు

విజయవాడ

కృష్ణా నది వరద నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వెల్లడించారు. 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ సేవలు అందుబాటులో వచ్చింది. 24 గంటలూ అందుబాటులో సిబ్బంది వుంటారు. ప్రజలు వరదకు సంబంధించిన సమస్యలను కంట్రోల్ రూమ్ కు తెలియజేయవచ్చు. తక్షణం స్పందించేందుకు క్షేత్ర స్థాయిలో సమన్వయ శాఖల బృందాలు సిద్ధం చేసాం. అధికారులందరినీ అప్రమత్తం చేశాం. ప్రజలు ధైర్యంగా, జాగ్రత్తగా ఉండాలి. వరదలపై వదంతులను నమ్మవద్దని అయన అన్నారు.

## కాలువలో పడిన వ్యక్తిని కాపాడిన కార్పోరేటర్

సికింద్రాబాద్

అర్ధరాత్రి కాలువలో పడిన గుర్తు తెలియని వ్యక్తిని కార్పొరేటర్ కాపాడిన ఘటన సికింద్రాబాద్ లో చోటు చేసుకుంది. నిన్న అర్ధరాత్రి మెట్టుగూడ ఆర్ యూ బీ కామన్ వద్ద నాలాలో గుర్తు తెలియని వ్యక్తి పడి పోయిన విషయాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే కార్పొరేటర్ రాసూరి సునీతకు సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన ఆమె పోలీసులకు, హైడ్రా సిబ్బందికి సమాచారమిచ్చి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బందిని సమన్వయం చేసి రెస్క్యూ చేసి ఆ వ్యక్తిని బయటకు తీశారు. అంబులెన్స్ లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆ వ్యక్తి గాంధీ నగర్ వాసిగా గుర్తించినట్లు సునీత తెలిపారు. వెంటనె స్పందించి వ్యక్తిని కాపాడిన కార్పొరేటర్ ను స్థానికులు అభినందించారు.

## బోనులో చిక్కిన చిరుత

రంగారెడ్డి

మంచిరేవుల లోని ఈకో టెక్ పార్కు బోన్ లో చిరుత చిక్కింది.

గత కొద్దిరోజులుగా మృగవాని పార్క్ ఒ గ్రే హౌండ్స్ ప్రాంతాల్లో చిరుత సంచరించిన విషయం తెలిసిందే. కొద్ది రోజుల క్రితం చిరుతను చూసిన గ్రేహౌండ్స్ గస్తీ పోలీసులు అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో ఎనిమిది ట్రాప్ కెమెరాలు ఒ నాలుగు బోన్లను ఏర్పాటు చేసి ఎట్టకేలకు చిరుతను అటవీశాఖ అధికారులు బంధించారు. తరువాత చిరుతను జూ పార్కు తరలించారు.

## రామచంద్రరావు తన మార్క్ చూపిస్తారా?

హైదరాబాద్, జూలై 31

తెలంగాణ బీజేపీలో సంప్రదాయంగా కొనసాగుతున్న పాత నేతల పెత్తనం పోగొట్టి ప్రక్షాళన చేయడం సాధ్యమేనా..? ఇప్పటికైనా పార్టీలో చేరుతున్న ముఖ్య నేతలతో కొత్త కమిటీలు వేస్తారా..? లేక ప్రస్తుతమున్న కమిటీలనే కొనసాగిస్తారా..? కనీసం కమిటీల్లోనైనా కొత్త నేతలకు అవకాశం ఇస్తారా..? లేక కొత్త నేతలు పనికి రారని పాత వారితోనే బండి నడిపిస్తారా? అసలు టీ బీజేపీలో నూతన అధ్యక్షుడు రామచంద్రరావు మార్క్ ఎలా ఉండబోతుంది..? తెలంగాణ బీజేపీ ప్రక్షాళన దిశగా అడుగులు. తెలంగాణ బీజేపీలో ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయంటున్నారు. ప్రస్తుతమున్న కార్యవర్గంలో కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అతి త్వరలో నూతన కార్యవర్గం ఏర్పాటు కాబోతుందన్న ప్రచారం ఊపందుకుంటోంది. అందుకు రాష్ట్ర బీజేపీ పెద్దలు పెద్దఎత్తున కసరత్తు చేస్తున్నారంట. ఆ క్రమంలో కొత్త కార్యవర్గం కూర్పు ఎలా ఉండబోతుందా అన ఆ పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. స్టేట్ చీఫ్‌ని ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు. కొత్త కమిటీల ఏర్పాటు అంశం తెరపైకి రావడంతో ఆశావహులు స్టేట్ చీఫ్ ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. జిల్లా, రాష్ట్ర కమిటీలో స్థానం కోసం ఆశావహులు క్రమంగా పెరుగుతుండటంతో తమకు అవకాశం వస్తుందో..? లేదోననే ఉత్కంఠ నేతల్లో మొదలైంది. కనీసం కమిటీల్లో అయినా కొత్త నేతలకు అవకాశం కల్పిస్తారా..? లేక మొండిచేయి చూపుతారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆ పార్టీకి విధేయుడిగా ఉన్న రామచంద్రరావుకు అధిష్టాన పెద్దలు పట్టం కట్టారు. మరి నూతనంగా ఏర్పాటు కాబోతున్న కమిటీల్లో ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.. కమిటీల్లో తమ మార్క్ చూపించుకున్న కిషన్, సంజయ్. అధ్యక్షుడిగా బండి సంజయ్ తప్పించిన అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగించారు. కిషన్ రెడ్డి వచ్చాక కమిటీలో పలు మార్పులు జరిగాయి. బండి సంజయ్ ముద్రపడిన పలువురిని తప్పించి కిషన్ రెడ్డి తన టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారనే ప్రచారం జోరుగా జరిగింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కమిటీల్లో తమ మార్క్ చూపించారని గతంలో చెప్పుకున్నారు. మరి ఈ కొత్త కార్యవర్గం అంశంలో రామచంద్రరావు తన మార్క్ చూపిస్తారా? లేదా..? అనేది సస్పెన్స్ గా మారింది. అయితే స్టేట్ చీఫ్‌గా పార్టీలోని పాత నేతకు అవకాశం ఇవ్వడంతో ఇప్పటికే రచ్చ పీక్ స్టేజీకి చేరుకుంది. కొత్త వారికి అవకాశం కల్పించాలంటున్న నేతలు. కనీసం కమిటీలోనైనా కొత్త వారికి అవకాశం కల్పించాలని వలస నాయకులు ఆశిస్తున్నారు. పార్టీ బలోపేతం అవ్వాలన్నా, పార్టీలో చేరికలు పెరగాలన్నా కొత్త వారికి అవకాశం ఇవ్వాలని పలువురు చెబుతున్నారు. అంతేకాదు కొత్త నేతలను బుజ్జగించేందుకయినా కమిటీల్లో చోటు కల్పిస్తారని పలువురు భావిస్తున్నారు. కానీ అందుకు భిన్నంగా రాష్ట్ర పార్టీ స్పష్టంగా పార్టీ పదవులు పాత వారికేననే ధోరణితో ఉందంట. పాత వారయితేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని, చేరికలు సైతం పెరుగుతాయన్న అంచనాల్లో కమలం పార్టీ ఉన్నట్లు సమాచారం.

## గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం

అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం రేపుతుంది. రాత్రంతా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో తెల్లారేసరికి మూడు రోడ్ల కూడలి మధ్యలో క్షుద్ర పూజలు చేసిన వస్తువులు ప్రత్యక్షమయ్యాయి. వాటిని గమనించిన స్థానికులు హడలిపోతున్నారు. నాగ పంచమి రోజున అతీత శక్తుల కోసం క్షుద్ర పూజలు చేసి ఉంటారని కొంతమంది భావిస్తుంటే, ఎవరి మీద అయినా కక్షతోనో లేక ఆధిపత్యం కోసమో ఈ పూజలు జరిగి ఉండొచ్చని మరికొందరు అనుకుంటున్నారు. ఎటువైపు నుంచిఎవరికి ముప్పు వస్తుందో అని మూఢ నమ్మకాలు ఉన్నవారు భయపడుతుంటే కొందరు యువకులు మూడు రోడ్ల కూడలిలో పెట్టి ఉంచిన క్షుద్ర పూజల వస్తువులను తగలబెట్టేశారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరగటం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికారులు ఇలాంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పించే కళాజాత కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో చైతన్యం కలిగించి ఇలాంటి మూఢనమ్మకాల క్షుద్ర పూజలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## విజయ్ కు పాజిటివ్ రివ్యూస్

హైదరాబాద్, జూలై 31,

వరుస ఫ్లాప్స్ తో తీవ్రమైన ఇబ్బంది పడుతున్న హీరోలలో ఒకరు విజయ్ దేవరకొండ. ఒకదాని తర్వాత ఒకటి ఘోరమైన డిజాస్టర్ ఫ్లాప్స్ ని అందుకుంటూ కెరీర్ పరంగా ఆయన చాలా ఇబ్బంది పడ్డాడు. కానీ 'కింగ్డమ్'మూవీ తో ఆయన మొదటి నుండి ఆడియన్స్ లో ఒక ప్రత్యేకమైన ఆసక్తి ని కలిగించేలా చేశాడు. టీజర్ బాగా ఆకట్టుకుంది, పాటలు కూడా బాగున్నాయి, థియేట్రికల్ ట్రైలర్ అయితే అదుర్స్. రీసెంట్ గా రిలీజ్ చేసిన 'రగిలే..రగిలే' పాట అయితే యూత్ ని ఒక ఊపు ఊపేసింది. ఇలా ఇన్ని రకాల పాజిటివ్ వేవ్స్ నడుమ ఈ చిత్రం విడుదలైంది. రెస్పాన్స్ ఊహించిన విధంగానే అద్భుతంగా ఉంది. ఓవర్సీస్ ఆడియన్స్ నుండి మంచి పాజిటివ్ టాక్ వచ్చింది. ముఖ్యంగా అందరూ సినిమా క్వాలిటీ ని తెగ మెచ్చుకుంటున్నారు. ట్విట్టర్ నుండి వచ్చిన ఓవరాల్ ఓవర్సీస్ టాక్ ఎలా ఉందో వివరంగా చూద్దాం.ఫస్ట్ హాఫ్ ని డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి తనదైన మార్క్ తో చాలా గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో తెరకెక్కించాడు అనే ఫీలింగ్ ని రప్పించాడు. విజయ్ దేవరకొండ నటన కూడా ఈ సినిమాలో అద్భుతంగా ఉంది. అంటే ఇన్ని రోజులు చూసిన విజయ్ దేవరకొండ వేరు, ఈ సినిమాలో కనిపించిన విజయ్ దేవరకొండ వేరు. కాస్త ఆ డైలాగ్ డెలివరీ ని మార్చుకుంటే చాలు అనిపించింది. ఇక సెకండ్ హాఫ్ విషయానికి వస్తే ప్రారంభం లో 15 నిమిషాలు అదిరిపోయింది. ఆ తర్వాత హీరో విజయ్ దేవరకొండ మరియు సత్య దేవ్ తమ ఎమోషనల్ పెర్ఫార్మన్స్ తో సినిమాని క్లైమాక్స్ వరకు వేరే లెవెల్ కి తీసుకెళ్లారు. ఇక చివర్లో పార్ట్ 2 కి ఇచ్చే లీడింగ్ కూడా చాలా ఆసక్తికరంగా ఉందని ట్విట్టర్ లో ఈ చిత్రాన్ని చూసిన ప్రతీ ఒక్కరు కామెంట్ చేశారు.ట్విట్టర్ ఓపెన్ చేసి కింగ్డమ్ అనే హ్యాష్ ట్యాగ్ మీద క్లిక్ చేస్తే చాలు మీకు పాజిటివ్ రివ్యూస్ తప్ప , నెగిటివ్ రివ్యూస్ ఎక్కడా కనిపించవు. అలా. ట్విట్టర్ లో వచ్చిన పాజిటివ్ టాక్ ప్రకారం అయితే విజయ్ దేవరకొండ చాలా గట్టిగా కొట్టేసినట్టు లెక్క. కానీ ఆ చిత్ర నిర్మాత నాగవంశీ తన ప్రతీ సినిమాకు రివ్యూస్ ని పాజిటివ్ గా వచ్చేలా మ్యానేజ్ చేస్తాడు అనే టాక్ ఉంది. మరి ఈ చిత్రానికి కూడా ఆయన అలాగే మ్యానేజ్ చేశాడా?, లేకపోతే నిజంగానే సినిమా బాగుందా అనేది తెలియాలంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో షోస్ మొదలయ్యే వరకు ఆగాల్సిందే.

## వైకాపా తప్పులు బయటికి వస్తున్నాయి: మంత్రి అనిత

అనకాపల్లి

పీఎల్ పురం మార్కెట్ యార్డులో పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హోం మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. చైర్మన్ గా దేవర సత్యనారాయణ,వైస్ చైర్మన్ గా కంకిపాటి వెంకటేశ్వరరావు,డైరెక్టర్ల చేత హోం మంత్రి ప్రమాణస్వీకారం చేయించారు. పాలకవర్గాన్ని సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ దేవర సత్యనారాయణ అజాత శత్రువు. గత ఐదు సంవత్సరాలు మార్కెట్ యార్డులను నాశనం చేశారు. నేను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలోనే పాయకరావుపేటకు ప్రత్యేకంగా మార్కెట్ యార్డును తీసుకువచ్చాం. పాయకరావుపేట మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరోజ్,గుడామును ఏర్పాటు చేస్తాం. ఎన్డియే కూటమి పని చేసిన వారికి గుర్తింపు ఇస్తుంది. పాయకరావుపేట టిడిపి కంచుకోట. 44 వేల మెజార్టీతో గెలిపించారు. పాయకరావుపేటలో ఒకవైపు వ్యవసాయం రంగాన్ని అభివృద్ధి చేస్తూ, మరోవైపు పరిశ్రమలు వస్తున్నాయి. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు రానున్నాయి. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు.

# ఆమూడు జిల్లాలకు మహర్ధశ

విశాఖపట్టణం, జూలై 31,

విశాఖ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఏపీకి ఆర్థిక రాజధానిగా మారుతోంది. ముఖ్యంగా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ నగరం అభివృద్ధి పట్టాలెక్కుతోంది. రాష్ట్రంలో గమ్య నగరంగా విశాఖకు పేరు ఉంది. జాతీయస్థాయిలో పర్యాటకంగా మంచి గుర్తింపు ఉంది. సువిశాల సముద్రతీరం.. ఆపై మన్యం ఈ జిల్లా సొంతం. అయితే విశాఖను ఐటీ హబ్ గా మార్చాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వాణిజ్య వ్యాపార రంగాల్లో అగ్రగామిగా ఉంచేందుకు ఏర్పాటు చేస్తోంది. అందుకు విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ ( వి.ఎం.ఆర్.డి.ఏ ) మంచి ప్రయత్నాలు చేస్తోంది. విశాఖ నగరం అంటే ఒక్కటి కాదు. పక్కనే ఉన్న విజయనగరం, అనకాపల్లి, ఆపై అల్లూరి సీతారామరాజు జిల్లాలను కలుపుకుంటూ ఎన్నో మంచి పథకాలకు శ్రీకారం చుడుతోంది విఎంఆర్డిఏ. అభివృద్ధి చెందుతున్న నగరం కాబట్టి.. విశాల ప్రయోజనాలు, భవిష్యత్ అవసరాలను తీర్చుతూ నగర ప్రణాళిక వేస్తోంది కూటమి ప్రభుత్వం.నగరంలో ఎన్ఏడి జంక్షన్ వద్ద రాష్ట్రంలోనే అతిపెద్ద ఫ్లైఓవర్ ఉంది. అయితే నగరంలో పెరుగుతున్న వాహనాలు, ప్రయాణికుల దృష్ట్యా.. సమీపంలోని కాకాని నగర వద్ద మరో భూగర్భ వంతెన నిర్మించాలని వి ఎం ఆర్ డి ఏ నిర్ణయించింది. ఎన్ఏడి వైపు నుంచి వచ్చే వాహనాలు నేరుగా వెళ్లేలా ఈ వంతెన నిర్మిస్తే.. కింది నుంచి వెళ్లే వారికి సులభంగా ఉంటుంది. అందుకే రూ.12.50 కోట్ల రూపాయల వ్యయంతో ఈ వంతెన నిర్మాణం చేపడుతున్నారు.మరోవైపు సిరిపురం ఉద్యోగ భవనం వద్ద వి ఎం ఆర్ డి ఏ కు 98 సెంట్లు స్థలం ఉంది. అక్కడ భారీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. సుమారు 100 కోట్ల రూపాయలతో దీని నిర్మాణం చేపట్టనున్నారు.

మరోవైపు ఇప్పటికే మధురవాడలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా మైదానం ఉంది. అయితే తాజాగా మధురవాడ సర్వేనెంబర్ 175 /4 లో విఎమ్ఆర్డిఏ కు మూడు ఎకరాల స్థలం ఉంది. అయితే అక్కడ పది కోట్ల రూపాయల వ్యయంతో అవుట్ డోర్ క్రీడా సముదాయాన్ని నిర్మించనున్నారు.నగరంలోని రెండు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి కూడా బీజం పడింది. పెందుర్తి మండలం చీమలపల్లి, ఎండాడ వద్ద వీటి నిర్మాణం చేపడుతున్నారు. దాదాపు 13 కోట్ల రూపాయల వ్యయంతో వీటి నిర్మాణం పూర్తి చేయనున్నారు అనకాపల్లి జోనల్ కార్యాలయం పునరుద్ధరణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అదనపు గదుల నిర్మాణంతో పాటు వాణిజ్య దుకాణాలను నిర్మిస్తున్నారు. ఇందుకుగాను ఐదు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

అభివృద్ధి పరుగుసాధారణంగా టిడిపి అధికారంలో ఉంటే విశాఖ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అనే ముద్ర ఉంది. అయితే ఇప్పుడు జరుగుతోంది అదే. నగరంలో లీక్ వ్యూ లేఅవుట్ నుంచి నగరంపాలెం మీదుగా వాంబే కాలనీ వైపు దాదాపు 8 కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణం చేపడుతున్నారు. అనకాపల్లి జిల్లా గొల్లల పాలెం ఆర్సి లేఅవుట్ నుంచి అమృతపురం రోడ్డు వరకు 60 అడుగుల రోడ్డును 25 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నారు. లంకెలపాలెం నుంచి అస్కపల్లి రోడ్డును ముసిడివాడకు కలిపేలా 100 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నారు. దీనికిగాను దాదాపు 31 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మరోవైపు గండిగుండం నుంచి నిర్మించే రోడ్డు చింతపాలెం వద్ద అరకు మార్గాన్ని కలపనున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేసేందుకు గాను దీనిని నిర్మిస్తున్నారు. ఇందుకుగాను 44 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇలా చంద్రబాబు సర్కార్ వచ్చిన తర్వాత విశాఖ నగరంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ప్రజలు కూడా ప్రభుత్వం విషయంలో సానుకూలంగా ఉన్నారు. అభివృద్ధి పనులను స్వాగతిస్తున్నారు.

## ఆయుర్వేద బిజినెస్ లోకి రిలయన్స్

ముంబై, జూలై 31,

లయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఇప్పుడు ఆయుర్వేదంలోకి అడుగుపెట్టారు. రిలయన్స్ రిటైల్-లింక్డ్ బ్యూటీ ప్లాట్‌ఫామ్ 'తిరా' కొత్త బ్యూటీ బ్రాండ్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ పేరు పురవేద. ఈ బ్రాండ్ ఆయుర్వేదం ఆధారంగా రూపొందించారు. పురవేద నాలుగు విభిన్న శ్రేణులతో ప్రారంభమైంది. కంపెనీ ఈ చర్య బాబా రాందేవ్ కంపెనీ పతంజలితో సహా అనేక ఆయుర్వేద కంపెనీలతో పోటీపడుతుంది. ఈ బ్రాండ్ ద్వారా, తిరా వినియోగదారులకు ఉత్తమ సౌందర్య ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.తిరా సహ వ్యవస్థాపకురాలు, అఖా భక్తి మోడీ లాంచ్ సందర్భంగా మాట్లాడుతూ.. 'పురవేదను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఈ బ్రాండ్ భారతదేశ వారసత్వం, ఆవిష్కరణల మిశ్రమం. తిరాలో అందానికి అతీతంగా, స్వీయ సంరక్షణకు ప్రజలను ప్రేరేపించే బ్రాండ్‌లను ముందుకు తీసుకురావాలనుకుంటున్నాము. అని అన్నారు.పురవేద ఉత్పత్తులు సాంప్రదాయకమైనవి కానీ ఆధునిక పద్ధతిలో తయారు చేస్తారు. ఈ బ్రాండ్‌లో చర్మ సంరక్షణ , జుట్టు సంరక్షణ, శరీర సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. కంపెనీ మొత్తం 50 కంటే ఎక్కువ ఉత్పత్తులతో ప్రారంభమైంది. ఈ ఉత్పత్తులను నాలుగు వేర్వేరు శ్రేణులుగా విభజించారు. ఈ శ్రేణుల పేర్లు ధర, నియమం, సామ, ఉర్జా. వివిధ శ్రేణులలో వేర్వేరు పదార్థాలు ఉపయోగించారు. పురవేద ఉత్పత్తులను తిరా దుకాణాలు, తిరా వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు.రిలయన్స్ రిటైల్ 2023 సంవత్సరంలో తీరాను ప్రారంభించింది. తీరా భారతదేశంలోని 98% కంటే ఎక్కువ పిన్ కోడ్‌లకు డెలివరీ చేస్తుంది. దీనికి అనేక నగరాల్లో స్టోర్‌లు కూడా ఉన్నాయి. దీని ఉత్పత్తులను స్టోర్ నుండి లేదా తీరా వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు.

## వైకాపా తప్పులు బయటికి వస్తున్నాయి మంత్రి అనిత

అనకాపల్లి పీఎల్ పురం మార్కెట్ యార్డులో పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హోం మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. చైర్మన్ గా దేవర సత్యనారాయణ,వైస్ చైర్మన్ గా కంకిపాటి వెంకటేశ్వరరావు,డైరెక్టర్ల చేత హోం మంత్రి ప్రమాణస్వీకారం చేయించారు. పాలకవర్గాన్ని సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ దేవర సత్యనారాయణ అజాత శత్రువు. గత ఐదు సంవత్సరాలు మార్కెట్ యార్డులను నాశనం చేశారు. నేను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలోనే పాయకరావుపేటకు ప్రత్యేకంగా మార్కెట్ యార్డును తీసుకువచ్చాం. పాయకరావుపేట మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరోజ్,గుడామును ఏర్పాటు చేస్తాం. ఎన్డియే కూటమి పని చేసిన వారికి గుర్తింపు ఇస్తుంది. పాయకరావుపేట టిడిపి కంచుకోట. 44 వేల మెజార్టీతో గెలిపించారు. పాయకరావుపేటలో ఒకవైపు వ్యవసాయం రంగాన్ని అభివృద్ధి చేస్తూ, మరోవైపు పరిశ్రమలు వస్తున్నాయి. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు రానున్నాయి. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు. వైసిపీ నాయకులు చేసిన తప్పులు ఒక్కక్కటి బయటికి వస్తున్నాయని అన్నారు.

# తలనొప్పిగా మారుతున్న జగన్ పర్యటనలు

నెల్లూరు, జూలై 31

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాల పర్యటన పోలీసులకు తలనొప్పిగా మారింది. ఇటు అధికారంలో ఉన్న పార్టీ నుంచి వత్తిడి రావడంతో పర్యటనలపై ఆంక్షలు విధిస్తున్నారు. అయితే ఆంక్షలను వైసీపీ కార్యకర్తలు ఏ మాత్రం లెక్క చేయరనీ తెలుసు. ఎందుకంటే గతంలో గుంటూరు మిర్చియార్డు, తెనాలి, పొదిలి, రెంటపాళ్ల, చిత్తూరు జిల్లా బంగారు పాళ్యం పర్యటనల్లో పోలీసులకు అర్థమయింది. పోలీసులు బ్యారికేడ్లు పెట్టినా ఎవరూ లెక్క చేయడం లేదు. దీంతో పోలీసులు అదనపు బలగాలను మొహరించారు. అయినా వైఎస్ జగన్ పర్యటనలో పార్టీ కార్యకర్తలను అడ్డుకోలేకపోతుండటంతో పర్యటన తర్వాత వరస కేసులు నమోదు చేస్తున్నారు. అయినా కేసులకు భయపడటం లేదు. తాజాగా నెల్లూరు జిల్లా పర్యటన కూడా పోలీసులకు తలనొప్పిగా మారింది. జగన్ నెల్లూరు పర్యటనలపై ఆంక్షలు విధించారు. హెలిప్యాడ్ వద్దకు పది మందిని మాత్రమే అనుమతించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటివద్దకు జగన్ తో పాటు పదిహేను మందికి మాత్రమే అనుమతిచ్చారు. తొలుత జిల్లా జైలులో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైఎస్ జగన్ పరామర్శిస్తారు. జైలు వద్దకు జగన్ తో పాటు ముగ్గురిని మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. అయితే జగన్ పర్యటన సందర్భంగా తాము వైసీపీ కార్యకర్తలను అదుపు చేయలేమని వైసీపీ నేతలు చెబుతున్నారు. అయితే సెక్షన్ 30 యాక్ట్ అమలులో ఉందని పోలీసులు చెబుతున్నారు. దీంతో జగన్ నెల్లూరు పర్యటన టెన్షన్ మధ్య కొనసాగే అవకాశముందంటున్నారు.. జిల్లా నలుమూలల నుంచి పోలీసు బలగాలను నెల్లూరుకు దింపారు. జైలు పరిసర ప్రాంతాల్లోనూ, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి వద్ద పెద్దయెత్తున బలగాలను



దించేందుకు సిద్ధమవుతున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కేసులు పెడతామని పోలీసులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడికి కూడా నోటీసులు జారీ చేశారు. కానీ వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశముండటంతో ఉద్రిక్తతల మధ్య జగన్ పర్యటన కొనసాగే అవకాశముంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకే తాము ఆంక్షలు విధించామని పోలీసులు చెబుతున్నా, తమ నేత జిల్లా పర్యటనకు వస్తుంటే ఆంక్షలను విధించడమేంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ పర్యటన ఎలా మొదలయి.. ఎలా ముగుస్తుందన్నది ఉత్కంఠగా మారింది.

# యువతలో గుండెపోటులు ఎందుకు..

హైదరాబాద్, జూలై 31,

ఇటీవల ఉప్పల్‌లో ఓ యువకుడు బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీనికి కారణం అతడికి సడన్ కార్డియాక్ అరెస్ట్ కావడమే. సికింద్రాబాద్‌కు చెందిన 24ఏళ్ల యువకుడు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ఇటీవల గుండెపోటుతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇక్కడా గుండెపోటే కారణం. ఇలా ఇటీవల చాలామంది యువకులు ముఖ్యంగా 30 ఏళ్లలోపే గుండెపోటుకు గురవుతున్నారు. వీటన్నిటికీ కారణాలేంటి? ఈ యువత గుండెకు ఏమైంది. అంత వీక్‌గా మనోళ్లు ఉన్నారా? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశం కానున్నాయి.తమ దగ్గరికి వచ్చే గుండె జబ్బు బాధితుల్లో యువకులే ఎక్కువగా ఉంటున్నారని హృద్రోగ నిపుణులు కూడా చెబుతున్నారు. ఒకప్పుడు 50, 60 ఏళ్ల వయసు దాటిన వారిలోనే కనిపించే గుండె జబ్బులు.. ఇప్పుడు 20-30 ఏళ్ల వయసు వారిలోనూ చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తున్నారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడడం, కండరాల వాపు వంటి వాటితో పాటు అంతకుముందు కుటుంబంలో ఎవరికో ఒకరికి ఈ జబ్బులు ఉంటేఈ పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. చిన్నప్పటి నుంచే జంక్ ఫుడ్‌ను అధిక మొత్తంలో తీసుకుంటుండటం వల్ల కొవ్వు శాతం పెరిగి గుండె స్పందనల్లో తేడాలొస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొందరికి పుట్టుకతోనే గుండె జబ్బులు వస్తాయంటున్నారు. ఇక మాదక ద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం చేసే వారిలోనూ గుండె సమస్యలొచ్చే ముప్పు అధికమని అంటున్నారు. అందుకే 25 ఏళ్లు దాటినప్పటి నుంచే గుండె ఆరోగ్యాన్ని తెలిపే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.చిన్న వయసులోనే క్రీడాకారులు ఇలాంటి ఆకస్మిక మరణానికి గురైతే హెచ్‌సీఎం-హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి కారణం అయి ఉంటుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారిలో గుండె కండరాలు లావుగా ఉంటాయి. ఇది వంశపారంపర్యంగా వచ్చి ఉంటుంది. వ్యాయామం చేసే సమయంలో గుండె నిమిషానికి 210 సార్లకంటే ఎక్కువగా కొట్టుకోవడం ద్వారా దాని చలనం ఆగిపోయి.. రక్తప్రసరణ జరగకుండా చనిపోతారు. యువకుల్లోనే ఇలాంటివి కనిపిస్తాయి. అథ్లెట్లు, క్రీడాకారులు కొన్ని రకాల స్టెరాయిడ్లు వినియోగించినా కండరాలు అధికంగా సంకోచ వ్యాకోచాలకు గురై ఒక దశలో ఆగిపోయి చనిపోతారు. వ్యాయామానికి ముందు యువకులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. తల్లిదండ్రులకు ఇతర రక్తసంబంధీకులకు గుండెజబ్బులు ఉంటే వారు జాగ్రత్తలు తీసుకోవాలి.అలాగే మధుమేహం, అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి, కొవ్వు పేరుకుపోయి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. షుగర్ ఉంటే 2 నుంచి 3 రెట్లు ఎక్కువ ముప్పు ఉంటుంది. కొవిడ్ వైరస్ గుండె కండరాలకు వాపు కలిగించవచ్చు. ఇది కూడా గుండె పోటు ప్రమాదాన్ని పెంచవచ్చు. యువతలో గుండెపోటు నివారించడానికి పండ్లు, కూరగాయలు, చేపలు, చికెన్, తృణధాన్యాల వంటి ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు డాక్టర్లు. రోజూ ఎక్సర్‌సైజులు చేయాలని సూచిస్తున్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు నడుస్తూనో.. వ్యాయామం చేస్తూనో.. గుండెనొప్పితో కుప్పకూలిపోతున్నారు. కార్డియాక్ అరెస్టు కావడమే ఇలాంటి ఘటనలకు కారణం.రక్తనాళాల్లో బ్లాక్‌లు ఉన్నా.. ముందే గుర్తించకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఆహారం ఊపిరితిత్తులకు చేరడం వల్ల రక్తనాళాల్లో అడ్డుపడి మృత్యువాత పడతారు. స్టెరాయిడ్లు వాడకూడదు. చిన్న వ్యాయామాలకైనా.. పరిగెత్తినా అలసటగా ఉంటే వెంటనే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. సడన్ స్ట్రోక్ వచ్చే వారిలో సగం మంది ఆస్పత్రికి చేరకుండానే మరణిస్తున్నారు. గుండెపోటు వచ్చిన తొలి గంటను గోల్డెన్ అవర్ అంటారు.. అప్పుడు తక్షణ చికిత్స అందిస్తే బాధితుడి కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేయడం ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలంటున్నారు వైద్యులు.



# తలసరి ఆదాయంలో కర్ణాటక టాప్

బెంగళూరు జూలై 30

భారతదేశంలో ఇప్పుడు తలసరి ఆదాయం ఎంత ఉందో కేంద్ర ప్రభుత్వం లెక్కలు వెల్లడించింది. అలాగే, గత పదేళ్లలో మన దేశంలో ప్రజల సగటు ఆదాయం ఎంత పెరిగిందో కూడా తెలిపింది. అయితే, ఈ పెరుగుదల అన్ని రాష్ట్రాల్లో ఒకేలా లేదు. కొన్ని రాష్ట్రాలు బాగా ముందున్నాయి.. మరికొన్ని వెనుకబడ్డాయి. అసలు తలసరి ఆదాయం అంటే ఏంటి? ఏ రాష్ట్రం ఎంత ముందుందో వివరంగా తెలుసుకుందాం. భారతదేశ సగటు తలసరి ఆదాయం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,14,710కి చేరింది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో ఈ విషయాన్ని ప్రకటించారు. పదేళ్ల క్రితం అంటే 2014-15లో ఇది రూ.72,805 మాత్రమే. అంటే పదేళ్లలో రూ.41,905 పెరిగింది. అయితే, అన్ని రాష్ట్రాల్లో ఈ ఆదాయం ఒకేలా పెరగలేదు. ఆర్థికాభివృద్ధిలో తేడాలు, వివిధ రంగాల పనితీరు, ప్రభుత్వ విధానాల వల్ల ఈ మార్పులు ఉన్నాయని పంకజ్ చౌదరి వివరించారు.నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ ఇచ్చిన లెక్కల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరానికి తలసరి ఆదాయంలో కర్ణాటక ముందుంది. కర్ణాటకలో తలసరి ఆదాయం రూ.2,04,605. ఆ తర్వాత తమిళనాడు రూ.1,96,309తో రెండో స్థానంలో నిలిచింది. తలసరి ఆదాయంలో ముందున్న టాప్ 10 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు వరుసగా కర్ణాటక రూ.2,04,605, తమిళనాడు రూ.1,96,309, హర్యానా రూ.1,94,285, తెలంగాణ రూ.1,87,912, మహారాష్ట్ర రూ. 1,76,678, హిమాచల్ ప్రదేశ్ రూ.1,63,465, ఉత్తరాఖండ్ రూ.1,58,819, పుదుచ్చేరి రూ.1,55,533, ఆంధ్రప్రదేశ్ రూ.1,41,609, పంజాబ్ రూ.1,35,356లుగా ఉన్నాయి.తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ భారతదేశంలో తమిళనాడు రెండో అత్యధిక తలసరి ఆదాయాన్ని సాధించిందని చెప్పారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నాయకత్వంలో పరిశ్రమలు, విద్య రంగాల్లో వచ్చిన అభివృద్ధి వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. డీఎంకే ప్రభుత్వం వచ్చిన తర్వాత 2020-21లో రూ.1.43 లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం 2024-25 నాటికి రూ.1.96 లక్షలకు పెరిగిందని ఆయన వివరించారు. తమిళనాడు సగటు వృద్ధి రేటు గత నాలుగు సంవత్సరాల్లో 8.15శాతం ఉంది. ఇది అంతకు ముందు ఉన్న 4.42శాతం కంటే దాదాపు రెట్టింపు అని అన్నారు.తలసరి ఆదాయంలో తెలంగాణ నాలుగో స్థానానికి పడిపోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకప్పుడు టాప్ 3లో నిలిచిన తెలంగాణ, ఇప్పుడు హర్యానా కంటే వెనుకబడి, కర్ణాటక, తమిళనాడుల కంటే గణనీయంగా వెనుకబడింది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన రాజకీయ మార్పులు, ఆర్థిక విధానాలు, వివిధ రంగాల పనితీరు ఈ ర్యాంకింగ్‌పై ప్రభావం చూపించి ఉండవచ్చని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ తగ్గుదలకు గల కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి, తలసరి ఆదాయాన్ని తిరిగి పెంచేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# అరచేతిలో గ్రేటర్ హైదరాబాద్

హైదరాబాద్, జూలై 31

హైదరాబాద్ నగర పౌరులకు శుభవార్త. జీహెచ్ఎంసీ త్వరలో 'ఒక నగరం.. ఒక వెబ్‌సైట్.. ఒక మొబైల్ యాప్' నినాదంతో కొత్త డిజిటల్ వేదికను ప్రారంభించనుంది. దీని ద్వారా ఇంట్లో నుంచే మొబైల్ ఫోన్ ద్వారా అన్ని పౌర సేవలు పొందవచ్చు, ఫిర్యాదులు చేయవచ్చు. ఫోన్ నంబర్‌తో లాగిన్ అయి ఆస్తిపన్ను, జనన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు వంటి వివరాలను చూసుకోవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న సేవల్లోని లోపాలను సరిచేస్తూ, మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే ఈ కొత్త వేదిక లక్ష్యమని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.హైదరాబాద నగరవాసులకు గుడ్‌న్యూస్. ఇక నుంచి ఇంటి నుంచే పలు రకాల పౌర సేవలు పొందవచ్చు. పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు 'ఒక నగరం.. ఒక వెబ్‌సైట్.. ఒక మొబైల్ యాప్' నినాదంతో సరికొత్త డిజిటల్ వేదికను జీహెచ్ఎంసీ త్వరలో ప్రారంభించనుంది. దీని ద్వారా ప్రజలు జీహెచ్ఎంసీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే తమ మొబైల్ ఫోన్ ద్వారా అన్ని పౌర సేవలను పొందవచ్చు, సమస్యలపై ఫిర్యాదులు కూడా చేయవచ్చు.వినియోగదారులు తమ ఫోన్ నంబర్‌తో లాగిన్ అవ్వడం ద్వారా ఆ నంబర్‌కు అనుసంధానించబడిన అన్ని వివరాలు ఒకేచోట చూసుకోవచ్చు. వీటిలో ఆస్తిపన్ను, ఇంటి నిర్మాణ అనుమతులు, పెంపుడు జంతువుల లైసెన్స్, జనన ధ్రువీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్స్,గుత్తేదారుల కాంట్రాక్టులకు సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్లు, క్రీడలకు సంబంధించిన సభ్యత్వాలు వంటివి ఉంటాయి. అవసరమైనప్పుడు ఈ వివరాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కొన్ని రకాల సేవలకు ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా అందుబాటులోకి వస్తాయి. ఫిర్యాదుల పరిష్కారం కోసం సమీకృత కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.ప్రస్తుతం జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తిపన్ను దరఖాస్తులన్నీ డిజిటలైజ్ అయ్యాయి. జీహెచ్ఎంసీ వెబ్‌సైట్, మైజీహెచ్ఎంసీ మొబైల్ యాప్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. అయితే, ఈ సేవల్లో కొన్ని పరిమితులు, లోపాలు ఉన్నాయని, అవి పూర్తిస్థాయిలో ప్రజలకు ఉపయోగపడటం లేదని గుర్తించారు. ఈ లోపాలను సరిచేసి, మరిన్ని అదనపు ఫీచర్లతో కొత్త వేదికను తీసుకురావాలని కమిషనర్ కర్ణన్ నిర్ణయించారు. వినియోగదారులకు ఫోన్ నంబర్‌తో ప్రత్యేక ఖాతా ఉండేలా, వారికి సంబంధించిన సర్టిఫికెట్లు, రసీదులు కనిపించేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని ఆయన సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్)ని ఆదేశించారు.

# సిగాచీ పరిశ్రమ అడగడుగునా నిర్లక్ష్యం

మెదక్, జూలై 31,

సంగారెడ్డి జిల్లాలో జరిగిన సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో యాభై ఆరు మంది కార్మికులు చనిపోయారు. ఇందులో 46 మంది కార్మికులకు సంబంధించిన మృతదేహాలు, అవశేషాలు దొరకగా, మరో ఎనిమిది మందికి సంబంధించిన ఆనవాళ్లు కూడా లభించలేదు. సిగాచీ పరిశ్రమ యాజమాన్యంతో పాటు ప్రభుత్వం కూడా ఆ ఎనిమిది మంది చనిపోయి ఉంటారని ప్రకటించింది. అయితే సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే కాకుండా ఉత్తర్ ప్రదేశ్, బీహార్, ఒడిశాకు చెందిన కార్మికులు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాదస్థలాన్ని సందర్శించి మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని కోరారు.అందుకు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం కూడా అంగీకరించి తాము కోటి రూపాయలు మృతి చెందిన వారి కుటుంబాలకు చెల్లిస్తామని, గాయపడిన వారికి ఉచితంగా తమ పరిశ్రమ తరుపున వైద్యసాయం అందిస్తామని చెప్పింది. అయితే ఇప్పటి వరకూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం కోటి రూపాయల పరిహారం చెల్లించలేదు. అయితే కొందరికి మాత్రం పదిహేను లక్షల రూపాయలు మాత్రం ఇచ్చి చేతులు దులుపుకుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆచూకీ లభించని ఎనిమిది మందికి సంబంధించిన వారికి డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదు. ప్రమాదం జరిగి నెల రోజులవుతున్నా ఇంతవరకూ పరిహారం చెల్లించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మృతి చెందిన కార్మిక కుటుంబాలను ఇటు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోవడం లేదని, అటు ప్రభుత్వం కూడా ప్రమాదం జరిగి ఇన్ని రోజులవుతుండటంతో దాని ఊసే మరిచిపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై ఏర్పాటయిన నిపుణుల కమిటీ ఇప్పటి వరకూ ప్రభుత్వానికి నివేదిక అందచేయలేదు. ప్రమాదానికి గల కారణం పాత మిషనరీ అని కార్మికులు చెబుతున్నప్పటికీ ఇప్పటి వరకూ సిగాచీ పరిశ్రమ యాజమాన్యానికి సంబంధించి ఈ ఘటనలో ఎవరినీ అరెస్ట్ చేయకపోవడంపై విపక్షాలు సయితం ప్రశ్నిస్తున్నాయి. పైగా మృతి చెందిన కార్మికుల కుటుంబాలలో కొందరికి పదిహేను లక్షలు ఇచ్చి వారిచేత అగ్రిమెంట్లపై సంతకం కూడా సిగాచీ పరిశ్రమ యాజమాన్యం పెట్టించుకుందని, దీనిపై ప్రభుత్వం స్పందించాలని కార్మికుల కుటుంబాలు కోరతున్నాయి. ప్రమాదంలో గాయపడిన వారు కోలుకుంటున్నారు. మూడు నెలల పాటు పరిశ్రమను మూసివేస్తున్నట్లు సిగాచీ పరిశ్రమ యాజమాన్యం ప్రకటించింది. అయితే గాయపడిన వారికి ఇంత వరకూ వారు కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తారన్న దానిపై కూడా యాజమాన్యం క్లారిటీ ఇవ్వలేదు. ప్రమాదం జరిగినప్పుడు మాత్రం హడావిడి చేసి తామే అంతా చూసుకుంటామన్న సిగాచీ పరిశ్రమ యాజమాన్యం తర్వాత మాత్రం ఏమీ పట్టించుకోవడం లేదన్నవిమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. యాజమాన్యం తప్పుకు కార్మికుల కుటుంబాలు బలవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకుని కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# అజారుద్దీన్ కే అవకాశం

హైదరాబాద్, జూలై 31



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది హాట్ టాఫిక్‌గా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో ఇక్కడ బైపోల్ రాగా.. అధికార కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయం ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యర్థి ఎంపికపై ఓ క్లారిటీ ఇచ్చారు. స్థానిక వ్యక్తికే టికెట్ ఇస్తామని ప్రకటించారు.ఈ ఉప ఎన్నికకు కాంగ్రెస్ నుంచి పలువురి పేర్లు చర్చల్లో ఉన్నాయి. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన భారత మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్ , దివంగత నేత పీజేఆర్ కూతురు విజయారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్, నాంపల్లి నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఫిరోజ్ ఖాన్ తదితరులు రేసులో ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్ మైనారిటీ ప్రతినిధులు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను కలిశారు. కేబినెట్‌లో మైనారిటీలకు ప్రాతినిధ్యం లేనందున.. కనీసం ఈ ఉప ఎన్నిక టికెట్‌ను తమ వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో వారు అజారుద్దీన్ పేరును బలంగా బలపరిచినట్లు సమాచారం.ఈ విజ్ఞప్తిని పీసీసీ చీఫ్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా.. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్ వైపే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లు సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తున్నట్లు తెలిసింది. అభ్యర్థిగా అజారుద్దీన్ పేరును ఫిక్స్ అయ్యారని.. అధికారికంగా ప్రకటించటం ఒక్కటే మిగిలి ఉందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. కాగా, ఈ నిర్ణయంపై ఫిరోజ్ ఖాన్ అసహనం వ్యక్తం చేశారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన.. గెలిచే వారికే అవకాశం ఇవ్వాలని అన్నారు. స్థానికులకే టికెట్ ఇస్తామనటం సరికాదన్నారు. రాహుల్, ప్రియాంక ఎక్కడ్నుంచి ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఓసారి తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు.కాగా, ఈ ఉప ఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలాన్ని చూపించడానికి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇది ఒక బలమైన సంకేతంగా కాంగ్రెస్ భావిస్తుంది. ఈ ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనుందని.. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. బీజేపీ సైతం జూబ్లీహిల్స్ బైపోల్‌లో విజయం సాధించి సత్తా చాటాలని ఉవ్విలూరుతోంది.

# ఆపరేషన్ మహాదేవ్ పేరే ఎందుకు...

శ్రీనగర్, జూలై 30,

పచ్చగా ఉన్న జమ్ము కాశ్మీర్లో కొద్ది నెలల క్రితం పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు దారుణానికి పాల్పడ్డారు. విచక్షణారహితంగా కాల్పులు చేపట్టి మన దేశ పౌరులను చంపేశారు. శ్వేతసౌదంలాగా వెలిగిపోతున్న కాశ్మీర్ రాష్ట్రంలో నెత్తుటి ఏర్లను పారించారు. ఈ ఘటన ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులు మొత్తం పాకిస్తాన్ ప్రేరేపిత ముష్కర మూకలని భారత ప్రభుత్వానికి ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా తెలిసింది. దీంతో భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్తాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాద తాండాలను నేలమట్టం చేసింది. అయినప్పటికీ పహల్గాం దాడుల్లో పాల్గొన్నవారు సేఫ్ గా ఉండడం భారత భద్రతా దళాలకు ఏమాత్రం సంతృప్తి ఇవ్వలేదు.అప్పటినుంచి అదును కోసం ఎదురుచూస్తున్న భారత భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టాయి. పహల్గాం దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను మట్టుపెట్టాయి. ఈ ఆపరేషన్ కు భారత భద్రత దళాలు మహదేవ్ అని పేరు పెట్టాయి. భద్రతా దళాలు చేసిన దాడిలో పహాల్గాం ఘటనకు సూత్రధారి, లష్కరే తోయిబా కమాండర్ హాసీం ముసా, మరో ఇద్దరు ఉగ్రవాదులు ఈ ఘటనలో కన్నుమూశారు.. ఆపరేషన్ మహాదేవ్ లో చీనార్ కార్ప్స్, 24 రాష్ట్రీయ రైఫిల్స్, 4 పారా స్పెషల్ ఫోర్సెస్ పాల్గొన్నాయి. గడచిన రెండు వారాలుగా ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. దాచిగాం నేషనల్ పార్క్ పరిసర ప్రాంతంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు మన భద్రత దళాలకు తెలిసింది. అక్కడ ఉన్న సంచార జాతుల వారు కూడా ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు అడవిలో దట్టమైన చెట్ల కింద తవ్విన ఒక గుహాలో తలదాచుకున్నట్టు సమాచారం. పక్కా సమాచారంతో భద్రతా దళాలు వారిని చుట్టుముట్టి.. ఒక్కసారిగా మట్టు పెట్టాయి.. ఈ దాడిలో లష్కరేతోయిబా, జై షే మహమ్మద్ ఉగ్రవాద గ్రూప్లకు చెందిన ఏడు మంది ముష్కరులను భద్రతా దళాలు అంతం చేశాయి. అయితే ఆపరేషన్ మహదేవ్ ఆగిపోలేదని.. ఇంకా కొనసాగుతూనే ఉంటుందని భద్రతా దళాలు చెబుతున్నాయి.దాచి గాం సమీపంలో మహదేవ్ అనే పర్వతం ఉంటుంది. అందువల్లే ఈ ఆపరేషన్ కు మహదేవ్ అని పేరు పెట్టారు. ఇక ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతం జబర్వన్, మహదేవ్ పర్వతాల మధ్య ఉంది. అందువల్లే ఈ ఆపరేషన్ కు ఆ పేరు పెట్టారు. ఇక్కడ మహదేవ్ పర్వతంలో శివుడు నడయాడాడని.. అందువల్లే ఈ పర్వతం మహిమాన్వితమైనదని స్థానికులు చెబుతుంటారు. ఇక్కడి దట్టమైన అడవిలో శివుడు తపస్సు చేశాడని.. దానికి సంబంధించిన ఆడవాళ్లు కూడా ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటారు.

టెర్రరిస్టులను పట్టించిన చైనా ఫోన్ టెర్రరిస్టులను పట్టించిన ౨-82 అల్ట్రాసెట్ శాటిలైట్ ఫోన్‌లు మనదేశం దశాబ్దమున్నర కిందటే నిషేధించింది. 2020 గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత చైనీస్ టెలికాం సంస్థలైన హువాయ్, జిఇ ఉత్పత్తులపై నిషేధం విధించింది. భారత వైర్‌లెస్ టెలిగ్రాఫీ యాక్ట్, 1933 సెక్షన్ 6, ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ సెక్షన్ 20 ప్రకారం అమలులోకి వచ్చింది. ఎందుకంటే ఈ ఫోన్‌లు చైనాకు చెందిన టియాంటాంగ్-1 శాటిలైట్ నెట్‌వర్క్‌తో రహస్య కమ్యూనికేషన్‌కోసం అనుసంధానం చేయబడ్డాయి.

# బీసి రిజర్వేషన్లు... ఓవర్ టూ ఢిల్లీ

హైదరాబాద్, జూలై 31

రేపటి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభావితం చేసే బీసీ రిజర్వేషన్ పైనే అందరి దృష్టి కేంద్రీకరించబడి ఉంది. ఈ విషయంలో ఏ పార్టీ ఏవిధంగా స్పందిస్తున్నారు అనే విషయాలపై బీసీ వర్గాలు సునిశితంగా పరిశీలిస్తున్నారు. అయితే

ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఏవిధంగా స్పందించాలని విషయంలో కొన్ని రాజకీయ పక్షాలు ఇంకా మల్లగుల్లపడుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదానికి పంపింది. అయితే ఈ విషయంలో బిల్లుకు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ అనుకూలంగా లేనట్లు కనిపిస్తున్న తరుణంలో రాష్ట్రపతి ఆమోదముద్ర కు సమయం పడే అవకాశముంది. దీంతో ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసి గవర్నర్ కు పంపి తమ చిత్తశుద్ధి చాటుకున్నారు. అయితే బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకం కాదని ఒకవైపు ప్రకటిస్తూనే, మరోవైపు ఈబీసీ రిజర్వేషన్ల బిల్లులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించినందుకు బీజేపీ అడ్డుతగులున్నట్లు స్పష్టమౌతుంది. అయితే ఈ బిల్లు విషయంలో బిఆర్ఎస్ పార్టీ మాత్రం ఇంకా డైలమాలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఎలాగైనా బీజేపీ ఈ బిల్లు సమర్థించదని తెలిసి కూడా కాంగ్రెస్ బిల్లు ప్రవేశపెట్టిందని, ఆ పార్టీకి రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ అధినాయకులు విమర్శలకు పరిమితమయ్యారు.అయితే కేసీఆర్ కూతురు కవితక్క మాత్రం ఈ బిల్లును స్వాగతిస్తూ, సంబరాలు చేసుకోవడంతో తన రాజకీయ పరిణతిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన విధిని తాను నిర్వర్తించిందని, బిల్లు ను సమర్థిస్తూ ప్రకటన చేయడంలో తప్పేమీ లేదని ఆమె తన వైఖరి స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా బీసీ లకు మద్దతుగా బిల్లు ఆమోదిస్తే దాన్ని వ్యతిరేకించడం వారి నుంచి పార్టీ దూరం కావడమేనని ఆమె భావించినట్లున్నారు. అందుకే ఎలాంటి భేషజాలు లేకుండా సమర్థించారు. ఎలాగోలా ఈ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోవడం తెలుసుకున్న కవిత, ఈ విషయంలో పార్టీ తీసుకున్న స్టాండ్ కు వ్యతిరేకంగా స్పష్టమైన ప్రకటన చేస్తూ కేటీఆర్ కన్నా తనకు రాజకీయాలపై ఎక్కువ అవగాహన ఉందని మరోసారి చాటి చెప్పారు. కానీ ఈ విషయంలో బిఆర్ఎస్ మాత్రం ఏవిధంగా స్పందించాలని మీమాంసలో కొట్టుమిట్టాడుతునే ఉన్నారు.అయితే స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపుగా మరో అడుగు ముందుకు వేసేందుకు సిద్ధమైంది. బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు కొంత సమయం పట్టినా, ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదముద్ర వేసేందుకు తాత్సారం చేసినా తమ పార్టీ మాత్రం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కు అనుగుణంగా బీసీ అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చి రంగంలోకి దింపుతామని ఇదివరకే ప్రకటించడం బిఆర్ఎస్ నేతలకు మింగుడుపడడం లేదు. కనీసం బిల్లు విషయం పక్కనబెట్టి తమ పార్టీ కూడా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించేందుకు సైతం అధైర్యం చేయడం లేదు. ఈ విషయంలో పార్టీ జిల్లా, మండల స్థాయి బీసీ నాయకులు పార్టీ నేతలపై ఒత్తిడి తెస్తున్నా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వాన్ని కోల్పోయి, ఎంపీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలుచుకోలేక, ఎంఎల్సీకి పోటీ కూడా చేయలేని పరిస్థితుల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మరోవైపు ట్యాపింగ్, కార్ రేస్, కాళేశ్వరం తో పాటు మరెన్నో కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న ఈ సమయంలో కనీసం కిందిస్థాయి కేడర్ ను నిలుపుకునేందుకు అవకాశమున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో త అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాల్లో భాగంగా కార్యక్రమాలు రూపకల్పన చేసుకుంటున్నారు. కానీ ప్రధానమైన బీసీ నినాదం స్తానిక ఎన్నికలను ప్రభావితం చేస్తుందని, ఈ విషయంలో తాము పార్టీ పరంగా 42 శాతం లేక ఇంకా ఎక్కువగా రిజర్వేషన్ బీసీలకు ఇస్తామని ప్రకించే విషయంలో ఆ పార్టీ నేతలు సంశయిస్తున్నారు. బీసీ లను మోసం చేసేందుకు కాంగ్రెస్ బీసీ బిల్లు, ఆర్డినెన్స్ చేస్తున్నారని విమర్శలకే పరిమితమవుతున్నారు.నామినేటెడ్ పదవుల్లో కూడా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే బీసీ నాయకులకు పెద్దపీట వేసేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొన్ని నియోజకవర్గాల్లో ఓసీ స్థానాలకు కేటాయించిన నామినేటెడ్ పదవులను బీసీ లకుకేటాయించే విషయంలో ముందుచూపు ప్రదర్శించింది. రాష్ట్రంలో నిర్ణయాత్మకమైన ఓటు కలిగి ఉన్న బీసీ లకు ప్రాధాన్యత ఇచ్చే విషయంలో కాంగ్రెస్ వడివడిగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో ఇంటిపోరుతో ఇబ్బందులు పడుతున్న బిఆర్ఎస్ భవితవ్యంపై ఆ పార్టీలోని నాయకులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎవ్వరూ తగ్గేదేలే అన్నట్లున్నారు..! బిల్లు ఆమోదం కోసం ఎందాకైనా వెళ్తామంటోంది తెలంగాణ ప్రభుత్వం. రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆగస్ట్ 5 నుంచి 7 వరకు ఢిల్లీ వేదికగా రేవంత్ బృందం కార్యాచరణ అమలు చేయనుంది. సామ-దాన-భేద దండోపాయం ద్వారా బీసీ రిజర్వేషన్లను సాధిస్తామంటున్నారు ప్రభుత్వ పెద్దలు.మీరేంటి బీసీల కోసం పోరాడేది.. అసలు పోరాటమంటే ఏంటో చూపిస్తామంటోంది బీఆర్ఎస్. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రపతిని కలుస్తామంటున్నారు కారుపార్టీ నేతలు. ఢిల్లీ రావాలని కేసీఆర్‌ను నేతలు కోరగా.. సరే వెళ్లి కలుద్దామని చెప్పినట్లు తెలుస్తోంది. ఆతర్వాత కూడా ఫలితం లేకపోతే.. మున్ముందు ఇంకాస్త దూకుడుగా ముందుకెళ్తామంటున్నారు నేతలు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలాడుతోందని.. దమ్ముంటే కార్పొరేషన్ చైర్మన్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.ఇటు బీజేపీ నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు. అది ః అ బిల్లు కాదు.. ముస్లిం రిజర్వేషన్ బిల్లు అంటున్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేషన్లను తొలగిస్తేనే బిల్లుకు మద్దతిస్తామంటున్నారు.ఎమ్మెల్సీ కవిత సైతం బీసీ బిల్లు సాధన కోసం పోరుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న ఆర్డినెన్స్ అంశంపై ప్రభుత్వం సుప్రీంకోర్టు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు కవిత.మొత్తంగా? ఓవర్ టు ఢిల్లీ అంటున్నాయి తెలంగాణలోని పొలిటికల్ పార్టీలు. మరి పార్టీల ఒత్తిడితో కేంద్రం దిగొస్తుందా..? బిల్లుకు ఆమోదం తెలుపుతుందా..? అన్నది చూడాలి.

==============================

# ఆదానీ ప్రాజెక్టులు రద్దు..

విజయనగరం, జూలై 31

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కు అప్పగించిన రెండు ప్రధాన పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్టులను రద్దు చేసింది. స్థానిక వివాదాలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య సరిహద్దు సమస్యలు ఈ నిర్ణయానికి కారణమయ్యాయని తెలుస్తోంది. గత ప్రభుత్వం అనుమతులు ఇచ్చినా, ప్రస్తుత పరిస్థితి రెండు ప్రాజెక్టుల పురోగతికి అడ్డంకిగా నిలిచిందని పేర్కొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం దిగ్గజ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్‌నకు కట్టబెట్టిన రెండు పవర్ ప్రాజెక్టులను రద్దు చేసింది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కు అనుమతులు ఇచ్చిన రెండు పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్టులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మన్యం పార్వతీపురం జిల్లాలోని కురుకుట్టిలో 1,200 మెగావాట్లు, కర్రివలసలో 1,000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్ కేంద్రాల ప్రాజెక్టులను స్థానిక సమస్యల కారణంగా రద్దు చేయాలని అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కోరింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ఈ ప్రాజెక్టులకు అనుమతులు లభించాయి. అయితే, ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య సరిహద్దు వివాదాల కారణంగా ఈ ప్రాజెక్టులను రద్దు చేయాలని అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కోరినట్లు తెలుస్తోంది. 'స్థానిక సమస్యల కారణంగా ఈ ప్రాజెక్టులను రద్దు చేయాలని ఏజీఈఎల్ ప్రభుత్వానికి లేఖ రాసింది. వివిధ వాటాదారులతో సంప్రదించిన తర్వాత, ప్రభుత్వం 1200 మెగావాట్ల కురుకుట్టి, 1000 మెగావాట్ల కర్రివలస పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్టులను రద్దు చేయడానికి ఉత్తర్వులు జారీ చేసింది.' అని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.అదానీ గ్రీన్ సంస్థ ఈ రెండు ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు గతంలో అనుమతి పొందింది. 2022 జూన్ 29న అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టుల సాధ్యాసాధ్య నివేదికలను టీసీఈ లిమిటెడ్‌ను ఉపయోగించి ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ తయారు చేసింది. సర్వేలు, పరిశోధనలు, వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారీ బాధ్యతను అదానీ గ్రీన్ తీసుకుంది. అయితే సెప్టెంబర్ 12, 2024న ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య సరిహద్దు వివాదం తలెత్తిన కారణంగా ఈ రెండు ప్రాజెక్టులను రద్దు చేయాలని అదానీ సంస్థ అభ్యర్థించింది. కంపెనీ చెల్లించిన ఫెసిలిటేషన్ ఛార్జీలను తిరిగి చెల్లించాలని లేదా 1000 మెగావాట్ల పెదకోట, 600 మెగావాట్ల రైవాడ ఖూఖ ప్రాజెక్టులకు బదిలీ చేయాలని కోరింది. ఈ క్రమంలో పెదకోట, రైవాడ ప్రాజెక్టులను కూడా ఆదారీ కంపెనీకు కేటాయించారు.అదానీ సంస్థ రద్దు ప్రతిపాదనను జూలై 17న జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలిసమావేశంలో ఉంచారు. డెవలపర్ అభ్యర్థన మేరకు స్థానిక సమస్యల కారణంగా కురుకుట్టి, కర్రివలస ప్రాజెక్టులను రద్దు చేయడానికి అంగీకరించారు. అని ముఖ్య కార్యదర్శి విజయానంద్ తెలిపారు. స్థానిక సమస్యల కారణంగా ఈ ప్రాజెక్టులు రద్దు చేయాలని అదానీ గ్రీన్ లేఖ రాసిన క్రమంలో రద్దు చేసినట్లు చెప్పారు.


# ఏళ్ల వయస్సులో బర్న్ అవుట్

హైదరాబాద్, జూలై 30,

ఆర్థిక ఒత్తిడి, కుటుంబ సంరక్షణ విధులు మరియు కెరీర్ డిమాండ్లు 30 ఏళ్ళలో బర్న్అవుట్ కు కారణమవుతున్నాయి. ఈ 'శాండ్విచ్ జనరేషన్' పెరుగుతున్న ఆత్మహత్య రేటును ఎదుర్కొంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు."ఒక వ్యక్తి ఎదుర్కొంటున్న అనేక ఒత్తిళ్లలో డిప్రెషన్ ఒకటి కావచ్చు, కానీ డిప్రెషన్ తో బాధపడని వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉంది" అని అన్నారు. " 30 ఏళ్ళ వయస్సులో ఉన్నవారు తీవ్రమైన భావోద్వేగ ఒత్తిడికి గురవుతారు. వారు బహుళ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుంది. కెరీర్లు, పిల్లలు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, ఆర్థిక అవసరాలను నిర్వహించాల్సి ఉంటుంది.పిల్లల పెంపకం, కుటుంబ సంబంధాలు మరియు వృద్ధుల సంరక్షణ 30 ఏళ్ళ వయస్సు వారిలో మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. సమాజ ఆకాంక్షలను చేరుకోవాలనే ఒత్తిడి ఒంటరితనాన్ని పెంచుతుంది. చేరుకోని జీవిత లక్ష్యాల నుండి నిరాశ వైఫల్య భావనలను సృష్టిస్తుందని మానసిక వైద్యుడు డాక్టర్ డేవిడ్ టియో వివరించారు. సోషల్ మీడియాలో ఇతరులతో జీవితాలను పోల్చడం వల్ల ఒత్తిడి పెరుగుతుందని, వెనుకబడిపోయామనే భావన కలుగుతుందని ఆయన అన్నారు.నెరవేరని లక్ష్యాలు, కలలు వైఫల్యం లేదా నిస్సహాయతకు దారితీస్తాయి. అలాగే, ఈ క్లిష్టమైన జీవిత దశలో శారీరక ఆరోగ్య సమస్యలు మరియు కొత్త మానసిక ఆరోగ్య పరిస్థితులు తరచుగా ఉద్భవిస్తాయి. ఈ ఆందోళన భారత్ సహా ప్రపంచదేశాల్లో 30 నుంచి 44 ఏళ్ల మధ్య వయసున్న అందరూ ఎదుర్కొంటున్నారు. భారతీయుల్లో కూడా 30ల వయస్సులో ఉన్నవారు ఆత్మహత్యల ముప్పును ఎదుర్కొంటున్నారని తాజా గణాంకాలు చెబుతున్నాయి. 2022 లో ఆత్మహత్య చేసుకున్నవారిలో 18-30 సంవత్సరాల వయస్సు గలవారు 35% ఉన్నారు. 30-45 సంవత్సరాల వయస్సు గలవారు 32% ఉన్నారు. మొత్తం ఆత్మహత్య మరణాల్లో 67 శాతం ఈ వయసు వారే కావడం గమనార్హంభారతదేశంలో ఆత్మహత్యలు 2021 లో 1,64,033 నుండి 2022 లో 1,70,924 కు పెరిగాయని ఎన్సిఆర్బి డేటా తెలిపింది. జాతీయ సగటుతో పోలిస్తే నగరాల్లో ఆత్మహత్యల రేటు ఎక్కువగా ఉంది.


# ముద్రా పేరుతో మాయ...

కరీంనగర్, జూలై 31,

ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ తిప్పనేని రామదాసప్పను తెలంగాణ సీఐడీ అధికారులు అమరావతిలో అరెస్టు చేశారు. రైతులు, నిరుద్యోగులు,రోజువారీ కూలీలను లక్ష్యంగా చేసుకుని ఉద్యోగాలు, అధిక వడ్డీల పేరుతో 2 మంది బాధితుల నుంచి రూ.140 కోట్లు వసూలు చేసిన కేసులో రామదాసప్పతో పాటు ఆయన కుమారుడు తిప్పేనేని సాయి కిరణ్‌ను హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు.సీఐడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 2 వేల మార్కెటింగ్ మేనేజర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నిందితులు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. ఆ ప్రకటనలు చూసిన పలువురు నిరుద్యోగులు రెండు రాష్ట్రాలకు చెందిన పలువురు బాధితులు వారిని సంప్రదించారు. వారి బలహీనతను అసరా చేసుకున్న నిందితలు వారి వద్ద పెద్ద మొత్తాల్లో నగదు వసూలు చేశారు. అనంతరం వారికి ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పి రైతుల నుంచి పెట్టుబడులకు ఉసికొల్పారు. వారినుంచి పెట్టుబడులు తేకుంటే మీ జీతం నుంచి తీసుకుంటానని, సర్టిఫికెట్లు ఇవ్వనని వేధించాడు. ఈ విషయమై తెలంగాణ, ఏపీలలో పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగాఈ విషయమై తీగలాగితే పెద్ద డొంక కదిలింది. ఉద్యోగాలు, అధిక వడ్డీల పేరుతో కోట్లు కొల్లగొట్టినట్లు తేలడంతో కేసును సీఐడీకి అప్పగించారు. విచారణ జరిపిన సీఐడీ ఇద్దరినీ అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించింది.కేంద్రప్రభుత్వ ప్రధాన మంత్రి ముద్ర యోజన పేరుతో రామదాసప్ప నాయుడు సహకార సంఘాన్ని స్థాపించాడు. ఇది ప్రభుత్వ సంస్థ అని నమ్మించాడు. ఈ సంఘంలో పెట్టుబడి పెడితే డిపాజిట్లపై అధిక వడ్డీని ఇస్తానని, సభ్యులుగా చేరిన వారికి శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను ఇస్తానని హామీ ఇచ్చాడు. సొసైటీని త్వరలో ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకుగా మారుస్తామని కూడా అతను చెప్పాడు. ఈ హామీలు, ముఖ్యంగా వార్తపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల్లో 2,000 'ప్రభుత్వ మార్కెటింగ్ సూపర్‌వైజర్' ఉద్యోగాలను ఇస్తామని మభ్య పెట్టాడు. దీనికోసం1,600 మంది ఉద్యోగులను నియమించుకున్నాడు. ఆ సమయంలో వారి ఒరిజనల్ సర్టిఫికెట్లను కూడా తీసుకున్నారు.బాధితులను వాటా మూలధనం , పెట్టుబడి బాండ్లను కొనుగోలు చేసే నెపంతో డబ్బు డిపాజిట్ చేయమని కోరారు.ఇక రైతులు, చిన్నవ్యాపారుల నుంచి డిపాజిట్లు సేకరించాలని మార్కెటింగ్ సూపర్‌వైజర్లుగా నియమించబడిన ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. డిపాజిట్ లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైన ఫలితంగా ఉద్యోగుల జీతాల నుండి కోతలు విధించారు. అయితే ఉద్యోగం నచ్చక రాజీనామా చేసిన వారికి వారి సర్టిఫికెట్లు, రిటర్న్‌లను ఇవ్వడానికి నిరాకరించారు. కాగా ప్రజల నుండి వసూలు చేసిన పెద్ద మొత్తాలను ఆంధ్రప్రదేశ్‌లోని లిమిటెడ్ ద్వారా పారిశ్రామిక ప్లాట్లను కొనుగోలు చేయడానికి మళ్లించారని దర్యాప్తులో తేలింది. మోసపూరిత సొసైటీ సుమారు 330 శాఖలను తెరిచి 2,000 మందికి పైగా బాధితులను మోసం చేసిందని భావిస్తున్నారు.కాగా బాధితుల ఫిర్యాదుతో తెలంగాణ అంతటా నల్లకుంట, కాచిగూడ, గంభీరావుపేట, రామాయంపేట, దుబ్బాక, వేములవాడ, అచ్చంపేట, ఆత్మకూర్ సహా వివిధ పోలీస్ స్టేషన్లలో నిందితులపై కేసులు నమోదయ్యాయి. ఐపీసీ సెక్షన్లు 406 (నేరపూరిత నమ్మక ద్రోహం), 420 (మోసం), 506 (నేరపూరిత బెదిరింపు), 409 (ప్రభుత్వ ఉద్యోగి లేదా బ్యాంకర్ ద్వారా నేరపూరిత నమ్మక ద్రోహం), మరియు తెలంగాణ ఆర్థిక సంస్థల డిపాజిట్ల రక్షణ చట్టం, 1999 లోని సంబంధిత నిబంధనల కింద నమోదు చేశారు. కాగా. సేకరించిన నిధులను ఎక్కడికి తరలించారు. ఇతర లబ్ధిదారులు ఎవరు? అనే కోణంలో సీఐడీ దర్యాప్తు జరుపుతోంది

# ఫ్యూచర్ సిటీకి గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు

హైదరాబాద్, జూలై 31,

తెలంగాణలో 'ఫ్యూచర్‌సిటీ'కి అనుసంధానంగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం ప్రారంభం కానుంది. ఓఆర్‌ఆర్ నుండి ఆర్‌ఆర్‌ఆర్ వరకు 41.5 కిలోమీటర్ల ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డును రెండు దశల్లో నిర్మిస్తారు. మొత్తం రూ.4,621 కోట్లతో నిర్మించే ఈ రోడ్డు వల్ల మహేశ్వరం, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. 100 మీటర్ల వెడల్పు, మెట్రో కోసం రిజర్వ్ చేసిన స్థలం దీని ప్రత్యేకతలు. ఈ ప్రాజెక్టుతో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ సౌత్ పార్ట్‌లో దాదాపు 30 వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని నిర్మిస్తున్నారు. అందులో భాగంగా ఔటర్ రింగు రోడ్డు.. రీజినల్ రింగు రోడ్డును కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ రహదారికి తాజాగా మార్గం సుగమమైంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్‌ఆర్) సమీపంలోని రావిర్యాల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగంలోని ఆమనగల్లు వరకు నిర్మించనున్న ఈ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు ఖరారయ్యాయి. దీనికి 'రతన్ టాటా రోడ్డు' అని నామకరణం చేయడం విశేషంఈ మొత్తం 41.5 కిలోమీటర్ల రహదారిని రెండు దశల్లో నిర్మించనున్నారు. మొదటి దశలో రావిర్యాలలోని టాటా ఇంటర్‌ఛేంజ్ నుంచి మీర్‌ఖాన్‌పేట వరకు 19.20 కిలోమీటర్లు నిర్మిస్తారు. రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్ల మేర నిర్మిస్తారు. హెచ్‌ఎండీఏ టెండర్లను ఖరారు చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 'ఫ్యూచర్‌సిటీ' ప్రాజెక్టుకు ఈ రహదారి కీలక అనుసంధానం కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌లో మరో అత్యాధునిక వ్యాపార, వాణిజ్య కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లోని ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. స్కిల్స్ యూనివర్సిటీకి కూడా ఈ రోడ్డు అనుసంధానం కావడం అదనపు ప్రయోజనంనిర్మాణ వ్యయం మొ?త్తం రూ. 4,030 కోట్లు కాగా.. 1,003 ఎకరాల భూసేకరణ కోసం రూ. 591 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డులో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలు ప్రత్యేకతలు చేర్చారు. రహదారిని మొత్తం 100 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం 3+3 వరుసల రహదారిగా నిర్మాణం చేపడుతున్నారు. భవిష్యత్తులో అవసరమైతే దీన్ని 4+4 వరుసలకు విస్తరించవచ్చు. రహదారి మధ్యలో 20 మీటర్ల స్థలాన్ని మెట్రో లేదా రైల్వే ప్రాజెక్టుల కోసం రిజర్వ్ చేశారు. మూడు లైన్ల సర్వీస్ రోడ్డుతో పాటు 2 మీటర్ల గ్రీన్‌బెల్ట్, 3 మీటర్ల సైకిల్ ట్రాక్, 2 మీటర్ల ఫుట్‌పాత్, 2 మీటర్ల యుటిలిటీ కారిడార్‌ను కూడా నిర్మిస్తున్నారు.ఓఆర్‌ఆర్-ఆర్‌ఆర్‌ఆర్ మధ్య మొత్తం 11 గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను నిర్మించాలని ప్రభుత్వం గతంలో ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా రావిర్యాల-ఆమనగల్లు రహదారి నిర్మాణానికి అడుగులు పడటం మొదటి విజయం. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు, లక్షలు, కోట్లలో ఉండగా.. రేడియల్ రోడ్డు అందుబాటులోకి వస్తే ధరలు మరింత పెరగనున్నాయి.

# వస్తానంటున్న... రాజాసింగ్

హైదరాబాద్, జూలై 31

ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి వార్తల్లో నిలిచిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా స్వామిజీలను దర్శించుకుంటున్నారు. ఈ రోజు శంఖేశ్వర్ భవన్‌లో కొలువైన పూజ్య ఆచార్య శ్రీ సూరీశ్వర్జీ మహారాజ్ ను దర్శించుకున్నారు. అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాష్ట్ర-సంత్ శ్రీ లలితప్రభ జీ, శ్రీ



చంద్రప్రభ జీని సైతం దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. వీరి ఆశీర్వాదంతో సమాజం, దేశ సేవ చేయాలనే తన సంకల్పానికి మరింత శక్తి లభిస్తుందన్నారు. ఈ వివరాలను రాజాసింగ్ తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేశారు. అయితే.. రాజాసింగ్ వరుసగా స్వామిజీలను కలిసి ఆశీర్వాదాలు తీసుకుంటుండడం హాట్ టాపిక్ గా మారింది. బీజేపీకి రాజీనామా చేసిన తర్వాత ఆయన ఏ పార్టీలోనూ ఇంత వరకు చేరలేదు. భవిష్యత్ కార్యాచరణపై ఆయన త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తారని.. ఈ నేపథ్యంలోనే స్వామిజీలను కలిసి ఆశీర్వాదాలు తీసుకుంటున్నారన్న చర్చ సాగుతోంది. 2014, 18, 23 ఎన్నికల్లో బీజేపీ నుంచి గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల బరిలో దిగిన రాజాసింగ్ హ్యాట్రిక్ విజయాలు అందుకున్నారు. 2018-23 మధ్య ఆయన ఓ సారి పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఓ వర్గంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న విమర్శల నేపథ్యంలో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే.. గత అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. సస్పెన్షన్ ఎత్తివేసి మళ్లీ గోషామహల్ నుంచి పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించింది బీజేపీ. ఆ ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. బీజేపీ నుంచి 2023లో తెలంగాణలో గెలిచిన ఎమ్మెల్యేలందరిలో రాజాసింగ్ మాత్రమే పార్టీలో సీనియర్. అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలిచింది కూడా ఆయనే. ఈ నేపథ్యంలో బీజేపీ శాసనసభా పక్ష నేత పదవి తనకు ఖాయమని రాజాసింగ్ భావించారు. కానీ పార్టీ హైకమాండ్ మాత్రం మహేశ్వరరెడ్డికి అవకాశం ఇచ్చింది. అనంతరం వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ఎంపీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగాలని ఆశించారు. కానీ మాధవిలతను అక్కడి నుంచి పోటీకి దించింది బీజేపీ హైకమాండ్. ఈ రెండు విషయాల్లో తీవ్ర మనస్థాపానికి గురైన రాజాసింగ్.. పార్టీ పెద్దలను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తూ వచ్చారు.ముఖ్యంగా రాష్ట్రంలో అగ్రనేతలు అని చెప్పుకునే వారే పార్టీ ఎదగకపోవడానికి కారణమని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో పార్టీ అధ్యక్షుడిగా రామ్ చందర్ రావును నియమించిన రోజే ఆయన రాజీనామా చేశారు. అయితే.. పార్టీ రాష్ట్ర నేతలపై దుమ్మెత్తి పోస్తున్న రాజాసింగ్.. మోదీ, అమిత్ షాలపై మాత్రం పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. దీంతో ఆయన మళ్లీ బీజేపీలోకి ఎంట్రి ఇచ్చే అవకాశం ఉందన్న చర్చ కూడా సాగుతోంది.

======================

# ఏళ్ల వయస్సులో బర్న్ అవుట్

హైదరాబాద్, జూలై 31

ఆర్థిక ఒత్తిడి, కుటుంబ సంరక్షణ విధులు మరియు కెరీర్ డిమాండ్లు 30 ఏళ్ళలో బర్న్అవుట్ కు కారణమవుతున్నాయి. ఈ 'శాండ్విచ్ జనరేషన్' పెరుగుతున్న ఆత్మహత్య రేటును ఎదుర్కొంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు."ఒక వ్యక్తి ఎదుర్కొంటున్న అనేక ఒత్తిళ్లలో డిప్రెషన్ ఒకటి కావచ్చు, కానీ డిప్రెషన్ తో బాధపడని వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉంది" అని అన్నారు. " 30 ఏళ్ళ వయస్సులో ఉన్నవారు తీవ్రమైన భావోద్వేగ ఒత్తిడికి గురవుతారు. వారు బహుళ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుంది. కెరీర్లు, పిల్లలు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, ఆర్థిక అవసరాలను నిర్వహించాల్సి ఉంటుంది.పిల్లల పెంపకం, కుటుంబ సంబంధాలు మరియు వృద్ధుల సంరక్షణ 30 ఏళ్ళ వయస్సు వారిలో మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. సమాజ ఆకాంక్షలను చేరుకోవాలనే ఒత్తిడి ఒంటరితనాన్ని పెంచుతుంది. చేరుకోని జీవిత లక్ష్యాల నుండి నిరాశ వైఫల్య భావనలను సృష్టిస్తుందని మానసిక వైద్యుడు డాక్టర్ డేవిడ్ టియో వివరించారు. సోషల్ మీడియాలో ఇతరులతో జీవితాలను పోల్చడం వల్ల ఒత్తిడి పెరుగుతుందని, వెనుకబడిపోయామనే భావన కలుగుతుందని ఆయన అన్నారు.నెరవేరని లక్ష్యాలు, కలలు వైఫల్యం లేదా నిస్సహాయతకు దారితీస్తాయి. అలాగే, ఈ క్లిష్టమైన జీవిత దశలో శారీరక ఆరోగ్య సమస్యలు మరియు కొత్త మానసిక ఆరోగ్య పరిస్థితులు తరచుగా ఉద్భవిస్తాయి. ఈ ఆందోళన భారత్ సహా ప్రపంచదేశాల్లో 30 నుంచి 44 ఏళ్ల మధ్య వయసున్న అందరూ ఎదుర్కొంటున్నారు. భారతీయుల్లో కూడా 30ల వయస్సులో ఉన్నవారు ఆత్మహత్యల ముప్పును ఎదుర్కొంటున్నారని తాజా గణాంకాలు చెబుతున్నాయి. 2022 లో ఆత్మహత్య చేసుకున్నవారిలో 18-30 సంవత్సరాల వయస్సు గలవారు 35% ఉన్నారు. 30-45 సంవత్సరాల వయస్సు గలవారు 32% ఉన్నారు. మొత్తం ఆత్మహత్య మరణాల్లో 67 శాతం ఈ వయసు వారే కావడం గమనార్హంభారతదేశంలో ఆత్మహత్యలు 2021 లో 1,64,033 నుండి 2022 లో 1,70,924 కు పెరిగాయని ఎన్సిఆర్బి డేటా తెలిపింది. జాతీయ సగటుతో పోలిస్తే నగరాల్లో ఆత్మహత్యల రేటు ఎక్కువగా ఉంది. కుటుంబ సమస్యలు (31.7%), అనారోగ్యం (18.4%), వివాహ సమస్యలు (4.8%) ఆత్మహత్యలకు సగానికి పైగా కారణమయ్యాయి. బాధితుల్లో 71.8 శాతం మంది పురుషులు ఉన్నారు. తమిళనాడులో అత్యధిక సామూహిక ఆత్మహత్యలు నమోదు కాగా, ఆ తర్వాత రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఉన్నాయి.సింగపూర్ లో 2024లో 30-39 ఏళ్ల మధ్య వయసున్న 75 మంది ఆత్మహత్యలు చేసుకోగా, 2023లో 66 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఏ వయసు వారికైనా ఇదే అత్యధికం. ఈ పెద్దలు ప్రత్యేకమైన ఒత్తిళ్లను ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు. వీరికి అస్థిరమైన ఉద్యోగాలు, కుటుంబ సమస్యలు మరియు మానసిక అనారోగ్య సమస్యలు ఉన్నాయి. ఆత్మహత్యలకు సాధారణంగా నిరాశ లేదా డిప్రెషన్ మాత్రమే కారణం కాదని మనస్తత్వ శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. డిప్రెషన్ తో పాటు పలు ఇతర కారకాల కలయిక వల్ల ఆత్మహత్య భావన సంభవిస్తుందని భావిస్తున్నారు. "అన్ని ఆత్మహత్యలకు డిప్రెషన్ కారణమని తరచుగా భావిస్తారు, కాని ఆత్మహత్య తరచుగా అనేక అంశాలు మరియు జీవిత పరిస్థితుల పరస్పర చర్య వల్ల సంభవిస్తుంది" అని నిపుణులు వివరిస్తున్నారు.

# ఫామ్ హౌస్ లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు మంత్రాంగం

హైదరాబాద్, జూలై 30,

ప్రస్తుతం రాష్ట్రంలో వేడి వేడిగా జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఫామ్ హౌస్ లో కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు కీలక భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా రాజకీయ పరిణామాలపై వీరిమధ్య సుదీర్ఘమైన చర్చ జరుగుతున్నట్లు తెలిసింది. ప్రధానంగా మూడు అంశాలతో పాటు మరికొన్ని అంశాలపై వీరు సుదీర్ఘంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.బీసీ రిజర్వేషన్ కు సంబంధించి పార్టీ ఒక స్పష్టమైన విధానం అవలంభించాలని, వీటికి సంబంధించి ఇదివరకే అన్ని పార్టీలు తమ అనుకూలతను స్పష్టం చేశాయి. బీఆర్ఎస్ మాత్రం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో మద్దతు పలికినా, ఒకవేళ బిల్లుకు రాష్ట్రపతి, ఆర్డినెన్స్ పై గవర్నర్ ఆమోదం ముద్ర వేయకున్నా, పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ ప్రకటించిన నేపథ్యంలో, పార్టీ కూడా అదే విధానం అవలంభించకుంటే పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందనే విషయమై చేర్చినట్లు తెలుస్తోంది.అలాగే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉన్నందున, ఈ ఎన్నికలకు ఏవిధంగా శ్రేణులను సమాయత్తం చేయాలనే విషయంపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కవితను జైలు నుంచి విడిపించేందుకు అవసరమైతే పార్టీని, బీజేపీలో విలీనం చేయాలని అనుకున్నట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టడం అనే అంశం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.తెలంగాణ జాగృతి కార్యక్రమాలతో కవిత దూకుడు ప్రదర్శిస్తున్న ఈ తరుణంలో పార్టీ ఏవిధంగా వ్యవహరించడం, కవిత కార్యకలాపాలతో పార్టీకి ఎంతవరకు లాభం, నష్టం అనే విషయాలపై కూడా చర్చ జరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కొన్ని విషయాలపై కవిత పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్న తీరు కూడా పార్టీలో చర్చ జరుతున్న సందర్భంగా కేసీఆర్ ఏవిధంగా స్పందించి నిర్ణయాలు తీసుకుంటారో ఈ భేటీలో నిర్ణయం జరుగుతుందని భావిస్తున్నారు.

# శాకాహారుల పులస - చికెన్ కన్నా వెరీ కాస్ట్లీ - తింటే సూపర్? టేస్టీ..





ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (భారత శక్తి)జూలై 31:మార్కెట్?లో బోడ కాకరకు మంచి గిరాకీ, కిలో రూ.200-350 పలుకుతున్న వైనం, బోడకాకరతో పలు ఆరోగ్య ప్రయోజనాలు.తెలుగు రాష్ట్రాల్లో బోడ కాకర (ఆగాకర) గురించి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఇది అన్ని కూరగాయల్లా ఏడాదంతా దొరకదు. పులస చేప మాదిరి ప్రత్యేక సీజన్?లోనే దొరుకుతుంది. ఈ సీజన్ (జులై, ఆగస్టు)? వచ్చిందంటే చాలు మార్కెట్?లోకి వెళ్లి వీటిని కొనుగోలు చేస్తుంటారు. ప్రస్తుతం వీటి ధర చికెట్? కంటే ఎక్కువగా ఉండటం విశేషం. అసలు బోడకాకర కాయకు ఎందుకంత డిమాండ్?? వాటిలో ఉండే పోషకాలేంటి? అంత ధర ఉన్నప్పటికీ ప్రజలు కొనుగోలు చేసేందుకు ఎందుకు ఆసక్తి చూపుతున్నారు? తదితర విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.ఏడాదిలో రెండు నెలలు మాత్రమే పండే బోడ కాకర కాయలు మార్కెట్?లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం వాటి సీజన్? రావడంతో ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. సూర్యాపేట పట్టణంలోకి ఇప్పుడిప్పుడే వాటిని అమ్మేందుకు తీసుకువస్తున్నారు. వీటి ధర కిలో రూ.200-350 వరకూ పలుకుతోంది. సీజన్?లో ఒక్కసారైనా వీటిని తినేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తారు.ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి : బోడ కాకరను ఎక్కువగా ఆదిలాబాద్, ప్రాంతాల్లో సాగు చేస్తుంటారు. స్థానికంగా ఎక్కడా ఈ పంట సాగు చేపట్టరు. పట్టణాల్లో డిమాండ్ ఉండటం వల్ల వ్యాపారులు ఆయా ప్రాంతాల నుంచి దిగుమతి చేస్తున్నారు. ఎక్కువగా నిర్మల్ ప్రాంతంలో రైతులు ఈ పంటను పండిస్తారు. నెల పదిహేను రోజులు వ్యాపారులు వీటిని మార్కెట్లలో విక్రయించి లాభాలను ఆర్జిస్తుంటారు.

బోడ కాకరకాయలు యాంటి ఇన్ఫ్లమేటరీ, యాంటి మైక్రోబయల్ గుణాలు కలిగి ఉంటాయి. వీటితో ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు, చెవి నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. కంటితో పాటు పక్షవాతం, వాపు లాంటి అనారోగ్య సమస్యలను నివారిస్తాయి. శిశువు ఎదుగుదలకు ఇది ఉపయుక్తంగా ఉంటుంది. గర్భిణులకు మంచి ఫుడ్?. కనీసం వారానికి రెండుసార్లు తింటే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు

చంద్రపూర్ నుంచి బోడ కాకరగాయలను తీసుకొస్తున్నాను. రోజుకు 25 కిలోల వరకు అమ్ముతున్నాను. ప్రస్తుతం మార్కెట్?లో ఈ కూరగాయలకు డిమాండ్ ఉండటంతో చాలా మంది వీటిని కొనుగోలు చేసేందుకు ముందుకొస్తున్నారు. ధర అధికంగా ఉన్నప్పటికీ వెనకాడటం లేదు.

బోడకాకర కూర ఆరోగ్య ప్రయోజనాలు :సీజనల్?గా లభించే కాయగూరలు, పండ్లలో చాలా ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అలాంటి వాటిలో బోడకాకర కూడా ఒకటి. మరి దీనివల్ల కలిగే లాభాలేంటో చూద్దామా...

బోడ కాకరకాయలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు కూడా ఎక్కువే.

పీచు(ఫైబర్?) అధిక మొత్తంలో ఉంటుంది. దీన్ని ఆహారంలో చేర్చుకుంటే జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది.

బోడకాకరను తింటే రక్తపోటు(బీపీ) నియంత్రణలో ఉంటుంది.

దీనిలోని యాంటీలిపిడ్ పెరోక్సిడేటివ్ సమ్మేళనాలు

ధమనుల ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి.ఈ కాయల్లోని యాంటీ అలర్జిక్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు వైరల్ ఇన్ఫెక్షన్లను అడ్డుకుంటాయి.

వీటిని తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

తక్కువ కెలొరీలుండే కూరగాయ బోడ కాకర. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు దీన్ని తమ ఆహారంలో భాగంగా చేర్చుకోవచ్చు.

ఇది శరీరానికి కావాల్సిన తేమను కూడా అందిస్తుంది.దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లెవనాయిడ్స్ ఫ్రీ రాడికల్స్‌ను అడ్డుకుంటాయి.ఇది కాలేయాన్ని రక్షించి, శరీరంలో కొవ్వు పేరుకు పోకుండా చూస్తుంది.ఇందులోని కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉపయోగపడతాయి.ఇవి రక్తంలోని చక్కర స్థాయిలను క్రమబద్ధీకరిస్తాయి. కాబట్టి మధుమేహులు కూడా వీటిని తీసుకోవచ్చు.మలబద్ధకం ఉన్నవారు దీన్ని ఆహారంలో భాగంగా చేర్చుకుంటే ఆ ఇబ్బంది క్రమంగా తగ్గిపోతుంది.

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో( భారత శక్తి)జూలై 31:నిర్మల్ జిల్లా బైంసా ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం పంపిణిలో కేంద్ర ప్రభుత్వానిదే పెద్ద వాటా అని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సూరలోక గార్డెన్ లో లబ్ధిదారులకు కొత్త రేషన్ పంపిణి చేసిన సందర్భంగా మాట్లాడారు.రేషన్ బియ్యం కోసం కిలోకు 40 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత పాలకులు 10సంవత్సరాల పాటు రేషన్ కార్డు లు ఇవ్వక పోవడం తో పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించడం మంచి పరిణామం అన్నారు.నా హయాంలో నియోజకవర్గం లో 17 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు అందించడం సంతోషంగా ఉందన్నారు.కార్డుల పంపిణి ప్రక్రియ నిరంతరాయంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎం. పి. డి. వో. సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# పాత ఇండ్ల కూల్చివేతకు అధికారుల నిర్లక్ష్యం..





ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 31:నిర్మల్ జిల్లా భైంసా మండల%శీ% దేగాం గ్రామంలో బస్టాండ్ ముందర హైవే రోడ్డు పక్కనే ఉన్న రోడ్డున వెళ్లే ఎంతోమంది దానిని చూసి ఇంకా కూల్చలేదే అని చెప్తున్నారు. మొన్ననే కుబీర్ మండల కుప్టి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం కూలి నలుగురు విద్యార్థులు గాయాల పాలయ్యారు. అయినా కూడా అధికారులలో చలనం రావడం లేదు. స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కాలం చెల్లిన పాత ఇళ్లను కూల్చివేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనం బయటపడింది. భైంసా మండలంలోని దేగాం గ్రామంలో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. స్థానికంగా అనేక పాత ఇండ్లు ప్రమాదకర స్థితిలో ఉన్నా, అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారు.ప్రభుత్వం తరపున మున్సిపల్, రెవెన్యూ శాఖలు ఉమ్మడిగా చట్టపరమైన ప్రక్రియ ద్వారా పాత, ప్రమాదకర నిర్మాణాలను తొలగించాల్సిన బాధ్యత ఉన్నా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయంలో మండల ఎంపీడీవో, ఎమ్మార్వో లాంటి కీలక అధికారులు స్థానిక పరిస్థితిని చూసి కూడా చూస్తోన్నట్టే వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.దేగాం గ్రామంలో ఓ పాత ఇల్లు పూర్తిగా వినియోగానికి నిస్సారమైన స్థితిలో ఉన్నా, ఇప్పటివరకు కూల్చివేత జరగలేదు. వర్షాకాలంలో ఇలాంటి నిర్మాణాలు మరింత ప్రమాదానికి గురిచేయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్రామంలోని ఓ వృద్ధ మహిళ మాట్లాడుతూ, “పక్కనే ఉన్న పాత ఇల్లు ఏ మినిట్లో అయినా కూలిపోవచ్చు. పిల్లలు బయట ఆడుకోవాలన్నా భయంగా ఉంది. అధికారులు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు” అని ఆవేదన వ్యక్తం చేసింది.ప్రజల శ్రేయస్సు కోసం తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపైనా ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ, ఫీల్డ్ స్థాయిలో ఆదేశాల అమలు లేకుండా పోతోంది. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై స్పందించి వెంటనే చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఈ తరహా నిర్లక్ష్యం కొనసాగితే, రానున్న రోజుల్లో ఊహించని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం..

కామారెడ్డి(భారత శక్తి ప్రతినిధి) జులై 31: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే మదన్ మోహన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, విభాగాధిపతులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ హౌసింగ్ పథకం అమలు, గ్రామీణ పారిశుద్ధ్య సమస్యలు, మిషన్ భగీరథ పనుల పురోగతి తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి గ్రామ పంచాయతీలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మిషన్ భగీరథ పథకం కింద గ్రామాలకు నీటి సరఫరా సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలకు నీటి తాకిడి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్క అధికారితో ప్రత్యేకంగా చర్చిస్తూ, నియోజకవర్గ అభివృద్ధిలో తమ పాత్రను బాధ్యతగా నిర్వర్తించాలని కోరారు.ఈ సమావేశంలో ఆర్డీవో, డీఎల్పీఓ, ఎంపీడీఓ, (ఈఈ), ఎమ్మార్వోలు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఏఈఈ), పంచాయతీ సెక్రటరీలు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.





# అరుదైన ఏ నెగటివ్ బ్లడ్ రక్తదానం చేసిన రక్తదాతలు..





సూర్యాపేట జిల్లా బ్యూరో(భారత శక్తి) జూలై 31:హుజూర్ నగర్ పట్టణంలోని సింధు హస్పటల్ లో నేరేడుచర్ల కి చెందిన నకిరేకంటి ప్రసాద్ అనే వ్యక్తి కి సర్జరీ నిమ్మితం రెండు యూనిట్ల ఏ నెగటివ్ రక్తం అత్యవసరంగా కావాలని నగేష్ జనచైతన్య ట్రస్ట్ సభ్యులకి తెలియచేయడంతో వెంటనే ట్రస్ట్ సభ్యులు స్పందించి ఏ నెగటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ లు అనిల్ మరియు సీతారాంపురం కి చెందిన రాజు లతో మాట్లాడి రెండు యూనిట్ల ఏ నెగటివ్ బ్లడ్ రక్తదానం చేపించడం జరిగింది.ఈ సందర్బంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యత,ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారినీ కాపాడుకోవచ్చు, కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం మనిషి కనీస ధర్మం. ఇది తెలుసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి రక్తదానం అనేది చాలా గొప్పవని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు,హుజూర్ నగర్ మరియు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మేము రక్తదానం చేస్తూ, చేపిస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, నవీన్, కాశి విశ్వనాథ్, కె సాయి, జయంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన రేషన్ కార్డులతో పేద ప్రజలకు ఆహార భద్రత -జిల్లా కలెక్టర్



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (భారత శక్తి)జూలై 31:ప్రభుత్వం

అందజేస్తున్న నూతన రేషన్ రేషన్ కార్డుల వల్ల పేద ప్రజలందరికీ ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు. తానూర్ మండలానికి గాను 1853 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 2575 రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ సంతోషకరమైన విషయం అని అన్నారు. పేదలకు ప్రతి నెలా బియ్యం అందిస్తున్నందుకు గానూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు.ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, ఇతర అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపొందించడంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి..



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై31:పచ్చదనం పెంపొందించడంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డి అన్నారు.వన మహోత్సవం ,100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా,గురువారం సూర్యాపేట స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రాంగణంలో ఆయన గురుకుల సొసైటీ ఫిఫ్త్ జోన్ జోనల్ ఆఫీసర్ ఎస్. విద్యా రాణి,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలంటూ సూచించారు.ఇప్పటి తరం విద్యార్థులు భవిష్యత్ పర్యావరణ రక్షకులు కావాలన్నారు.వన మహోత్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు కోసం విద్యార్థులు మొక్కలు నాటాలని కోరారు.విద్యార్థుల ఉత్సాహం,మొక్కలతో క్యాంపస్ కళకళలాడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవి విద్యాసాగర్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, టిపీఓ సోమయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, నర్సరీ ఇంచార్జ్ వసుంధర,ఉప ప్రిన్సిపల్ బి.యాదయ్య, జి. రమేష్, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, నరేష్, కృష్ణారెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీలు దిక్కు...

అదిలాబాద్, జూలై 31

బెజ్జంకి మండలంలో వరి నాట్లు ప్రారంభమైన వేళ కూలీల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. గతంలో గ్రామాల మహిళలు వరి నాట్లలో చురుకుగా పాల్గొనగా, ఇప్పుడు ఆ దృశ్యం కనిపించడం లేదు. దీంతో గత రెండుమూడేళ్లుగా రైతులు వలస కూలీలపై ఆధారపడుతున్నారు. మహారాష్ట్ర, గడ్చిరోలి, చంద్రాపూర్, బీహార్, చత్తీస్గఢ్, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి వలస కూలీలు వచ్చి వరి నాట్లు వేస్తున్నారు.గ్రామాల్లోని కొందరు రైతులు వీరికి పశువుల పాకలు, పాత ఇళ్ళలో వసతి కల్పిస్తున్నారు.

## కామ్రేడ్ పూనం లింగన్న పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తాం..



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 31:కామ్రేడ్ పూనెం లింగన్న ఆరో వర్ధంతి సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న నిరుపేద కుటుంబంలో జన్మించి పేద ప్రజల విముక్తి కోసం పోరుబాటలో ఒరిగిన పోరాట యోధుడని కొనియాడినారు.నేడు కేంద్రంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రభుత్వాలు మతం,కులం పేరుతో ప్రజలను విడదీస్తున్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించమని అడిగితే దేశద్రోహులని అర్బన్ నక్సలైట్లని ముద్రలు వేసిఎదురు కాల్పుల పేరుతో చంపి వేస్తు,ప్రజల జీవించే హక్కును హరించి వేస్తున్నారని, ఆదివాసుల హస నాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నారని ఆవేదన చెందారు. ప్రతి వస్తువుపై పన్నుల భారం వేయటం వలన మధ్యతరగతి నిరుపేదలందరూ అర్ధాకలితో అలమటిస్తున్నారని అన్నారు.కామ్రేడ్ లింగన్న ఆశయాలతో, ఉద్యమ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను నిర్మిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న,పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య,టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య, వాస పల్లయ్య, సయ్యద్ హుస్సేన్,గులాం హుస్సేన్, మోహన్,వెంకన్న, యాదగిరి,కరుణాకర్, పిఓడబ్ల్యూ నాయకులు పావని,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలి-జిల్లా కలెక్టర్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జూలై 31:విద్యార్థులు ప్రతి సబ్జెక్టు ఇష్టం తో చదివి మంచి మార్కులు తెచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాక్షించారు. గురువారం సూర్యాపేట మండలం టేకుమట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో,సిబ్బందితో మాట్లాడినారు..ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యతను, వ్యక్తులు చేసే వృత్తి ద్వారా సమాజంలో గుర్తింపు పొందుతారన్నారు.విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి భవిష్యత్తును రూపొందించడానికి పాఠశాల స్థాయి నుండే కష్టపడాలని తెలిపారు.విద్యార్థులకి తెలుగు, ఇంగ్లీష్ భాషలపై పట్టు సాధించాలని తెలిపారు.బోధనా పద్ధతులు,భాషా నైపుణ్యాలను పొందడంలో విద్యార్థుల పురోగతి సాధించాలని,విద్యార్థులు క్రమంగా మెరుగుపడుతున్నప్పటికీ, నెమ్మదిగా నేర్చుకునేవారికి అర్థం అయ్యేలా భోదించేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేయాలని, వారి ప్రాథమిక జ్ఞానాన్ని బలోపేతం చేయడానికి,వారి అభ్యాస ఫలితాలను పెంచడానికి అదనపు తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు..ఈ కార్యక్రమం లో డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు,తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ బాలకృష్ణ, ప్రధాన ఉపాధ్యాయులు పాపయ్య, ఉపాధ్యాయులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీలలో కనిపించని సేఫ్టీ..

మెదక్, జూలై 30,

ఫ్యా క్టరీలలో పనిచేసే కార్మికుల ప్రాణాలు గాల్లో దీపాలుగా తయారయ్యాయి. ఫ్యాక్టరీలలో తరచు ప్రమాదాలు జరగడం వల్ల కార్మికుల కు భద్రత కరువైంది. విధులకు వెళ్లిన కార్మికుడు క్షేమంగా ఇంటికి వచ్చేవరకు కుటుంబీ కులు టెన్షన్ తో ఎదురుచూసే పరిస్థితులు ఉన్నాయి. మేడ్చల్ లోని ఇండస్ట్రియల్ ఏరియాలో నెల రోజుల్లో రెండు ప్రమాదాలు జ రిగాయి. ప్రాణం నష్టం జరగకున్నప్పటికీ కా ర్మికులు తీవ్ర గాయాల పాలయ్యారు.నెల రోజుల క్రితం ఒక ఫ్యాక్టరీలో బాయిలర్ పేలి శ్రీనివాసరెడ్డి అనే కార్మికుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. తాజాగా ఎస్ ఆర్ హెచ్ రబ్బర్ ఫ్యాక్టరీలో పైపులు తయారు చేసే సమయంలో సేఫ్టీ వాల్ పనిచేయకపోవడం తో పేలుడు సంభవించింది. ఆ సమయంలో అక్కడ 20 మంది కార్మికులు పనిచేస్తున్నా రు. పేలుడు సంభవించడంతో పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. పేలుడు తీ వ్రతకు 150 మీటర్ల దూరంలో ఉన్న మరో కంపెనీ పాక్షికంగా దెబ్బతిన్నది. అదృష్టవశా త్తు ప్రాణ నష్టం జరగలేదు.కానీ ఫ్యాక్టరీ నిర్ల క్ష్యం బహిర్గతమైంది.

# సూర్యాపేట, కోదాడకు రెగ్యులర్ ఎ ఎల్ ఓ లను కేటాయించాలి..

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జూలై 31:సూర్యాపేట జిల్లాలో రెగ్యులర్ ఏఎల్ఓ లను సూర్యాపేట,కోదాడకు కేటాయించాలని, భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైములను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ, లేబర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి కి తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర,జిల్లా ప్రధాన కార్యదర్శిలు గంట నాగయ్య,దేశోజు మధు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో గత నాలుగు సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికుల క్లైములు అనేకం పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిష్కరించడంలో రెగ్యులర్ ఎ ఎల్ ఓ లు లేకపోవడంతో ఆలస్యం అవుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ,రాష్ట్ర లేబర్ అధికారులు రెగ్యులర్ ఏ ఎల్ వోను కేటాయించాలని కోరారు.2020 నుండి భవన నిర్మాణ కార్మికులు వివిధ క్లైముల కోసం అప్లై చేసుకున్నారు.అప్లై చేసుకొని సంవత్సరాలు కావొస్తున్న వాటిని పరిష్కరించడంలో ఆలస్యం అవుతుంది,దీనితో కార్మికులు డబ్బులు ఎప్పుడు పడతాయని ఎదురుచూస్తున్నారు. అనేకమంది వీటిపై సరిగా అవగాహన లేక లేబర్ ఆఫీసు కు రాలేక క్లైమ్ స్టేటస్ ను కూడా తెలుసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్దిష్టంగా సూర్యాపేట జిల్లాలో ఎన్ని క్లైములు పెండింగ్ లో ఉన్నావో వాటిని గుర్తించి ఆ వివరాలను ఆ ఆఫీసుల ముందు ప్రదర్శించాలి, కార్మికులకు తెలియజేయాలి, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని తెలియజేస్తున్నాము. పెండింగ్ లో ఉన్న క్లైమ్ లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా కొత్త లేబర్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారికి వారి కార్డులలో ఫోటోలు రావడం లేదు. క్లైములు అప్లై చేసుకున్న స్టేటస్ లో చూపించడం లేదు. బోర్డుకు నోడల్ ఆఫీసర్లు క్లైయిమ్ లను ఫార్వర్డ్ చేసి నెలలు కావస్తున్న వర్కర్ ఖాతాలో అమౌంటు జమ



కావడం లేదు. డిస్పాచ్డ్ అని చూయిస్తున్నవి. బోర్డుకు పంపిన క్లైమ్ లను తిరిగి సెంట్ బ్యాక్ చేస్తున్నారు. కార్మికులు ఇన్ టైం లో రెన్యువల్ చేసుకోకపోవడంతో కార్డ్స్ లాప్స్ అవుతున్నవి. కొత్త కార్డుకు అప్లై చేసుకుందామన్న, రెన్యువల్ చేసుకోవాలన్న సమస్యలు ఎదుర్కొంటున్నారు.ఈ విధంగా అనేక సమస్యలను కార్మికులు ఎదుర్కొంటున్నారు దీనితో వర్కర్స్ లేబర్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నారు. అనేక గందరగోళాలకు గురవుతున్నారు. తక్షణమే పై సమస్యలను పరిష్కరించడానికి సూర్యాపేట జిల్లాలో రెగ్యులర్ ఏ ఎల్ వో లు లేకపోవడంతో సమస్యలు పెండింగ్ లో ఉంటున్నాయి. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆలస్యం అవుతుంది. అనేక క్రైమ్ లు కూడా పెండింగ్ లో ఉంటున్నవి. రెగ్యులర్ ఏ ఎల్ ఓ లను కేటాయించడం వలన సత్వరమే సమస్యలు పరిష్కారం రావడానికి అవకాశం ఉన్నది. కావున పై సమస్యల పరిష్కారానికి లేబరాధికారులు చర్ల చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి. సైదులు, పురుషోత్తం, కళ్యాణ్, నాగరాజు, లింగమల్లు పి డి ఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ పాల్గొన్నారు .

# నారీశక్తి కార్యక్రమం పై పోలీసు అక్కలతో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల..



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (భారత శక్తి)జూలై 31:నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతి బుధవారం నిర్వహించే నారీశక్తి కార్యక్రమం పై జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా పోలీసుల తో ముఖాముఖీ సమావేశం ఏర్పాటు చేసి, వారి అనుభవాలు, సవాళ్లు, విజయాలపై చర్చించారు.

పోలీసు అక్కలతో ముఖాముఖీ

ఈ సమావేశంలో మహిళా సిబ్బంది కార్యక్రమం వల్ల కలిగిన సానుకూల మార్పులు గురించి పంచుకున్నారు. రిసెప్షన్ నుంచీ రెస్పాన్స్ దాకా వారు ఎంత ఎదిగారో, ఎలా ప్రాణాలు కాపాడారో వారు స్వయంగా వివరించారు.

మాటలు చెప్పిన అక్కలు... స్ఫూర్తిదాయకమైన అనుభవాలు

??? శ్రీలత %–% లక్ష్మణ చందా పోలీస్ స్టేషన్–

ఒకప్పుడు రిసెప్షన్ వరకే పరిమితమయ్యాం. నేడు నారీశక్తి వల్ల డయల్ 100, పెట్రోలింగ్ డ్యూటీలు చేస్తూ, ధైర్యంగా ముందుకు సాగుతున్నాం. లింగభేదం అడ్డంకి కాదని నిరూపించాం.

శివాని %–% నిర్మల్ వన్ టౌన్:

నారీ శక్తి మొదటి రోజే ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకున్నాను. మొదట భయపడ్డా... కానీ చివరికి ఓ ప్రాణాన్ని రక్షించగలిగాను. ఇదే నిజమైన పోలీసు మహిళగా నా పాత్రకు అర్థం.

రాజమణి %–% ముధోల్ పోలీస్ స్టేషన్:

రోడ్డు ప్రమాద సమయంలో వేగంగా స్పందించి గాయపడినవారిని హాస్పిటల్ తరలించాం. ఆ సంతృప్తి మాటల్లో చెప్పలేం.

సంధ్య సోన్ %–% మాజీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి:

ఇన్ఫోసిస్ ఉద్యోగం వదిలి పోలీస్ శాఖలో చేరాను. నారీశక్తి కార్యక్రమం వల్ల పోలీసు అక్కగా గుర్తింపు లభించింది. కార్పొరేట్ టైటిల్స్ కన్నా యూనిఫాం గొప్పదనిపించింది.

షహానో భాను %–% నర్సాపూర్:

నాకు ఎప్పుడూ భయం ఎక్కువ. కానీ ఇప్పుడు ధైర్యంగా వ్యవహరిస్తున్నాను. మఫ్టీలో ఉన్నా ప్రజలు నన్ను పోలీసుగా గుర్తించడం గర్వంగా ఉంది.

ఈ సందర్భంగా ఎస్పీ డా. జానకి షర్మిల మాట్లాడుతూ %–

%పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదు, అది సేవా ధర్మం. మహిళా సిబ్బంది కుటుంబ బాధ్యతలు మరియు ఉద్యోగ బాధ్యతలను సమతుల్యంగా నిర్వహిస్తూ ముందు సాగాలి. నారీ శక్తి అనేది ఉద్యోగ సంతృప్తిని కలిగించడంతో పాటు పోలీస్ వ్యవస్థలో మహిళల పాత్రను బలోపేతం చేస్తుంది. ఇది ఎప్పటికీ కొనసాగాలి అని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల పేర్కొన్నారు.

# రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి..

ఖమ్మం (భారత శక్తి ప్రతినిధి )జూలై 31:రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ గ్రామ కమిటీలకు ఉన్న చట్టబద్ధత ఏమిటని, వారు లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, భవిష్యత్‌లోనూ ఇదే పరిస్థితి కొనసాగితే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారితో బోనకల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సెంటర్ మీదుగా తాసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేశారు. తాసీల్దార్ కార్యాలయం ముందు రెండు గంటల పాటు ధర్నా చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామ సభల ద్వారా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కాంగ్రెస్‌లో ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులా, ఇతర పార్టీలలో ఉంటే వారు అర్హులు కాదా అని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్‌కు చెందిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యం అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు, వితంతువులకి, వికలాంగులకు, ఒంటరి మహిళలకు రాజకీయాల పేరుతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పెద్ద పెద్ద ఇల్లు ఉన్నవారికి, పొలాలు, ట్రాక్టర్లు, కార్లు ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మద్దెల రమాదేవి స్పందిస్తూ.. సమస్యను



జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. మంజూరైన వారిలో అర్హత లేకపోతే విచారణ చేసి తొలగిస్తామన్నారు. తాసీల్దార్ హామీతో ధర్నాను ముగించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారి సురేశ్, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యుడు పాపినేని రామ నరసయ్య, సీనియర్ నాయకుడు చింతలచెరువు కోటేశ్వరరావు, తుళ్లూరు రమేశ్, బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, గుడ్డూరి ఉమ, నల్లమోతు వాణి, నోముల వెంకట నరసమ్మ, పసుపులేటి నరేశ్, కందికొండ శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, దొండపాడు సత్యనారాయణ, బండి శ్రీనివాసరావు, గుమ్మ ముత్తారావు, గుగులోతు నరేశ్, కోట నాగరాజు, మర్రి తిరుపతిరావు, కొమ్ము కమలమ్మ, యేసుపోగు బాబు, వివిధ గ్రామాల నుంచి ప్రధానంగా తూటికుంట్ల గ్రామం నుంచి పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన గంగాధర్‌కు ఘన సన్మానం..



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో( భారత శక్తి)జూలై 31:నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని వ్యవసాయ శాఖలో,గత 32 సంవత్సరాలుగా కార్యాలయ సహాయకుడిగా సమర్థవంతంగా సేవలందించిన గంగాధర్ నేడు (గురువారం) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు.

## బోనకల్ షైన్ హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించిన గ్రీన్ డే సెలెబ్రేషన్స్...



ఖమ్మం (భారత శక్తి ప్రతినిధి ) జూలై 31:స్థానిక షైన్ హై సక్కాల్ లో గ్రీన్ డే సంబరాలు అంబరాన్ని అంటాయి.చిన్నారులు ఆట, పాటలతో పాఠశాల వాతావరణం పండుగలా మారింది.విద్యార్థులకు ప్రకృతిని పరిరక్షించే విధంగా ఎలా ఉండాలో చెబుతూ మొక్కలు నాటించారు.పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించే విధంగా నీటిని వృధా చేయకుండా ఉండటం,ప్లాస్టిక్ నివారణ, చెట్లను నరకకుండా ఉండటం,చెత్త కుండీలు వాడటం,పరిసరాల శుభ్రత మొదలగు అంశాల మీద పూర్తి స్థాయి అవగాహనా పాఠశాల లో ఇస్తున్నాం అని తెలిపారు..విద్యార్థులను, ఉపాధ్యాయులను కరెస్పాండంట్ అన్సార్ పాషా,ప్రిన్సిపాల్ శ్వేత అభినందించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులతో పాటు పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మియా, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృంద%శీ% పాల్గొన్నారు.

## శ్రీ సంతోషిమాత దేవాలయం లో అమ్మవారలకు వడిబియ్యం..



సూర్యాపేట జిల్లా బ్యూరో((భారతశక్తి) జూలై 31:శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం లో శ్రీ వాసవి సేవా సమితి మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం దేవాలయంలో వేంచేసి ఉన్న మూలవిరాట్ శ్రీ మానస దేవి అమ్మవారికి, లలితా మాత లకు మహిళలు పెద్ద ఎత్తున ఒడి బియ్యం పోసి,పసుపు కుంకుమలతో సంతోషంతో ఉండాలని కోరుతూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను కీర్తి స్తూ పాటలు పాడారు. శ్రీ వాసవి సేవా సమితి మహిళ సంఘం నాయకులు వీరవెల్లి ఉమ మాట్లాడుతూ ప్రతినెల ఒక రోజు సూర్యాపేటలో వేంచేసి ఉన్న పలు దేవాలయాల్లో అమ్మవార్లకు ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా శ్రీ సంతోషి మాత దేవాలయంలో మొదట గా మహిళలందరూ కలిసి ఒడి బియ్యం పోసినట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు పడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి భక్తులు గుండా సుధారాణి, కక్కిరేణి పద్మ, బెలిదే అశోకలక్ష్మి, బ్రహ్మదేవర సరస్వతి, మీలా శ్రీదేవి, బచ్చు పద్మావతి, గుండా సువర్ణ, వరగాని శారద, కుక్కడపు ధనలక్ష్మి, నంద్యాల స్వాతి, గన్నవరపు గీత, పబ్బతి పద్మావతి శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు..





ఖమ్మం (భారత శక్తి ప్రతినిధి ) జూలై 31:సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని మొత్తం పరిశీలించారు.సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్ ల నుంచి మంత్రివర్యులు తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు. ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు.మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టేందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అందుకే చైనాలో యాపిల్ ఉత్పత్తి: వెల్లడించిన టిమ్‌కుక్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశీయంగా తయారీ రంగాన్ని వృద్ధి చేయాలనే లక్ష్యంతో టారిఫ్ యుద్ధానికి తెరతీయగా.. పెద్ద కంపెనీలు మాత్రం అది సాధ్యం కాదంటున్నాయి. యాపిల్ సీఈవో టిమ్ కుక్ ఈ విషయాన్నే వెల్లడిస్తున్న ఓ పాత వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన యాపిల్ భవిష్యత్తులో కూడా అక్కడ ఉత్పత్తిని కొనసాగిస్తుందని వెల్లడించారు.

"చైనా విషయంలో కొంత గందరగోళం ఉంది. దీనిపై కనీసం నా అభిప్రాయం చెబుతాను వినండి. చైనాలో కార్మికులు చౌకగా లభిస్తారు కాబట్టి అందరూ.. అక్కడ ఉత్పత్తి చేపడతారని భావిస్తుంటారు. మరి చైనాలో చాలాఏళ్ల క్రితమే తక్కువ వేతనాలను రద్దు చేశారు. కానీ, అక్కడ అత్యంత నైపుణ్యం ఉన్న కార్మికులు ఒకే ప్రదేశంలో లభించడం మాత్రం కంపెనీలకు ఓ అడ్వాంటేజ్. యాపిల్ ఉత్పత్తికి అత్యాధునిక పరికరాలు, అత్యంత కచ్చితత్వం అవసరం. పరికరాల వినియోగంలో నిపుణులైన వారి విషయంలో చైనా ముందుంది. ఇక అమెరికాలో టూలింగ్ నిపుణులు మొత్తాన్ని కలిపినా.. ఓ గది కూడా నిండరు. అదే చైనాలో వారిని కలిపితే కొన్ని ఫుట్‌బాల్ గ్రౌండ్లు నిండిపోతాయి" అని వెల్లడించారు. ఈ వీడియోకు నెటిజన్ల నుంచి సానుకూల స్పందనలు వస్తున్నాయి.

ఐఫోన్ సహా ఇతర పరికరాల విషయంలో పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి యాపిల్ చైనాలోని తయారీ రంగ నెట్‌వర్క్‌పై ఆధారపడుతోంది. అదే సమయంలో ఇతర మార్కెట్లపై కూడా ఆ సంస్థ దృష్టిపెట్టింది. ముఖ్యంగా భారత్‌లో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం మెరుగుపడటంతో.. యాపిల్ ఇక్కడి ప్లాంట్లను కూడా బలోపేతం చేస్తోంది.

# దుర్గా నగర్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ..





హయత్నగర్ (భారత శక్తి)జూలై 31:హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు డివిజన్లోని దుర్గా నగర్ కాలనీలో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను సంబంధిత సిబ్బందితో మరియు కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు కాలంలో కాలనీవాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత సిబ్బందికి వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వెంకటనారాయణ , శ్రీనివాస్, వీరస్వామి, లింగస్వామి, శంకర్, వెంకటేష్, నగేష్, గణపతి రావు, మరియు కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# పీపీఎఫ్ ఖాతాను పొడిగిస్తే మేలేనా? 5 ఏళ్లు వదిలేస్తే ఎంత వడ్డీ వస్తుంది?

కేంద్ర ప్రభుత్వ మద్దతు, హామీ కలిగిన పథకాల్లో పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ ( ఒకటి. ఈ పథకంలో పెట్టుబడులు, వడ్డీ, మెచ్యూరిటీ.. సెక్షన్ 80సీతో పాటు ఆదాయపు పన్ను నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది. రిటైర్మెంట్, పిల్లల భవిష్యత్ కోసం పెద్దమొత్తంలో జమ చేయాలనుకునే వారు ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చు. ఈ పథకాన్ని మెచ్యూరిటీ (15ఏళ్లు) తర్వాత కొనసాగిస్తే మంచిదేనా? ఓ ఐదేళ్లు పొడిగిస్తే ఎంతొస్తుంది? వంటి వివరాలు తెలుసుకుందాం.

పీపీఎఫ్ ఖాతాను పోస్టాఫీసులో గానీ, ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో గానీ తెరవొచ్చు. పూర్తి కాలవ్యవధి 15 సంవత్సరాలు. ఏడాదికి కనీస డిపాజిట్ కింద రూ.500, గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు డిపాజిట్ చేయొచ్చు. వడ్డీ ఏడాదికి ప్రస్తుతం 7.10% లభిస్తోంది. ఈ డిపాజిట్‌కు, వడ్డీకి ప్రభుత్వం హామీ ఉంటుంది కాబట్టి 100% రిస్క్ లేనిది.

ఒక ఆర్థిక సంవత్సరంలో పీపీఎఫ్ ఖాతాలో రూ.1.5 లక్షల వరకు సెక్షన్ 80సీ కింద ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ డిపాజిట్‌పై పొందిన వడ్డీపై ఆదాయపు పన్ను నుంచి పూర్తిగా మినహాయింపు ఉంటుంది. దీనివల్ల బ్యాంకు డిపాజిట్లతో పోలిస్తే, పీపీఎఫ్ ఖాతా ద్వారా అధిక రాబడి పొందొచ్చు. బ్యాంకు ఎఫ్‌డీలు, డెట్, మ్యూచువల్ ఫండ్లపై వచ్చే రాబడిపై పెట్టుబడిదారుడు ఆదాయ పన్ను శ్లాబు ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

ఖాతాను ఎన్నేళ్లు పొడిగించుకోవచ్చు?




పీపీఎఫ్ ఖాతా 15 ఏళ్లకు మెచ్యూర్ అవుతుంది. గడువు తర్వాత మూసేయొచ్చు. కావాలంటే పొడిగించుకోవచ్చు. ఐదేళ్ల బ్లాక్ చొప్పున ఎన్నిసార్లయిన పొడిగించుకునే వీలుంది. ఖాతాను పొడిగించాలంటే మెచ్యూరిటీకి ఏడాదిలోపు దరఖాస్తు చేసుకోవాలి. పొడిగించే కాలానికి డిపాజిట్ చేయొచ్చు. చేయకుండా కూడా కొనసాగించొచ్చు. కావాలంటే ఈ 5 ఏళ్ల పొడిగింపు పూర్తయ్యేలోపు పెట్టుబడిదారుడు అవసరాల నిమిత్తం ఒక బ్లాక్‌లో గరిష్ఠంగా 60% బ్యాలెన్స్‌ని విత్‌డ్రా చేసుకోవచ్చు. పీపీఎఫ్‌లో జమ చేసేవారు నెలలో 1వ తేదీ నుంచి 5వ తేదీలోపు డిపాజిట్ చేస్తే ఆ నెలలో డిపాజిట్ అయిన మొత్తానికి వడ్డీ పొందొచ్చు.

ఎంత వడ్డీ వస్తుంది?

ప్రస్తుతం పీపీఎఫ్ ఖాతాలో జమయ్యే మొత్తాలపై 7.1 శాతం వడ్డీ వస్తుంది. 15 ఏళ్ల పాటు ఈ ఖాతాలో గరిష్ఠ డిపాజిట్ మొత్తం అయిన రూ.1.50 లక్షలు చొప్పున జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత రూ.40.68 లక్షలు వస్తుంది. ఇందులో మీ అసలు 22.50 లక్షలు కాగా.. వడ్డీ రూ.18.18 లక్షలు లభిస్తుంది.

ఒకవేళ మీరు మీ పీపీఎఫ్ ఖాతాను 5 సంవత్సరాలు పొడిగించి సంవత్సరానికి రూ.1.50 లక్షలు పెట్టుబడిని కొనసాగిస్తే 20 ఏళ్ల తర్వాత సుమారు రూ.67 లక్షలు వరకు పొందొచ్చు. మరో 5 ఏళ్లు అంటే, 25 ఏళ్ల వరకు ఇదే పెట్టుబడితో కొనసాగిస్తే మెచ్యూరిటీ విలువ రూ.1.03 కోట్లుగా ఉంటుంది.

ఒకవేళ మీరు మెచ్యూరిటీ తర్వాత ఎలాంటి పెట్టుబడులు కొనసాగించకుండా 5 ఏళ్ల పాటు పీపీఎఫ్ ఖాతాను కొనసాగిస్తే.. అసలూ వడ్డీ కలిపి 20 ఏళ్లకు రూ.57.32 లక్షలు వస్తుంది. పొడిగించిన ఐదేళ్ల కాలానికి దాదాపు రూ.16 లక్షలు వడ్డీ లభిస్తుంది.

చివరిగా: మీకు ఎలాంటి ఆర్థిక అవసరాలు లేకుండా ఉంటే పీపీఎఫ్ ఖాతాలో మెచ్యూరిటీ తర్వాత కూడా పొడిగించడమే మంచిది. అప్పుడే చక్రవడ్డీ ప్రయోజనాన్ని పొందొచ్చు. తక్కువ వయసులోనే ఖాతాను తెరవడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది.

# ఘనంగా డాక్టర్ ఘట్టమనేని బాబురావు 69వ జన్మదిన వేడుకలు..



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో (భారత శక్తి)జూలై 31:నిర్మల్ జిల్లా బైంసా లో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఘట్టమనేని బాబురావు 69వ జన్మదినం సందర్భంగా బైంసా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సేవా కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కదం మోహన్ రావు, సెక్రెటరీ శేష రావు పాటిల్, కోశాధికారి డాక్టర్ ముత్యం రెడ్డి, ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్ పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ, డాక్టర్ బాబురావు సేవా కార్యక్రమాల నుంచి ప్రతి ఒక్కరూ ప్రేరణ పొందాలని, సమాజానికి సేవ చేయడం ద్వారా మానవతా విలువలు పెంపొందాలని పేర్కొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో క్లబ్ సభ్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది సహకారం అందించారు.

# పార్క్‌ను కాపాడిన హైడ్రా

హైదరాబాద్, జూలై 31

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రా వ్యవస్థకు విశేష స్పందన లభిస్తోంది. హైదరాబాద్ మూసాపేటలో ఆక్రమణకు గురైన 2 వేల గజాల పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. యాసిన్ అనే వ్యక్తి టెంట్ సామాన్ల దుకాణం పేరుతో పార్కు స్థలాన్ని ఆక్రమించి వ్యాపారం చేస్తుండగా, ఫిర్యాదుల మేరకు హైడ్రా స్పందించి ఆక్రమణలను తొలగించింది. స్థానికులు పార్కును అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.తెలంగాణలో రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన హైడ్రా పని తీరుపై ఎక్కడ చూసినా ప్రశంసల వర్షం కురుస్తోంది. హైడ్రా వచ్చిన తర్వత.. తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు.. ఆక్రమణలకు పాల్పడుతున్న వారు భయంతో ఒణికిపోతున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడం ఆలస్యం.. వెంటనే రంగంలోకి దిగి.. ఫిర్యాదు అందిన ప్రాంతానికి వెళ్లి పరిశీలిస్తోంది. అక్రమాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయితే చాలు.. వెంటనే వారి భరతం పడుతోంది. ప్రభుత్వ స్థలాలు, ఆస్తులన పరిరక్షణతో పాటుగా నగరంలోని చెరువుల పరిరక్షణ బాధ్యత కూడా హైడ్రా మీదనే ఉంది. ఈక్రమంలో తాజాగా హైడ్రా మూసాపేటలో 2 వేల గజాల పార్కు స్థలాన్ని అక్రమార్కుల చెర నుంచి కాపాడి.. అందరి ప్రశంసలు పొందుతుంది. ఆ వివరాలు..అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తోన్న హైడ్రా.. తాజాగా మంగళవారం నాడు.. హైదరాబాద్‌లోని మూసాపేట, ఆంజనేయనగర్‌లో ఉన్న ఆక్రమణలు తొలగించింది. యాసిన్ అనే వ్యక్తి పార్కు స్థలంపై కన్ను వేసి దాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేయసాగాడు. ఈక్రమంలో యాసిన్ రోడ్డుకు ఒకవైపు టెంట్ సామాన్ల దుకాణం నిర్వహించసాగాడు. ఇక దుకాణానికి ఎదురుగా ఉన్న 2 వేల గజాల పార్కు స్థలంలో టెంట్ సామాన్లు, సౌండ్ సిస్టమ్ మెటీరియల్, జనరేటర్ల రిపేరింగ్ తదితర వ్యాపార కార్యక్రమాలకు వినియోగించేవాడు. దీని గురించి గతంలో జీహెచ్ఎంసీ, పోలీసులకు ఫిర్యాదు చేసిన లాభం లేకపోయింది.ఈక్రమంలో హైడ్రా వ్యవస్థ ఏర్పాటు అయిన తర్వాత.. పార్కు స్థలం ఆక్రమణ గురించి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా బృందం.. ఘటనా స్థలాన్ని పరిశీలించించింది.

# భారత్‌లో లాంచ్ అయిన వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్ లైన్

వోక్స్‌వ్యాగన్..స్పోర్టియర్ టిగువాన్ ఆర్-లైన్‌ను ఈ రోజు భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర 48.99 లక్షలు(ఎక్స్-షోరూం). పూర్తిగా దిగుమతి చేసుకున్న ఈ సరికొత్త టిగువాన్ ఆర్-లైన్ 2-లీటర్ టర్బోఛార్జ్ పెట్రోల్ ఇంజిన్, గేర్‌బాక్స్‌ను కలిగి ఉంది. ఈ ఎస్‌యూవీ ఒకే వేరియంట్‌లో వస్తుంది. కోసం బుకింగ్‌లు గత నెలలో ప్రారంభమయ్యాయి. ఈ %ాఖఎ% భారతదేశానికి పూర్తిగా



దిగుమతి చేసుకున్న %జదీఖ% మోడల్‌గా వస్తుంది. ఇది 12.9-అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ టచ్‌స్క్రీన్, 10.3-అంగుళాల పూర్తి డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్‌తో లభిస్తుంది.

ఈ వాహనం..వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్, పనోరమిక్ సన్‌రూఫ్, హెడ్-అప్ డిస్ప్లే, హీటెడ్/వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు వంటి ప్రీమియం ఫీచర్లను కలిగి ఉంది. మెరుగైన భద్రతకు..టిగువాన్ ఆర్-లైన్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్(%ఋమీ%), ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ ఉన్నాయి. ఈ వాహనం ఆరు రంగుల్లో లభిస్తుంది.



# ధోనీ' సినిమా సీన్‌తో నాపై మీమ్..
# నేనూ ఆస్వాదించా: ధ్రువ్ జురెల్

రిషభ్ పంత్ గాయం వల్ల ఇంగ్లాండ్‌తో జరిగే ఐదో టెస్టు నుంచి వైదొలిగాడు. అతడి స్థానంలో యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (%ఙష్త్రతీబజ జీబతీవశ్రీ%)కు అవకాశం రావడం ఖాయంగానే కనిపిస్తోంది. జగదీశన్‌ను పిలిపించినా అతడు బ్యాకప్‌గా మాత్రమే కొనసాగుతాడు. లార్డ్స్, మాంచెస్టర్‌లో రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ వికెట్ కీపింగ్ కూడా చేశాడు. ఆ అనుభవం అతడికి కలిసొచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఇందులో అతడు ఆడితే తన కెరీర్‌లోనే ఇంగ్లాండ్ వేదికగా మొదటి టెస్టు కానుంది. బ్యాటింగ్ చేయకపోయినా తాను లార్డ్స్ టెస్టులో మైదానంలోకి దిగడం ఎప్పటికీ మరిచిపోలేనని.. తన కల నెరవేరినట్లేనని ధ్రువ్ వెల్లడించాడు.

"రిషభ్ పంత్ భయ్యాకు అలా జరగడం అత్యంత దురదృష్టకరం. అతడికి బదులు నేను వికెట్ కీపింగ్ చేశాను. లార్డ్స్‌లో అడుగుపెట్టాలనేది చిన్నప్పటినుంచి నా కల. అది ఇలా నెరవేరింది. ఆ క్షణాలను చాలా ఆస్వాదించా. ఇక్కడ ఆడటం చాలా గొప్ప అనుభవం. సీనియర్ క్రికెటర్ రిషభ్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నా. సూచనలూ తీసుకున్నా. ఏ లైన్‌లో స్టాన్స్ తీసుకోవాలి? పాద కదలిక ఎలా ఉండాలనే విషయాలపై చాలా కసరత్తు చేశా. ఫీల్డింగ్ కోచ్ దిలీప్ సాయంతో శ్రమించా" అని ధ్రువ్ వెల్లడించాడు.

**ఈ మ్యాచ్ అత్యంత కీలకం**


"విదేశాల్లో ఆడటం చాలా కఠిన సవాల్‌తో కూడుకున్నదే. వాటన్నింటినీ అధిగమించి రాణిస్తే చాలు.. అభిమానులు మనకు హైరేటింగ్ ఇస్తారు. అందుకోసం నేను చాలా ఆత్రుతగా ఎదురుచూస్తున్నా. నేనేంటో నిరూపించుకోవడానికి ఇదో మంచి వేదిక. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం భారత్‌కు అత్యంత కీలకం. ఇలాంటప్పుడు కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టుకు అండగా నిలిస్తే ఆ మజానే వేరు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా టీమ్ గెలుపు కోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉండాలి" అని తెలియజేశాడు. ఇప్పటివరకు కెరీర్‌లో నాలుగు టెస్టులు ఆడిన ధ్రువ్ 202 పరుగులు చేశాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోరు 90 పరుగులు. లోయర్ ఆర్డర్‌తో కలిసి పరుగులు చేయాల్సిన బాధ్యత అతడిపై ఉండనుంది.

**ఆ సినిమా మీమ్..**

తనపై వచ్చే మీమ్స్‌ను చాలా ఎంజాయ్ చేస్తానంటూ ధ్రువ్ తెలిపాడు. ఇంగ్లాండ్‌తో సిరీస్ సమయంలో పంత్ బదులు వికెట్ కీపింగ్‌కు వచ్చినప్పుడూ ఓ మీమ్ వైరల్‌గా మారింది. దానిపై ధ్రువ్ స్పందిస్తూ.. "అది ఎంఎస్ ధోనీ సినిమాలో సన్నివేశం. ధోనీ పాత్రను పోషించిన పిల్లాడు బ్యాటింగ్ చేస్తానని అడుగుతాడు. టీచర్ మాత్రం వికెట్ కీపింగ్ చేయాలని చెబుతారు. లేదు నాకు బ్యాటింగ్ అంటే ఇష్టమని సమాధానం ఇస్తే.. లేదు కీపింగ్ చేయాల్సిందే' అని బదులివ్వడం అందులో ఉంటుంది. దానిని నా విషయంలో మీమ్‌గా చేశారు" అని వెల్లడించాడు.

# తొలి రోజు వర్షం ముప్పు..
# టాస్ అత్యంత కీలకం

ఇంగ్లాండ్‌తో ఐదో టెస్టు భారత్‌కు అత్యంత కీలకం. సిరీస్‌ను సమం చేయాలంటే తప్పక గెలవాల్సిందే. ఓడినా.. డ్రా అయినా సిరీస్‌ను కోల్పోవాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో ఆఖరి మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంటుందనే సమాచారం ఇప్పుడు భారత శిబిరంలో ఆందోళన కలిగించే విషయం. ఇలాంటప్పుడు టాస్ అత్యంత కీలక పాత్ర పోషించనుంది. పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా మారే అవకాశం ఎక్కువగా ఉంటుంది. లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా ఐదో టెస్టు జరగనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిషభ్ పంత్, బెన్ స్టోక్స్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యారు. జస్‌ప్రీత్ బుమ్రా విశ్రాంతి తీసుకొనే అవకాశం ఉంది.



ప్రస్తుతం లండన్‌లో వర్షం పడుతోంది. భారత కాలమానం ప్రకారం మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమవుతుంది. అంటే అక్కడ 10 గంటలకు మొదలవుతుంది.

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం దాదాపు నాలుగు గంటలపాటు పడుతుందని ఆక్యూవెదర్ చెబుతోంది. అంటే లండన్ టైమ్ ప్రకారం మ్యాచ్ ప్రారంభం వరకూ పడుతూనే ఉంటుంది.

వర్షం కాస్త తగ్గినా ఉరుములు ఉంటాయని.. వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ కూడా జారీ చేసింది. దాదాపు నాలుగు గంటలపాటు వర్షం పడనుండటంతో టాస్ ఆలస్యమయ్యే అవకాశాలు ఎక్కువే. మైదానం సిద్ధం చేయడానికి సమయం పడుతుంది. ఇవాళ మొత్తం వర్షం కారణంగా ఆట రద్దైనా ఆశ్చర్యపోనక్కర్లేదు.

ఇక రెండో రోజు (శుక్రవారం) కూడా ఆటకు వర్షం నుంచి ముప్పు ఉండే అవకాశం ఉంది. కానీ, మధ్యాహ్నం నుంచి మాత్రం వాతావరణం మారనుంది. కొన్ని ఓవర్ల ఆట మాత్రం తప్పకుండా చూసే వీలుంది.

# నం.1 పదిలం

దుబాయ్: భారత ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో అజేయ సెంచరీతో అదరగొట్టిన జడేజా.. ఐసీసీ టెస్టు ఆల్‌రౌండర్ల జాబితాలో నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. మరో సెంచరీ హీరో వాషింగ్టన్ సుందర్ 8 స్థానాలు మెరుగై 13వ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో రిషబ్ పంత్ 7, యశస్వి జైశ్వాల్ 8, శుభ్‌మన్ గిల్ 9వ స్థానాల్లో కొనసాగుతున్నారు. బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. రవీంద్ర జడేజా 14వ స్థానంలో ఉన్నాడు. టీ20 బ్యాటింగ్‌లో అభిషేక్‌శర్మ తన కెరీర్‌లో తొలిసారిగా నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా) ఒక ర్యాంకు కోల్పోయి రెండో స్థానానికి పడిపోయాడు. తిలక్‌వర్మ 3, సూర్యకుమార్ యాదవ్ 6, యశస్వి జైశ్వాల్ 11వ స్థానాల్లో ఉన్నారు.





# నాలుగో పేసర్‌గా అతడే బెటర్..
# అదే ప్లస్ పాయింట్: అశ్విన్

: ఇంగ్లాండ్‌తో ఐదో టెస్టు కోసం భారత జట్టు కనీసం మూడు మార్పులతో బరిలోకి దిగనుంది. అందులో జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చి అతడికి బదులు ఆకాశ్‌కు ఛాన్స్ ఇవ్వడం.. అరంగేట్ర టెస్టులో పెద్దగా ప్రభావం చూపించని అన్షుల్ కాంబోజ్ స్థానంలో అర్ష్‌దీప్ డెబ్యూ చేయడం ఖాయంగానే కనిపిస్తోంది. కరుణ్ నాయర్‌కు ఛాన్స్ రాకపోవచ్చు. గాయం కారణంగా సిరీస్ నుంచి వైదొలగిన పంత్‌కు బదులు ధ్రువ్ జురెల్ జట్టులోకి వస్తాడు. ఇక్కడే అసలైన టెన్షన్ అభిమానుల్లో నెలకొంది. గత మ్యాచ్‌లో పెద్దగా ప్రభావం చూపించని శార్దూల్ ఠాకూర్‌ను పక్కన పెట్టి కుల్‌దీప్ యాదవ్ లేదా మరో పేసర్‌ను తీసుకుంటారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ విషయంపై భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు.

"అర్ష్‌దీప్ ఆడటం వల్ల ప్రత్యర్థి ఇంగ్లాండ్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు అవకాశం ఉంది. ఇక్కడి పిచ్ పరిస్థితులపై అతడికి అనుభవం ఉంది. కౌంటీ తరఫున చాలా మ్యాచులు ఆడాడు. ఎడమచేతివాటం వల్ల ఆతిథ్య జట్టు బ్యాటర్లను తికమకపెట్టేందుకు ఎక్కువ అవకాశం ఉంది. అయితే, ముగ్గురు ప్రధాన సీమర్లతో (సిరాజ్, ఆకాశ్, అర్ష్‌దీప్) భారత్ బరిలోకి దిగినా.. మరొక పేస్ ఆల్‌రౌండర్‌ను తీసుకోవడం పక్కా. శార్దూల్ ఠాకూర్‌ను జట్టు నుంచి తప్పించరని భావిస్తున్నా. ఇప్పటికే టీమ్‌లో ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లు ఉన్నారు. కాబట్టి, ప్రత్యేకంగా స్పిన్నర్‌ను తీసుకోరు. కుల్‌దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశ తప్పదు" అని అశ్విన్ వెల్లడించాడు.

**నా ఓటు ప్రసిద్ధ్‌కే..**

"నాకు జట్టును ఎంపిక చేసుకొనే అవకాశం ఉంటే మాత్రం ఐదో టెస్టు కోసం ప్రసిద్ధ్ కృష్ణను తీసుకుంటా. మిచెల్ మార్ష్ గత యాషెస్ సిరీస్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. దానికి కారణం అతడి హైట్. ఇప్పుడు ప్రసిద్ధ్‌కు కలిసొచ్చే అంశం కూడా ఎత్తే. దీని వల్ల బంతిని వికెట్‌కు ఇరువైపులా స్వింగ్ చేసేందుకు వీలవుతుంది. ఓవల్‌లో మరింత బౌన్స్ అయ్యే అవకాశం ఉంది. కుల్‌దీప్‌ను తీసుకోకుంటే.. శార్దూల్‌కు బదులు ప్రసిద్ధ్‌ను ఎంపిక చేసుకోవడం బెటర్" అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

# మార్షాన్ ప్రపంచ రికార్డు



సింగపూర్: ప్రపంచ అక్వాటిక్ ఛాంపియన్‌షిప్‌లో ఫ్రెంచ్ స్టార్ స్విమ్మర్ లెయోన్ మార్షాన్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. బుధవారం జరిగిన పురుషుల 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లే సెమీఫైనల్లో మార్షాన్ ఒక నిమిషం 52.61 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానం సాధించాడు. 2011లో ర్యాన్ లోచ్టే (1 నిమిషం 54 సెకన్లు- అమెరికా) పేరిట నమోదైన రికార్డును బద్దలు కొట్టాడు. గురువారం జరిగే ఫైనల్లోనూ అతను రికార్డును తిరగరాసే అవకాశముంది. నిరుడు పారిస్ ఒలింపిక్స్‌లో మార్షాన్ నాలుగు బంగారు పతకాలు సాధించాడు. సింగపూర్‌లో రెండు విభాగాల్లో (200 మీ, 400 మీ మెడ్లే) మాత్రమే మార్షాన్ బరిలో దిగుతున్నాడు. అంతకుముందు 200 మీ వ్యక్తిగత మెడ్లేలో భారత స్విమ్మర్ షోన్ గంగూలీ (2 నిమిషాల 0.540 సెకన్లు) సెమీస్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యాడు. హీట్స్‌లో ఎనిమిదో స్థానంలో నిలిచిన గంగూలీ.. మొత్తం 38వ ర్యాంకుతో పోటీల నుంచి నిష్క్రమించాడు. మొదటి 16 మంది సెమీస్ చేరుకున్నారు.

# విజృంభించిన హెన్రీ

బులవాయో: జింబాబ్వేతో మొదటి టెస్టును న్యూజిలాండ్ ఘనంగా ఆరంభించింది. తొలి రోజు, బుధవారం పేసర్ మ్యాట్ హెన్రీ (6/39) ధాటికి జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టు 26 పరుగులకే చివరి అయిదు వికెట్లు కోల్పోయింది. 39 పరుగులు చేసిన క్రెయిగ్ ఇర్విన్ టాప్ స్కోరర్. సిగా 30 పరుగులు చేశాడు. నాథన్ స్మిత్ మూడు వికెట్లు పడగొట్టాడు. ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 92 పరుగులు చేసింది. ఓపెనర్లు కాన్వే (51 బ్యాటింగ్), విల్ యంగ్ (41) నిలకడగా ఆడుతున్నారు. న్యూజిలాండ్ ఇంకా 57 పరుగులు మాత్రమే వెనుకబడి ఉంది. మూడున్నరేళ్ల నిషేధాన్ని పూర్తిచేసుకున్న బ్రెండన్ టేలర్.. జింబాబ్వే టెస్టు జట్టులోకి పునరాగమనం చేశాడు. ఆగస్టు 7న న్యూజిలాండ్‌తో మొదలయ్యే రెండో టెస్టు కోసం ఎంపిక చేసిన జట్టులో టేలర్‌కు చోటు దక్కింది. ఐసీసీ అవినీతి, డోపింగ్ నిరోధక నిబంధనల ఉల్లంఘించినందుకు 2022 జనవరిలో టేలర్‌పై నిషేధం పడింది.

# నేనేంటో నాకు తెలుసు.. క్యాస్టింగ్‌కౌచ్ ఆరోపణలపై విజయ్ సేతుపతి




ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి స్టార్‌గా ఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు.

"నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. 'వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్ కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు హైలైట్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి' అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. ఏడు సంవత్సరాలుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడలేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు" అని విజయ్ సేతుపతి వివరించారు.

అసలేం జరిగిందంటే..

కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని.. దీనివల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బందిపడిందని రమ్య అనే ఓ మహిళ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని తెలిపింది. తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. అయితే ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లో డిలీట్ చేసింది. దీంతో విజయ్ అభిమానులు ఆమెపై విరుచుకుపడ్డారు. విమర్శలు నిజమైతే పోస్ట్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ మరో పోస్ట్ పెట్టి వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని.. అది వైరల్ అవుతుందని ఊహించలేదని తెలిపింది. తన స్నేహితురాలి గోప్యత కోసం పోస్ట్ డిలీట్ చేసినట్లు చెప్పింది.

# ఓటీటీలోకి కామెడీ ఎంటర్‌టైనర్.. స్ట్రీమింగ్ ఎక్కడంటే



సుహాస్, మాళవిక మనోజ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'ఓ భామ.. అయ్యో రామ' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా కామెడీ ప్రియులను ఆకట్టుకుంది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. ఆగస్టు 1 నుంచి ఈటీవీ విన్ (%ఋుఎ ఔఱఅ%) వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్‌ను షేర్ చేసింది. రామ్ గోదల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అలీ, ప్రభాస్ శ్రీనులు తదితరులు నటించారు.

కథేంటంటే..: రామ్ (సుహాస్) తల్లి (అనిత) నృత్యకారిణి. భర్త చేసిన మోసాన్ని తట్టుకోలేక చిన్నతనంలోనే కొడుకుని తీసుకుని ఇల్లు వదిలి వచ్చేస్తుంది. ఆ తర్వాత కొన్నాళ్లకు ఆమె కూడా కన్నుమూస్తుంది. దీంతో రామ్‌ను చేరదీసి పెంచి పెద్ద చేస్తాడు అతని మేనమామ (అలీ). ఓ రోజు అనుకోకుండా జరిగిన చిన్న ప్రమాదం కారణంగా రామ్‌కు సత్యభామ (మాళవిక మనోజ్) తారసపడుతుంది. తాగిన మత్తులో ఉన్న ఆమెను జాగ్రత్తగా వాళ్ల ఇంటి దగ్గర దింపి వెళ్తాడు. ఆ తర్వాత రామ్ వ్యక్తిత్వం.. మంచితనం నచ్చి ప్రేమించడం మొదలు పెడుతుంది. మరి సత్య జీవితంలోకి వచ్చాక రామ్ జీవితం ఎన్ని మలుపులు తిరిగింది? సినిమాలంటే నచ్చని అతన్ని సత్యభామ.. దర్శకుడు హరీశ్ శంకర్ దగ్గర సహాయ దర్శకుడిగా ఎందుకు చేర్చింది? చివరకు రామ్-సత్యభామల ప్రేమకథ ఏమైంది? అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

# ఒకే కారులో సమంత, రాజ్.. మరోసారి వార్తల్లో నిలిచిన స్టార్స్

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ తరచూ వెకేషన్స్‌కు కలిసి వెళుతుండడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరుతోంది. తాజాగా ఈ స్టార్స్ మరోసారి మీడియా కంట పడ్డారు. ఒకే కారులో వెళ్తూ కనిపించడంతో ఫొటోగ్రాఫర్లు వీరిని క్లిక్‌మనిపించారు. ప్రస్తుతం ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.





వీరిద్దరూ కలిసి ఓ రెస్టారంట్‌కు డిన్నర్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. సమంత క్యాజువల్ వైట్ డ్రెస్‌లో నవ్వుతూ కనిపించారు. వీరిద్దరూ ఒకే కారులో ఇళ్లకు వెళ్లడంతో మరోసారి వీరి పేర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాజ్-డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆయా ప్రాజెక్ట్‌ల కోసం వర్క్ చేస్తున్న సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇటీవల వీరు వెకేషన్‌కు వెళ్లిన ఫొటోలు కూడా నెట్టింట షేర్ అయిన విషయం తెలిసిందే.



# కష్టకాలంలో నా వెన్నంటే ఉన్నారాయన: సాయి దుర్గాతేజ్

హైదరాబాద్: కష్టకాలంలో దర్శకుడు దేవా కట్టా తన వెన్నంటే ఉన్నారని నటుడు సాయి దుర్గా తేజ్ అన్నారు. గురువారం నిర్వహించిన 'మయసభ'ట్రైలర్ విడుదల వేడుకలో దేవాతో ఉన్న అనుబంధాన్ని తేజ్ గుర్తుచేసుకున్నారు. "దేవా కట్టాతో నాకు పదేళ్లుగా పరిచయం ఉంది. ఆయన తెరకెక్కించిన 'ఆటోనగర్ సూర్య' సినిమా నాపై ప్రభావం చూపింది. అప్పట్లో.. ఆ మూవీ టీజర్ చూసిన వెంటనే ఆయనకు ఫోన్ చేసి నన్ను నేను పరిచయం చేసుకున్నా. తర్వాత జిమ్‌లో కలుసుకునేవాళ్లం. నాతో సినిమా చేయమని విజ్ఞప్తి చేసేవాడిని. అలా 2021లో మా కాంబినేషన్‌లో 'రిపబ్లిక్' వచ్చింది. నా జీవితాన్ని మార్చేసిన ఘటన అదే సమయంలో జరిగింది (రోడ్డు ప్రమాదాన్ని ఉద్దేశించి). ఆ కష్టకాలంలో నా వెన్నంటే ఉన్న వ్యక్తి ఆయన. నేను కోరుకున్నట్టుగానే 'రిపబ్లిక్' క్లైమాక్స్ క్రియేట్ చేశారు. 'మయసభ' గురించి దేవా గతంలోనే చెప్పారు. నేను నటిస్తానంటే.. ఆడిషన్ ఇవ్వమన్నారు (నవ్వులు)"

"ఆది పినిశెట్టి నేను కలిసి డ్యాన్స్, కిక్ బాక్సింగ్ వంటివి ప్రాక్టీస్ చేసేవాళ్లం. నా లైఫ్‌లో ఓ విలన్ ఉన్నాడు. అతడెవరో కాదు చైతన్యరావు. అతడు నటించిన '30 వెడ్స్ 21' వెబ్‌సిరీస్ చూసిన మా అమ్మ నా పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చింది. 'ఆ అబ్బాయి పెళ్లి చేసుకున్నాడు. నువ్వెందుకు చేసుకోవురా' అని అడిగింది. 'కంగారు పడకండి చేసుకుంటా అని చెప్పా'' సరదాగా పేర్కొన్నారు.

ఆది పినిశెట్టి , చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మయసభ'. దేవా కట్టా, కిరణ్ జయ్ కుమార్ దర్శకత్వం వహించారు. ఇద్దరు స్నేహితులు.. రాజకీయ ప్రత్యర్థులుగా ఎలా మారారన్నది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. ఈ మూవీ నేరుగా ఓటీటీ 'సోనీలివ్'లో ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సినిమాని మూడు భాగాలుగా ప్లాన్ చేసినట్టు దేవా కట్టా తెలిపారు.



# నా దృష్టంతా ప్రేమపైనే.. కోపంపై కాదు

"ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల గౌరవం పొందుతుందని చిత్రీకరణ జరిగిన ప్రతి రోజూ నాకు అనిపించింది. సినిమా పూర్తయ్యాక చూసుకున్నప్పుడూ అదే అభిప్రాయం కలిగింది" అన్నారు విజయ్ దేవరకొండ. ఆయన కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కింగ్డమ్'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ "తెలుగు ప్రేక్షకులు ఇచ్చిన భరోసాతో విడుదలకు ముందు మేం ఎంతో ప్రశాంతంగా ఉంటున్నాం. అడ్వాన్స్ బుకింగ్స్‌కి లభిస్తున్న ఆదరణ మాకు ఎంతో తృప్తినిస్తోంది. 'జెర్సీ' తీసిన గౌతమ్ తిన్ననూరి సినిమా ఇది. ఇందులోని భావోద్వేగాలు కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమకోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో సాగే చిత్రమిది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ప్రేక్షకులు ఈ కథా ప్రపంచంలోకి అడుగు పెడతారు. థియేటర్‌కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి అనుభూతిని పంచుతుంది" అన్నారు.

ఒక ప్రశ్నకి బదులిస్తూ... ఎవరో నాపై కోపంగా ఉన్నారని వాళ్లపై దృష్టి పెట్టే సమయం నాకు లేదని, ఇప్పుడు నా దృష్టంతా ప్రేమమీదే ఉందన్నారు. ఎవరికోసమో తాను మారనని, మనసులో ఉన్నదే బయట మాట్లాడుతుంటానన్న విజయ్ దేవరకొండ... కెరీర్ ప్రారంభంలో నేను దూకుడుగా ఉన్నానంటే కారణం అప్పుడున్న పరిస్థితులే అని, అభిమానుల ప్రేమ కారణంగా ఇప్పుడు మరింత ప్రశాంతంగా మారిపోయానని చెప్పుకొచ్చారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "గ్యాంగ్‌స్టర్ డ్రామా కథల్లో ఓ మంచి సినిమాగా 'కింగ్డమ్' నిలుస్తుంది. ప్రేక్షకులు మెచ్చే అన్ని రకాల అంశాలతో, ఎక్కువభాగం రియల్ లొకేషన్లలో చిత్రీకరణ చేశాం. మా బృందం పడిన కష్టం తెరపై కనిపిస్తుంది. గౌతమ్ తిన్ననూరి శైలి భావోద్వేగాలతో, యాక్షన్ నేపథ్యంలో సాగే చిత్రమిది. ఈమధ్యకాలంలో సినిమాలకి ప్రారంభ వసూళ్లు రాబట్టడం పెద్ద సవాల్‌గా మారింది. ఆ విషయంలో మేం ఇప్పటికే విజయం సాధించాం. మా సినిమాకి అడ్వాన్స్ బుకింగ్స్ చాలా బాగున్నాయి" అన్నారు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ "ఇదివరకటి సినిమాలో గ్లామర్‌గా కనిపించాను. ఇందులో పక్కింటి అమ్మాయి తరహాలో కనిపిస్తూనే, నటన ప్రదర్శించే అవకాశం కూడా దక్కింది. గౌతమ్ తిన్ననూరి తనదైన ముద్రతో నా పాత్రని మలిచారు. విజయ్ దేవరకొండతో కలిసి నటించడం సంతోషంగా ఉంది" అన్నారు.

పవన్‌కల్యాణ్‌ని కలిసిన 'కింగ్డమ్' బృందం

అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశానికి వస్తూ... అక్కడే చిత్రీకరణ చేసుకుంటోన్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' సెట్‌కి వెళ్లింది 'కింగ్డమ్' బృందం. సెట్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, కథానాయకుడు పవన్‌కల్యాణ్‌ని కలిశారు నాయకానాయికలు విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే, నిర్మాత సూర్యదేవర నాగవంశీ. 'కింగ్డమ్' బృందానికి శుభాభినందనలు తెలియజేశారు పవన్‌కల్యాణ్. ఈ సెట్లో శ్రీలీల కూడా చిత్రీకరణలో పాల్గొంది.

# కేరళ అందాల్లో... పరదేశియా

బాలీవుడ్ అందాలతార జాన్వీకపూర్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా జంటగా నటిస్తున్న చిత్రం 'పరమ్ సుందరి' ఈ సినిమాని ఉత్తరాదికి చెందిన అబ్బాయి, దక్షిణాది అమ్మాయికి మధ్య చిగురించే ప్రేమకథా నేపథ్యంతో తుషార్ జలోటా తెరకెక్కించారు. మడాక్ ఫిల్మ్స్‌పై దినేశ్ విజన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ని ఆవిష్కరించింది చిత్రబృందం. ఈ సినిమా ఆగస్టు 29న థియేటర్లలో ప్రేక్షకుల్ని పలకరించనుందని ప్రకటించింది. ఇన్‌స్టా వేదికగా ఈ సినిమాలో జాన్విని సుందరిగా, సిద్ధార్థ్‌ని పరమ్ పాత్రలుగా పరిచయం చేస్తూ ప్రత్యేక పోస్టర్‌లను పంచుకుంది. అలాగే ఈ చిత్రంలోని 'పరదేశియా' అనే గీతాన్ని కూడా బుధవారం విడుదల చేసింది.

# యువతను నిర్వీర్యం చేస్తున్న నిరుద్యోగ సమస్య..

## ( ఈ సమస్యకు పరిష్కారం లేకపోవడం దురదృష్టం.. )

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, 31 జులై ( భారత శక్తి ) :
నిరుద్యోగం అంటే ఒక వ్యక్తి పని చేయాలనుకున్నా లేబర్ మార్కెట్లో ఉపాధి దొరకని పరిస్థితి.. భారతదేశంలోని అత్యధిక



జనాభా, పరిమితమైన వనరులు.. ఈ పరిస్థితులు నిరుద్యోగం ప్రబలడానికి ఒక ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.. భారతదేశంలో నిరుద్యోగానికి కారణమైన సమస్యలు అసలు ఈ సమస్యలను అధికమించగలమా..? అన్న మీమాంశ నెలకొని ఉంది.. నిరుద్యోగానికి సంబంధించిన అంశంపై ఒక ప్రభావవంతమైన చర్చను లేవనెత్తుతోంది ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ..

నిరుద్యోగిత రేటును నిరుద్యోగిత రేటు ద్వారా కొలుస్తారు, దీనిని శ్రామిక శక్తిలో చురుకుగా ఉద్యోగం కోసం చూస్తున్న వ్యక్తుల సంఖ్యగా నిర్వచించారు. 2013-14 సంవత్సరానికి గ్రామీణ భారతదేశంలో నిరుద్యోగిత రేటు 4.7శాతం కాగా, భారతదేశంలోని పట్టాన ప్రాంతాల్లో ఇది 5.5 శాతంగా ఉంది.. కాగా స్వల్పకాలంలో, నిరుద్యోగం ఒక వ్యక్తి ఆదాయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.. దీర్ఘకాలికంగా, పదవీ విరమణ, ఇతర లక్ష్యాల కోసం ఆదా చేసే వారి సామర్థ్యాన్ని కూడా తగ్గిస్తుంది. నిరుద్యోగం అంటే ఆర్థిక వ్యవస్థకు విలువైన ఉత్పాదక వనరుల నష్టం. గ్రామీణ, ప్రాంతీయ ప్రాంతాలలో ఉద్యోగ నష్టం ప్రభావం స్థానిక సమాజం మీద తీవ్రంగా పనిచేస్తుంది.. వ్యాపారాలను విపరీతంగా దెబ్బతీస్తుంది.

నిరుద్యోగి అంటే శ్రామిక శక్తిలో చురుకైన సభ్యుడిగా ఉండి, ఉద్యోగం కోసం చూస్తున్నప్పటికీ తనకు తానుగా ఉద్యోగం దొరకని వ్యక్తి. ఒక వ్యక్తి నిరుద్యోగానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి నెమ్మదిగా ఆర్థిక వృద్ధి చెందడం.. దీని కారణంగా తగినంత సంఖ్యలో ఉద్యోగాలు సృష్టించబడవు. వ్యవసాయంపై అధికంగా ఆధారపడటం.. వ్యవసాయేతర కార్యకలాపాల నెమ్మదిగా పెరుగుదల కూడా ఉపాధి కల్పనను తగ్గించివేస్తాయి.. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం ప్రధానంగా పట్టణ ప్రాంతాలకు గణనీయమైన గ్రామీణ వలసల ఫలితంగా ఉంది. దీని ఫలితంగా నగరాల్లో కార్మిక శక్తి కూడా ఏర్పడింది. సాంకేతికత, సరైన యంత్రాలు లేకపోవడం కూడా నిరుద్యోగానికి దోహదం చేస్తుంది..

ఇక ప్రస్తుత విద్యా విధానం.. ఆచరణాత్మక పనికి బదులుగా సైద్ధాంతిక జ్ఞానంపై ఆధారపడి ఉంది. అందువల్ల, ఉద్యోగార్థులలో వివిధ రకాల పనులకు అవసరమైన అభిరుచి, సాంకేతిక అర్హతల అభివృద్ధిలో విద్య అనేది ప్రభావం చూపలేకపోతుంది.. ఇది సంబంధిత నైపుణ్యాలు, శిక్షణ యొక్క అవసరం, లభ్యత మధ్య అసమతుల్యతను సృష్టించింది. దీని ఫలితంగా నిరుద్యోగం ఏర్పడుతుంది..

ముఖ్యంగా యువత, ఉన్నత డిగ్రీలు, అర్హతలు కలిగిన విద్యావంతులలో ఈ సమస్య జఠిలంగా మారింది.. దీనికి తోడు, పెట్టుబడి, మౌలిక సదుపాయాల కొరత.. అదే విధంగా వివిధ రంగాలలో తగినంత ఉపాధి అవకాశాలకు దారితీసిందని చెప్పవచ్చు.

అయితే ఉపాధిని సృష్టించడానికి వివిధ వ్యూహాలు, ప్రతిపాదనలు అమలు చేయబడ్డాయి. స్వయం ఉపాధిని పెంచడానికి, నిరుద్యోగులు ప్రజా పనులలో పాల్గొనడానికి సహాయపడటానికి




అనేక ఉపాధి కార్యక్రమాలు, విధానాలు కూడా ప్రవేశపెట్టబడ్డాయి.. చేపట్టబడ్డాయి కూడా.. నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం అనేక విధానపరమైన చర్యలు తీసుకుంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, జాతీయ నైపుణ్య అభివృద్ధి మిషన్, స్వర్ణ జయంతి షహరి రోజ్‌గార్ యోజన.. ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనకు ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోతోంది.. భారతదేశం తీవ్రమైన నిరుద్యోగ సమస్యలను ఎదుర్కొంటున్న దేశంగా మిగిలిపోయింది. యువతకు అవసరమైన నైపుణ్యాలు లభించే విధంగా విద్యను అందించడం ద్వారా దీనిని పరిష్కరించవచ్చు..



తద్వారా ఉపాధి సులభంగా లభిస్తుంది. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు వివిధ వృత్తి శిక్షణ, వృత్తి కోర్సులను ఏర్పాటు చేయడం వల్ల యువతకు ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వం ప్రాథమిక స్థాయిలో ఈ కోర్సులను నొక్కి చెప్పాలి.. నిర్బంధంగా అమలు చేయాలి.. విద్యార్థులను వారి జీవిత ప్రారంభ దశలలో నైపుణ్యం కలిగినవారిగా మార్చడానికి పాఠ్యాంశాల్లో తప్పనిసరి భాగంగా చేయాలి. పాఠశాలలు, కళాశాలల్లో కెరీర్ కౌన్సెలింగ్ అందించాలి.. తద్వారా విద్యార్థులు వారి ఆసక్తులు, సామర్థ్యం ఆధారంగా మెరుగైన కెరీర్ ఎంపికను ఎంచుకోవచ్చు. ప్రభుత్వం యువత, గ్రాడ్యుయేట్లకు మరిన్ని ఉద్యోగ అవకాశాలను సృష్టించాలి..

భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. నిరుద్యోగ రంగంలో మెరుగుదలకు అపారమైన అవకాశం ఉంది. ఉపాధి రేటును పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలు చాలా వరకు విజయవంతమయ్యాయి. విస్తృతమైన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందాయి. వ్యూహాలను బాగా అమలు చేయడం ద్వారా, ఉపాధి స్థాయిని గణనీయంగా మెరుగుపరచవచ్చు. అయినప్పటికీ, భారతదేశంలోని ప్రజలందరికీ ఉపాధి లభిస్తుందని చెప్పడానికి ముందు మనం చాలా దూరం ప్రయాణించాలి.

కానీ మనం అనుకుంటున్న దిశగా ప్రభుత్వాలు చిత్త శుద్ధితో ముందుకు పోతాయా..? అన్నది సందేహాత్మకమే.. ఒక విద్యను అభ్యసించడానికి ఒక విద్యార్థి సంసిద్ధం అయినప్పుడు.. ఆ విద్య తరువాత ఉపాధి లభిస్తుంది అన్న నమ్మకాన్ని కలిగించాలి.. ఎంతసేపు కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించడం.. విద్యను వ్యాపారంగా మార్చేయడం ఇప్పటి ప్రభుత్వాలు చేస్తున్న దారుణమైన వ్యవహారం.. పోనీ ఒక నిరుద్యోగికి ఏదైనా కుటీర పరిశ్రమలు స్థాపించుకోవడానికి సహాయం చేస్తాయా అంటే అది కూడా జరగడం లేదు.. ఉన్న వారికే పరిశ్రమల కేటాయింపు జరుగుతోంది.. మరి నిరుపేదలైన యువత పరిస్థితి ఏమిటి..? వారికి సగౌరవంగా జీవించే హక్కు లేదా..? అని ప్రశ్నిస్తోంది ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ..



# బీసీ రిజర్వేషన్లకు కేంద్రమే అడ్డు

మొదటి పేజీ తరువాయి

అడ్డుగా మారిందన్నారు. రిజర్వేషన్లు సాధించేందుకు ఢిల్లీకి వెళ్తామని మీనాక్షి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని.. ఇందులో భాగంగానే సన్నబియ్యం అందజేస్తున్నట్లు వివరించారు. పేదల ఆర్థికాభివృద్ధికి నిరంతరం పాటుపడతామని.. స్థానిక ఎన్నికల్లోనూ మద్దతు ఇవ్వాలని, తద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. కష్టమైనా, నష్టమైనా ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారని ఆరోపించారు. ఇప్పటికే 65 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలోనే మిగతావీ భర్తీ చేస్తామని తెలిపారు. సోనియా మాటిస్తే నిలబెట్టుకుంటారన్నారు. సీఎం.. బీసీల రిజర్వేషన్ల కోసం కృషిచేస్తున్నారని.. ఢిల్లీ వెళ్లి సాధించుకుంటామని వివరించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ప్రజలకు వారధిగా ఉండేందుకే ఈ పాదయాత్ర అని.. అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ప్రజాపక్షంగానే ఉంటామన్నారు. రిజర్వేషన్ల అమలుకు భాజపా, భారత రాష్ట్ర సమితి కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి, బి.మనోహర్‌రెడ్డి, పర్నికారెడ్డి, వీర్లపల్లి శంకర్, కాలె యాదయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, అరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, పట్నం మహేందర్‌రెడ్డి, నేతలు మధుయాస్కీ, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్, శ్రీధర్‌బాబు.. చిలుకూరు బాలాజీని దర్శించుకున్నారు. గురువారం రాత్రి మీనాక్షి బృందం పరిగిలో బసచేసింది.

# మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే తొలి అధికారం స్పీకర్లకే ఉన్నందున తామూ దాన్నే సమర్థిస్తున్నట్లు పేర్కొంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఫిరాయింపుల నిరోధక చట్టం ఉద్దేశాలు నెరవేరుతున్నాయా... లేదా? అన్న అంశంపై పార్లమెంటు ఒక పరిశీలన చేయడం మంచిదని సూచించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్‌గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం గురువారం 74 పేజీల తీర్పు వెలువరించింది. అందులో ధర్మాసనం ఏమని పేర్కొన్నదంటే...

ఇదేమీ కొత్త విషయం కాదు

అనర్హత పిటిషన్లపై నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించే అధికారం కోర్టులకుందా... లేదా? అన్న అంశాన్ని పరిశీలించాలని ఎస్ఏ సంపత్‌కుమార్ కేసులో ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి ప్రతిపాదించినందున దానిపై తీర్పు వెలువడేంతవరకు ప్రస్తుత పిటిషన్లపై నిర్ణయం వెలువరించకూడదని ప్రతివాదులు వాదించారు. అయితే ఆ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించే సమయంలో రాజేంద్రసింగ్ రాణా కేసులో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును సంబంధిత డివిజన్ బెంచ్ దృష్టికి తీసుకురాలేదని కేశమ్ మేఘచంద్ర కేసు విచారణ సందర్భంగా త్రిసభ్య ధర్మాసనం గుర్తించింది. సంపత్‌కుమార్ కేసును ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి ప్రతిపాదించిన ధర్మాసనంలో సభ్యుడిగా ఉన్న జస్టిస్ ఆర్ఎఫ్ నారీమన్... కేశమ్ మేఘచంద్ర కేసులోనూ తీర్పు వెలువరించారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను పరిశీలించిన తర్వాత ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని కేశమ్ మేఘచంద్ర కేసులో త్రిసభ్య ధర్మాసనం మణిపుర్ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. అందువల్ల ఇదేమీ కొత్త విషయం కాదన్నది మా అభిప్రాయం.

ఈ ధోరణిని నాటి ధర్మాసనం ఊహించి ఉండదు

స్పీకర్ తన నిర్ణయం తీసుకోవడానికి ముందే వారి అధీనంలోని వ్యవహారాలపై న్యాయసమీక్ష చేపట్టి, తొందరపాటుతో నిర్ణయాలు వెలువరించడానికి వీల్లేదని ఇదివరకు ఇదే కోర్టు చెప్పింది. అయితే, రాజ్యాంగ ఉన్నత పదవుల్లో ఉన్న స్పీకర్/ఛైర్మన్‌లాంటివారు అనర్హత పిటిషన్లపై విచారణ ప్రక్రియను ఏళ్ల తరబడి కొనసాగించి, సభ్యుల పదవీకాలం ముగిసే సమయానికి అవి సహజమరణానికి గురయ్యేలా చేస్తారని ఆ సమయంలో రాజ్యాంగ ధర్మాసనం ఊహించి ఉండదు.

స్పీకర్ వేగంగా స్పందించలేదని గమనించాం

ప్రస్తుత కేసులో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీవివేకానందలు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై 2024 మార్చి 18, ఏప్రిల్ 2, 8 తేదీల్లో అనర్హత పిటిషన్లు దాఖలు చేశారు. స్పీకర్ వాటిని పెండింగ్‌లో ఉంచడంతో పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారించిన హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం... పిటిషన్లపై విచారణ షెడ్యూల్‌ను ఖరారు చేయాలని చెబుతూ 2024 సెప్టెంబరు 9న ఉత్తర్వులిచ్చింది. ఒకవేళ నాలుగు వారాల్లోపు దానిపై ఏమీ చేపట్టకపోతే తాము సుమోటోగా విచారణ చేపడతామంది. తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ ఆ తీర్పును సవాల్ చేయడంతో దాన్ని కొట్టేస్తూ డివిజన్ బెంచ్ నవంబరు 22న తీర్పు వెలువరించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ దాఖలు చేసిన అప్పీళు 2025 జనవరి 31న సుప్రీంకోర్టు ముందు విచారణకు వచ్చాక స్పీకర్... ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేశారు. ఇక్కడ సభాపతి వేగంగా స్పందించారా... లేదా? అని మాకు మేం ప్రశ్నించుకొని జరిగిన పరిణామక్రమాలను పరిశీలించాక స్పీకర్ వేగంగా చర్యలు తీసుకోలేదన్న అభిప్రాయానికి వచ్చాం.

ఆ నానుడి పునరావృతానికి అవకాశమివ్వబోం..

ఇక్కడ మాకు సలహా జారీ చేసే న్యాయపరిధి లేకపోయినా... అనర్హతను తేల్చే అధికారాన్ని స్పీకర్/ఛైర్మన్లకు అప్పగిస్తూ చట్టసభలు తీసుకున్న నిర్ణయం రాజకీయ ఫిరాయింపులను నిరోధించగలుగుతోందా... లేదా? అన్న విషయాన్ని పార్లమెంటు పరిశీలించాలని కోరుతున్నాం. మన ప్రజాస్వామ్యాన్ని, దాన్ని నిలబెట్టే మూలాలను కాపాడుకోవాలనుకుంటే ప్రస్తుతమున్న వ్యవస్థ సరిపోతుందో... లేదో పరిశీలించాలి. ప్రస్తుత కేసులో ఒకవేళ మేం ఎలాంటి ఆదేశాలు జారీచేయకపోతే 'ఆపరేషన్ సక్సెస్... పేషెంట్ డెడ్' అన్న నానుడిని పునరావృతం చేయడానికి స్పీకర్‌కు అవకాశం ఇచ్చినట్లవుతుంది.

నిర్ణయం తీసుకునే తొలి అధికారం స్పీకర్‌కే..

హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పులో డివిజన్ బెంచ్ జోక్యం చేసుకోవాల్సిన అవసరమే లేదన్నది మా అభిప్రాయం. ఏకసభ్య ధర్మాసనం... స్పీకర్ తన ముందుకొచ్చిన అనర్హత పిటిషన్లపై విచారణకు అవసరమైన షెడ్యూల్‌ను ఖరారు చేయాలని చెప్పింది తప్ప.. నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించలేదు. అందువల్ల ఏకసభ్య ధర్మాసనం తీర్పులో జోక్యం చేసుకోవడం ద్వారా డివిజన్ బెంచ్ తప్పు చేసిందని మేం భావిస్తున్నాం. ఏ మాత్రం ప్రతికూలంగాలేని ఏకసభ్య ధర్మాసనం తీర్పును అసెంబ్లీ సెక్రటరీ సవాల్ చేసి ఉండాల్సింది కాదు. మరోవైపు రాజేంద్రసింగ్ రాణా కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఆదేశించినట్లుగా ప్రస్తుత ఎమ్మెల్యేలపై ఈ కోర్టే అనర్హత వేటు వేయడం సాధ్యం కాదు. కిహోటో హొలోహన్, సుభాష్‌దేశాయ్ మొదలు అన్ని రాజ్యాంగ ధర్మాసనాల తీర్పుల్లో కోర్టు... అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే తొలి అధికారం స్పీకర్‌కే ఉన్నట్లు చెప్పింది. అందుకే ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించడమే ఉత్తమమన్న అభిప్రాయానికి వచ్చాం.

స్పీకర్ ఒక ట్రైబ్యునల్‌గా వ్యవహరిస్తున్నప్పుడు...

పదో షెడ్యూల్‌లోని పేరాగ్రాఫ్ 6(1)కింద ఉన్న అధికారాలను అనుసరించి స్పీకర్ ఒక ట్రైబ్యునల్ (న్యాయాధికారి)గా వ్యవహరిస్తున్నప్పుడు ఆయన చర్యలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 226, 227 ప్రకారం హైకోర్టుల, ఆర్టికల్ 136 ప్రకారం సుప్రీంకోర్టు పరిధిలోకి వస్తాయి. అప్పుడు స్పీకర్ ఆర్టికల్ 122, 212 కింద ఉన్న రాజ్యాంగపరమైన రక్షణ (కాన్‌స్టిట్యూషనల్ ఇమ్యూనిటీ) ఉపయోగించుకోలేరని గుర్తుచేస్తున్నాం" అని సుప్రీంకోర్టు తన తీర్పులో వివరించింది.

దుష్ట సంప్రదాయాన్ని ఎదుర్కోలేకపోతే

రాజకీయ ఫిరాయింపుల మహమ్మారిని ఎదుర్కోవడానికి 52వ సవరణ ద్వారా రాజ్యాంగంలో పదో షెడ్యూల్‌ను చేర్చారు. రాజకీయ ఫిరాయింపుల దుష్ట సంప్రదాయాన్ని ఎదుర్కోలేకపోతే అది ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తుంది. అందుకే ఫిరాయింపుల నిరోధక చట్టం బిల్లు ప్రవేశపెడుతున్నట్లు అప్పట్లో పార్లమెంటును ఉద్దేశించి నాటి రాష్ట్రపతి ప్రకటించారు.

అందుకే స్పీకర్‌కు అధికారం...

చాలాసార్లు కోర్టుల్లో విచారణ పూర్తయ్యేలోపే సభ్యుల పదవీ కాలం ముగుస్తోంది. ఇలాంటి కేసుల్లో విచారణ వేగంగా పూర్తికావాలన్న ఉద్దేశంతోనే ఆ బాధ్యతను స్పీకర్/ఛైర్మన్‌లకు అప్పగించడం అవసరమని పార్లమెంటు గుర్తించింది. అందుకే ఫిరాయించిన ప్రజాప్రతినిధుల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకొనే అధికారాన్ని స్పీకర్‌కు కట్టబెట్టింది.

సుప్రీం ధర్మాసనం

నాడు మణిపుర్ స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఏం చెప్పిందంటే...

మణిపుర్ అసెంబ్లీకి 2017లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 28, భాజపాకు 21 సీట్లు రావడంతో హంగ్ ఏర్పడింది. ఆ సమయంలో టి.శ్యాంకుమార్ అనే కాంగ్రెస్ ఎమ్మెల్యే భాజపాలో చేరి... దాని ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రి అయ్యారు. పార్టీ ఫిరాయించిన శ్యాంకుమార్‌పై అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ పలు పిటిషన్లు దాఖలు చేసినా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదు. దాంతో అప్పటి మణిపుర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశమ్ మేఘచంద్రసింగ్ హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయొచ్చా... లేదా? అన్న అంశం సుప్రీంకోర్టులోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ముందున్నందున దానిపై తాము నిర్ణయం తీసుకోలేమని, సుప్రీం తీర్పు వచ్చేవరకు వేచిచూడాలని హైకోర్టు పేర్కొంది. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అప్పీల్‌ను విచారించిన జస్టిస్ ఆర్ఎఫ్ నారీమన్, జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ వి.రామసుబ్రమణియన్‌లతో కూడిన ధర్మాసనం... మణిపుర్ స్పీకర్ తన ముందున్న అనర్హత పిటిషన్లపై నాలుగు వారాల్లోపు నిర్ణయం వెలువరించాలని 2020 జనవరి 21న తీర్పు వెలువరించింది.

# ట్రంప్ నిజం మాట్లాడినందుకు సంతోషిస్తున్నా: రాహుల్

దిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందని ట్రంప్ నిజం మాట్లాడారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందన్న విషయం ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు తప్ప ప్రతి ఒక్కరికీ తెలుసని ఎద్దేవా చేశారు. ట్రంప్ నిజం మాట్లాడినందుకు సంతోషిస్తున్నానని పార్లమెంటు ఆవరణలో మీడియాతో ఆయన వ్యాఖ్యానించారు. 'విదేశీ వ్యవహారాల మంత్రి మన విదేశీ విధానం అద్భుతంగా ఉందని ప్రసంగాలు ఇస్తున్నారు. కానీ ఒకపక్క భారత్‌తో స్నేహాన్ని అమెరికా దుర్వినియోగం చేస్తోంది. మరోపక్క చైనా వెంటాడుతోంది. వారికి (భాజపా సర్కారుకు) దేశాన్ని ఎలా నడపాలో తెలియదు. వారు దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తున్నారు' అని కేంద్రంపై రాహుల్ ధ్వజమెత్తారు.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana .Published at Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy